

రామాయణం

# శ్రీరామనవమి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీరామనవమి

(వ్యాసతోరణము)

మలయవాసిని

# విషయసూచిక

అంకురార్పణ

శ్రీరామనవనీతము

వృంత వృత్తాంతము

1. ఆంధ్రకవులపై రామాయణ ప్రభావము 1
2. వాల్మీకి రామాయణములోని ప్రసిద్ధ శ్లోకములు : పూర్వాంధ్ర కవుల అనువాద విధానములు 32
3. ప్రాకృత భాషా రామాయణములు : ఆంధ్ర రామాయణములపై వాని ప్రభావము 61
4. అపభ్రంశ రామాయణము : స్వయంభూకవి సాహిత్య సౌరభము 81
5. చంద్రావతి రామాయణములో 'కుకుయ' 104
6. స్త్రీల రామాయణపు పాటలలో 'శ్రుతకీర్తి' 109
7. విశ్వనాథ దర్శించిన 'సీత' 118
8. రామాయణము—గోదావరి 129
9. రామాయణము—ఆంధ్రవిశ్వదాభిరామము 137

# అంకురార్పణ

రామాయణానికి సంబంధించిన వివిధ విషయాలు అప్పటప్పట వ్యాసాలుగా వ్రాసినవి, సాహిత్య సదస్సుల కోసం వ్రాసినవి కలిపి ఒక పుస్తకంగా వేయాలనే ఉద్దేశంతో ఆ వ్యాసాలన్నీ చేర్చి చూస్తే తొమ్మిది సమకూరాయి. తొమ్మిది సంఖ్య సమకూడగానే రామునికి నవమికి గల సంబంధం మనసులో మెరిసింది ఆ క్షణ ప్రభవిలసనమున పుస్తకానికి 'శ్రీరామనవమి' అనే పేరు పెట్టాలనే సంకల్పమూ కలిగింది

వెంటనే ఆ తొమ్మిది వ్యాసముల వ్రాతప్రతిని నవగ్రంథి తోరణముగ దోయిలించి తిరుమల తిరుపతి దేవస్థానంవారికి ఆర్థిక సహాయానికై పంపాలనుకున్నాను ఈ వ్రాతప్రతిని తిరుపతి దేవస్థానం ఆఫీసులో ఇవ్వడానికి మావారు తీసుకువెళ్ళారు. ఆరోజు ఆఫీసుకు సెలవట. ఇక పోస్టుద్వారా పంపుదామని అక్కడి పోస్టాఫీసుకు వెళ్ళారు పోస్టాఫీసులో అకౌంటరు దగ్గర పనిచేసే కార్యకర్త ఆ పుస్తకాన్ని తాము దేవస్థానం ఆఫీసులో అందజేస్తామనగా వారి చేతిలో పెట్టి మావారు విశాఖ వచ్చారు. ఆ పోస్టల్ ఉద్యోగిద్వారా పుస్తకం దేవస్థానం ఆఫీసు చేరింది. దైవసహాయపు తీరులలో ఇది ఒకటి అనుకోవాలి. పరిచితపూర్వుడు కాక పోయినా స్వయంచోదితుడై ఈ ఉపకారమునకు ఉద్యమించిన ఆ ఉద్యోగి శ్రీ బాలాజీ నాముడు కావడం ఆస్తిక్యభావాన్ని అధికతరం చేసింది అనంతర కార్యసానుకూల్యం.

ఆ ఆర్థికసహాయంతో ఈ 'శ్రీరామనవమి'ని ముద్రించాను.

ఈ నా రచనను ఆ తిరుమల తిరుపతి శ్రీనివాసునికే భక్తితో పూజా పుష్పంగా సమర్పిస్తున్నాను.

ఈ పూజా పుష్పపు 'వృంత వృత్తాంతాన్ని' విపులంగా వివరించినది మా నాన్నగారు ఈ నా సాహిత్య జీవనమార్గాన్ని రామకథామధుమయ మార్గంలోకి నడిపించినది వారే. ఆ మార్గంలో నేను నడచిన తీరును సాకల్యంగా సమీక్షించిన వారికి నా భక్తిపూర్వక నమస్కృతులు.

ఈ నా రచనను అతిశ్రద్ధతో, అభిమానంతో చదివి 'శ్రీరామ నవనీతము అనే పేరుతో అభిప్రాయాన్ని వ్రాసి యిచ్చిన సహృదయులు, విశాఖ సాహి అధ్యక్షులు శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజుగారికి నా హృదయ పూర్వ కృతజ్ఞతాంజలులు.

ముఖచిత్రాన్ని ముచ్చటగా గీసి పెట్టిన వి.ఎస్. ప్రకాష్‌గారికి, అతి స్వల్ప కాలంలో ఈ పుస్తకాన్ని ముద్రించి ఇచ్చిన విక్టరీ ప్రెస్ వారికి నా కృతజ్ఞతలు.

—మలయవాసిని

# శ్రీ రామ నవనీతము

వేదమంత్ర వ్యాఖ్యాత్రిని, మంత్రోపదేశకురాలిని ఆచార్య యందురు. సకల వేదసార మూర్తిమత్త్వము శ్రీరామునిది ఆ మహామహిముని విషయిక నవీన నవ వ్యాసముల పరిశ్రమా ప్రవణముగ "శ్రీరామనవమి"గా ప్రచురించిన శ్రీమతి కోలవెన్ను మలయవాసినిగారు సార్థకాచార్య బిరుదాంచితులు నాటి జనిత్రీ శ్వశ్రూపవసథములు వైదుష్యమునకు వాసి కెక్కినవి ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయాంధ్ర శాఖాధిపత్యమును కూడ సమర్థముగ నెరపిన విదుషీమణి.

ఇందలి నవమవ్యాసమున రామాయణమెట్లు ఆంధ్ర విశ్వదాభిరామమై వెలుగులీనుచున్నదో తెలియపరచి, సర్వము రామమయమెట్లయినదో విశదీకరించుటలో రాముని విశ్వరూపదర్శనమును సాధారణ పఠితృలోకమునకు ప్రసాదించినారు.

సర్కారు సొమ్మును స్వామి కైంకర్యమునకే కానిండు- దుర్వినియోగ మొనర్చి శిక్షార్హుడైన ఒక నేరగానికి- కంచెర్ల గోపన్నకు- రామదాస నామమిడి, రామలక్ష్మణులే ఆతనిని చెఱనుండి విడిపించిరని కథలును, గాథలుగా యావద్భారతమున ప్రచార మొనర్చుకొన్నాము.

అది యొక రాజనీతి ఆంధ్ర విశ్వ రామభక్త్యావేశమెంత గాఢసాత్త్విక భావమో దీనిని బట్టి విశదమగును.

ఆ తొమ్మిదవ వ్యాసము సాధారణముగ తోచు అసాధారణ సమగ్ర జన సామాన్య సులభగ్రాహ్య బహుజన సమ్మోదయోగ్య వ్యాసము.

కొందరాంధ్రకవులపై, ప్రత్యేకముగ ప్రబంధకవులపై, వేదాంత గ్రంథ కర్తలపై రామాయణ ప్రభావ ప్రవృత్తిని రచయిత్రి ప్రసాద ప్రసారముగ చెప్పినారు.

ప్రభావమనగా ఒక కాంతి, ఒక శక్తి, ఒక మహిమ, ఒక తేజము. రామాయణ తేజః పుంజము నానా కావ్యములలో ప్రబంధములలో ఎట్లు ప్రసరించినదో ప్రవచించుట వ్యాసలక్ష్యము.

ఇన్ఫ్లుయెన్స్ అను ఆంగ్లపదమునకు సమానార్థకముగ నిన్న మొన్నటి వరకు 'ప్రభావ'మను అర్థము రూఢికివచ్చుచున్నది. కాని ఆ ఆంగ్లపదమునకర్థము ప్రేరణమని మాత్రమే. అయినా కవులకు రామాయణముపై గల మిక్కుటమగు మక్కువను ప్రదర్శించుచున్న దీ వ్యాసము- ప్రేరణము ఆ మక్కువ.

రామకథా సంబంధేతర కావ్యాది గ్రంథములలో ప్రసక్తాను ప్రసక్తముగ ఆయా కవులు కూర్మిమెయి రామాయణ సంబంధి విషయములను కూర్చి రచించు పట్టులను మాత్రమే రచయిత్రి సమాహార మొనర్చి చూపుటచే రాఘవ పాండవీయ, నిర్వచనోత్తర రామాయణాది కావ్యముల ప్రసక్తి యందు కానరాదు.

ఇం దుదాహృతులైన కవులకు రామాయణముపైగల పేరిమి అతిశయించి, వారి రచనలన అవగుణము పొర్లియు పట్టులను కూడ వలపక్షము లేకుండ రచయిత్రి తలకొని చూపినారు పొన్నగంటి తెలగన్న "యయాతి చరిత్రము"లోని అసందర్భములను, అనౌచిత్యములను, అతివ్యాప్తిని చూపుట అట్లదే అట్లే దామెర వెంగళ నాయకుడు "బహుళాశ్వ చరిత్ర"లో రామకథను ఎట్లు కల్పించుకొని ప్రవేశపెట్టెనో, అది ఎట్లు సందర్భశుద్ధిహీనమైనదో చెప్పినారు. అనంతామాత్యుని 'భోజరాజీయము'లోని పావకలోముని కథా ప్రసక్తియేగాక, రామాయణ పాత్రలతో పోల్చి చెప్పు పట్టులను కూడ విశదపరచినారు.

చారుసత్త్వాఢ్యుడగు కృష్ణరాయభూవిభుని కవితాప్రౌఢిని, శ్రీరామచంద్ర సాంద్ర కరుణా కటాక్ష లబ్ధ సిద్ధ సారస్వత విశేష నిరర్గళ వాగ్వైభవ శేపదగు రఘునాథరాయల కవితా చాతుర్యములను విశేషముగ లగ్గించుటలో రచయిత్రి మహారాజ కవులయెడ వారికిగల సంప్రదాయ సిద్ధ గౌరవ భావములు ప్రస్ఫుట మైనవి.

ఎంతటి కవియేని హేతుశూన్యాది కావ్యదోషములకు పాల్పడినచో సుతిమెత్తగను, ఉదాత్తముగను యామె వారిని గర్హించినారు. శ్రీపాదవారి 'వేదాద్రి మహాత్మ్య' ప్రబంధ కల్పనమును గురించి వారి అభిప్రాయములను పరిశీలింపుడు.

వాల్మీకి రామాయణములోని ప్రసిద్ధ శ్లోకములను పూర్వాంధ్ర కవులెట్టి విధానముల ననువదించిరో తెలుపునది రెండవ వ్యాసము.

అనువాదమనగా పునరుక్తి, అనుక్షణ కీర్తనము, వివరించి చెప్పుట అని అర్థములున్నవి— భాషాంతరము చేయుట అని బ్రౌనుదొర యిచ్చిన అర్థమే సరి యైనది. 'తర్జుమా' అని ప్రయోగములోనున్న వేరొక పద మున్నది.

వ్యాసోద్దేశము ఆయా పూర్వాంధ్రకవుల అనువాద విధాన పరామర్శమేగాని తరతమము లుద్ఘుష్టములు చేయుట కాదు గావున రంగనాథ, భాస్కర, వరదరాజ, గోపీనాథ రామాయణములలోని ఆంధ్రీకరణ పద్ధతిని వివరించినారు. అందుకై

రచయిత్రి వాల్మీకి రామాయణములోని బహుశతాధిక ప్రసిద్ధ శ్లోకములలో ఇరువదింటిని మాత్రము స్వీకరించి విశదించినారు. ఆ వివరణములో గోపీనాథ రామాయణకర్త వెంకటకవి యనువాదము పలుతావుల యథామూలముగ, స్ఫూర్తిమంతముగ, మనోహరముగ, గంభీరముగ, రమణీయార్థ సంఘటిత మూలశ్లోక విధేయముగ, యథాతథముగ ననువదించినట్లును, తక్కిన రామాయణ కర్తలు కొన్నిట మూల శ్లోకములకు భిన్నముగనో, అతిశయముగనో, విరుద్ధముగనో భాషాంతరము చేసినట్లును తెలియపరచి ప్రత్యేకముగ గోపీనాథుని వెంకటకవిని మెచ్చినారు.

ప్రాకృత భాషా రామాయణోత్తర పరిశోధనలకు పరమ ప్రయోజనకరమైన వ్యాసము యిందలి మూడవ వ్యాసము. రచయిత్రి ప్రగాఢ నిశిత పరిశోధనా ప్రావీణ్యమునకు నికషోపలమైన వ్యాసమిది.

ప్రాకృత భాషలో రెండు పాయలుగా జైన, వైదిక మతప్రచార సంప్రదాయ లక్షణములున్నవి. నాలుగవ శతాబ్దిలోని విమలసూరి "పఉమ చరియమ్" "(పద్మ చరిత్ర)" అనునది జైన రామకథా కల్పనము. అతని ననుసరించి ఆ సంప్రదాయ పరంపరలో 8వ శతాబ్దిని హరిభద్రుడు, 9వ శతాబ్దిలో శీలాచార్యుడు, 11వ శతాబ్దిలో భద్రేశ్వరుడు రామాయణగాథలను ఉపకథలుగనో, కథగానో ప్రయుక్తము చేసిన తెఱగును, 7వ శతాబ్దిలోని సంఘదాసు, 10వ శతాబ్దికి చెందిన పుష్పదంతుల సంప్రదాయములలో వెల్వడిన గ్రంథములలోని యితివృత్త, కథా విశేషములను సకృత్తుగా స్పృశించి, ఆ జైనప్రాకృతరచనలలో రామకథా ప్రసక్తిని గుణాఢ్యుడు పైశాచీ ప్రాకృతంలో వెలయించిన బృహత్కథలోను, ప్రవరసేనుడు మహారాష్ట్రీ ప్రాకృతంలో రచించిన సేతుబంధ కావ్యములోను ఎట్లు తెచ్చిరో దర్శింపజేసారు.

ప్రాకృత రామాయణముల ప్రభావము రంగనాథ, భాస్కర, మొల్ల, గోపీనాథ రామాయణములలో ఏ రీతిని ద్యోతమానమయినదో వివరించినారు. చిలకమర్తి, పానుగంటి, నుసర్ల, సోమరాజు రామానుజరావుల నాటకముల ప్రసక్తి సంబంధ వర్ణితమైనను చెప్పదలచి చెప్పినారు.

ఈ వ్యాసములోని అనేక విషయములు పాఠక బాహుళ్యమునకు అజ్ఞాత పూర్వములగుటచే సమంత్కారమును కలిగించను. జీవస్వాయి పరిస్ఫుటమయిన ఒకానొక పరిచిత రామాయణ గాథాభాసమునకు, ప్రాకృత భాషా రామాయణాంశములు కొన్ని విభిన్నముగ నుండుట తెలుసుకొనదగిన విషయమే కావచ్చును. అందువలన పాఠకుని ప్రగాఢ విశ్వాసములు విపర్యయములు కానక్కరలేదని

తలంతును. సంపూర్ణ సత్య సమగ్ర రామాయణ గాథా విధానమెట్టిదో! ఎవరి ఎఱుక వారిది ఎవరి వెదసలు వారివి. ఎవరి అనుభూతులు వారివి.

నాలుగవ వ్యాసము "అపభ్రంశ భాషాకవి చక్రవర్తి బిరుద నామాంకితు డయిన పదియవ శతాబ్దపు ప్రాకృతభాషా కవి స్వయంభూకవి అపభ్రంశ రామాయణము- అందలి సాహితీ సౌరభము

అపభ్రంశమనగా అదియొక ప్రాకృత భాషావిశేషము- ఒక గ్రామ్యభాష. పతనమని కూడ అర్థమున్నది భ్రష్టమైన భాషయను అర్థమున రూఢియైనది. నిన్న మొన్నటివరకు శిష్ట కుటుంబములలో ఏదేని పతనావస్థను చెప్పవలసి వచ్చుచో "ఏమా అపభ్రంశము"ని హీనార్థమున ప్రయోగించెడివారు. ఒక అపభ్రంశ భాషకు వ్యాకరణమును కూడ వ్రాసి స్వయంభూ "ఛందశ్చూడామణి" బిరుదాంచితుడు కూడ నాయెనట. అలంకార సంధాన కౌశల మటుండగా అతివేల వ్యాకరణ శాస్త్ర పరిజ్ఞానము ప్రకటించిన కవిగా స్వయంభూ కవిని మెచ్చి, అతని కాయా శాస్త్రముల గల పాండితిని ఉదహరించి శ్రీపతి మలయవాసినిగారు చెప్పిన విషయములను బట్టి వారి కాశాస్త్రముల ఎడగల యపార గౌరవము తెలియు చున్నది.

స్వయంభూకవి వ్యాకరణ జ్ఞాన మనల్పమును, అమోఘమును కావచ్చును. కాని ఏ తత్సిద్దర్శనము గుణముగా భాసింపక నా బోంట్లకు, అప్రయుక్తా పుష్టార్థా సమర్థ నిరర్థక క్లిష్టాప్రయోజక, న్యూనాధికాసమా ప్రసిద్ధోపమాది దోషబంధురముగను, అనౌచితిగను తోచును. స్వయంభూ కవికిగల వ్యాకరణ చాపల్యావేశముగ తోచును. అట్టి మరులను చూచియే ఆదిశంకరులు భజగోవింద శ్లోకము చెప్పినట్లు తోచును. ద్విజేంద్రలాల్‌రాయ్ చంద్రగుప్త నాటకములో "కాత్యాయనుడు" చిలిపి మాటకె పాణినిని స్మరించి చాణక్యుని చీకాకు పరచిన ఘట్టములు స్మరణకు వచ్చును. సహృదయి యాట రచయిత్రికి స్వయంభూ రచనమున రస రమ్యత మాత్రమే గోచరించినది. అది వారి ఔదార్యము- వారి ఉదాత్తత—గుణ గ్రహణ పారీణత

వంగ సాహిత్యములో ప్రసిద్ధికెక్కిన ప్రజా కవయిత్రి చంద్రావతి కరుణా రసప్లావిత జీవిత విశేషములతోపాటు, వంగజనపదముల ప్రజల నాల్కల నాట్యమాడు సట్లాను రచించిన రామాయణ కావ్య ప్రశస్తిని తెలుపుటయు, ఆ కవయిత్రి కపోల కల్పిత కైకేయీ దుహిత "కుకుయి" చిత్రణౌచిత్యముల పరిశీలించుటయు యిందలి అయిదవ వ్యాసలక్ష్యము. కుకుయ పాత్ర చిత్రణ పోషణము లుచితరీతిని సాగినను నాయక పాత్రోదాత్తతా భంగకరముగ నున్నదని వ్యాసకర్త్రి యాథార్థ్యమును వెల్లడించినారు.

( 2 )

ఆరవ వ్యాసము స్త్రీల రామాయణపు పాటలలో "శ్రుతకీర్తి" స్త్రీలవిధులు, సంస్కారములు, అచ్చటముచ్చటలు, లలిత శృంగారాది భావములు, ఆయా చేష్టలు, అవస్థలు, కోపతాపములు, మౌగ్ధ్యములు, ప్రౌఢతలు చక్కగ విశదీకరించి శ్రుతకీర్తిని "నానా విధ వచన రచనాచణ"గా నిరూపించినారు.

సప్తమ వ్యాసము "విశ్వనాథ దర్శించిన సీత—

అద్యతనాంధ్ర కవిలోక సర్వము గౌరవ సమాచార పాత్రమే అయినను, ఆంధ్ర సాహితీ లోకమున శ్రీ విశ్వనాథ హిమవచ్ఛృంగాగ్రాగ్రగణ్యముగ నాకు సదా స్ఫురించును. ఎంత పౌరాతన్యమేచికొనిన మూర్తియో, అంతటి క్రాంత దర్శన మాయనది. అట్టి మహామహిమాన్వితుడు కల్పనము చేసిన సీతను దర్శించి మలయవాసినిగారు తమ జన్మకు చారితార్థ్యంబు సంఘటింప చేసికొంటినని చెప్పుకొనిరి. నాకును అట్లే అనిపించినది. శ్రీరామాయణము శ్రీరాముని మనుగడయే కాదు. 'శ్రీరామా' ఆయన మనికూడను అని నాకు తోచును.

'గోదావరీయం సరితా వరిష్ఠా" అని ఆర్యోక్తి. ఈ సంపుటిలోని ఎనిమిదవ వ్యాసములో వాల్మీకి రామాయణము మొదలు దాశరథీశతకము వరకు అయాకవులు గోదావరీ ప్రసక్తి తెచ్చిన సన్నివేశములను వివరించి ఆ ఆర్యోక్తి సార్థకతను తెలియజెప్పినారు. భవభూతికే కాదు, ఈ రచయిత్రికే కాదు, ఆంధ్రుల కెల్లరకు అభిమానాతిశయ పాత్రమైన నది పూత గోదావరి.

"వివిధ భారతీయ భాషలలో రామాయణం" అను ఒక మహోత్కృష్ట గ్రంథమును మలయవాసినిగా రిదివరలో ఏనాడో రచించి సకల పండిత ప్రకారామోదముతోపాటు ఉత్తమ పట్ట ప్రదానమును కూడ అందినవారు. అది రామాయణ పరిశోధనలకు కేవలము కరదీపికకాదు. మధ్యందిన మార్తాండ తేజః సదృశమైనది. అట్టి విదుషీమణి రచించి సంకలించిన వ్యాససంపుటి యిది— శ్రీరామనవమి. అందలి విషయముల కూలంకషముగ పరిశీలింపగల వ్యవధి భావి పరిశోధకులకే యుండును ఆ వ్యాసములను త్రచ్చి తీసిన నవనీతమిది— భావి పరిశోధకుల కిది యొక అమృతభాండమగు గాక.

నా కీ యవతారికా రచన మొక సదవకాశము. ఒక పవిత్రకార్యము. కావున ఆచార్య శ్రీమతి కె. మలయవాసినిగారికిని, పరిత్పలోకమునకును.

వాశిష్ఠసదనము<br>
డాబా తోట<br>
౨౮—౨—౯౨

కృతజ్ఞతలతో<br>
గణపతిరాజు అచ్యుతరామరాజు<br>
అధ్యక్షులు విశాఖ సాహితీత్యాది....

# వృంత వృత్తాంతము

"శ్రీరామనవమి"

ఈ పదబంధము ఉచ్చారితమై చెవిని పడడంతోటే మనస్సులో తట్టేది శ్రీ రామనవమి వ్రత వాతావరణం.

శ్రీమన్నారాయణుడు శిష్టపరిపాలనము, దుష్టశిక్షణం చేయుటకు రాముడుగా జన్మించిన తిథి చైత్రశుద్ధ నవమి.

అది హిందువుల పెద్ద పండుగలలో ఒకటి.

శ్రీరామనవమివలె నవమి తిదితో సంబంధితమై మరికొన్ని పండుగలు మనకు ఉన్నాయి.

అదుఃఖనవమి, ఆనందానవమి, ఉభయనవమి మున్నగునవి ఏడాది ఏడాదికి వస్తూ ఉంటాయి.

వీటిలో శ్రీరామనవమి కాక దుర్గానవమి ఒక్కటే ప్రజా బాహుళ్యమునకు పరిచితమై ఉంది. మిగతా నవములు నేటికాలాన విస్మృతిలో పడినట్లే చెప్పవచ్చు.

శ్రీరాముని అర్ధాంగి సీత పేరిట ఉన్న నవమి పర్వం కూడా అదే స్థితిలో ఉందనవచ్చు. అది ఏటేట వైశాఖశుద్ధ నవమిని వస్తుంది. రామాయణానికి వాల్మీకి సీతాచరిత్రమనే పర్యాయనామాన్ని కూడా కూర్చి ఉన్నాడు. కాని ఆ పర్వాన్ని నేడు హిందూదేశంలో ఏ ప్రాంతం వారు కాని పాటిస్తూ ఉన్నట్లు పొడకట్టదు.

కాగా పైన పేర్కొన్న నవములన్నిటిలోనూ మేటి అనతగ్గది శ్రీరామనవమి పర్వమేనని తెలుతుంది.

స్థితి ఇట్టిది అయితే ఆశ్వయుజ శుద్ధనవమి-దుర్గానవమిని-మహర్నవమి అంటారేమిటి అనే సందేహం తొణికిసలాడుతుంది. మహర్నవమి నాటికి అంటే ఆశ్వయుజ మాసమప్పటికి ఆ ఏడాది సగకాలం-ఆరుమాసాలు గడచిపోతాయి. ఆ నాడున్నా పూజలు, పురస్కారాలు, భక్ష్యవిశేషాలు, సరస పదార్థ సంపన్నమైన భోజనాలు, నవవస్త్ర ధారణలు ఉన్నా శ్రీరామనవమి నాటి ఉషారును మరిపించ చాలినంత మిన్నగా ఉందవనిపిస్తుంది.

ఏమంటే శ్రీరామనవమి చైత్రశుద్ధనవమి తిథికదా: చైత్ర శుద్ధ పాడ్యమి నవవత్సర ప్రారంభదినం. అంటే నవవత్సరోత్సవ సందడి. ఆ సందడితో జతపడి వసంతకాలోత్సవ వాతావరణంలో శ్రీరామనవమి,

అది రాముని పుట్టిన రోజైనా భద్రాచల రామదాసు భద్ర ప్రయోగమున కల్యాణోత్సవ కోలాహలము కూర్చుకొన్నది వీథివీథికీ పందిళ్లు సందళ్లు, నిండుగా మామిడి రెమ్మల తోరణపు రెపరెపలు, పిరియపు పొడి విశాఖతో పానకపు బిందెలు, వడతేర్చగల స్థితి పొందడానికి నానపెట్టిన పెసరపప్పుతో నిండిన బుట్టలు, చిరుగాలిని పుట్టించి చెమట చిదరను నిరోధించే తాళవృంతాలు—ఆనాటి మరపుకురావు.

మాడంత చలితో వచ్చే మహాలక్ష్మిపండుగల మహార్నవమి బొమ్మల కొలువులు శ్రీరామనవమి చిన్నెలను మానవుని చిత్తాన్నుండి మరలించి బాపలేవు.

శ్రీరామనవమి గొప్ప అట్టిది.

అట్టి "శ్రీరామ నవమి" పేరు పెట్టుకున్నది ఈ తెలుగు గ్రంథము.

"శ్రీరామనవమి" గ్రంథాన్ని చేతపట్టిన పాఠకుడు అందులో శ్రీరామనవమి పర్వ సందర్భపు శాస్త్రవిహిత నియమానుష్ఠాన వివరణాంశాలు ఉంటాయని అనుకుంటాడు.

కాని విషయ సూచిక విలోకిస్తే వ్రత సందర్భపు ఆచరణీయాలు ఏవీ కనిపించవు. అట్టే పరకాయించగా పుస్తకం శ్రీరాముని కథకు, రామాయణానికి సంబంధించిన తొమ్మిది వ్యాసాల సంకలనంగా తెలిసివస్తుంది.

ఇక్కడ నవమిశబ్దం తిథి పరంగా కాక సంఖ్యామాత్రకే సంబంధించిందిగా ఎంపిక.

నవమి శబ్దానికి నిఘంటుకారులు రెండు అర్థాలు చెబుతారు. ఒకటి—పక్షమునందు తొమ్మిదవ తిథి అని, రెండు సంఖ్యామానములోని తొమ్మిదవది అని. ఈ రెండవ అర్థం ఇక్కడ నవమికి గ్రహించాలి అన్నమాట.

పుస్తకం టైటిలు పేజీమీద "శ్రీరామనవమి" అనే పెద్ద అక్షరాల శీర్షిక. రెండోలైనులో చిన్నసైజు అక్షరాలతో తొమ్మిది వ్యాసాల తోరణము అని లిఖితము. తోరణ శబ్దం జతచేయడంతో టైటిలు యొక్క వాచ్యార్థాన్ని ప్రకాశింపచేది అయింది. అంతవరకు ఆవరించి ఉన్న అస్పష్టతను పూర్తిగా తొలగించింది

పండుగల సందర్భాన కూడ ఈ సంఖ్యామాన సంబంధిత ప్రయోగాలు ఉండనే ఉన్నాయి. నవనక్షత్రశాంతి, నవరాత్రివ్రతం, నవపుష్యాహార్చనము మున్నగు ఉత్సవాల నామాలు వినిపిస్తాయి.

అసలు వాల్మీకి రామాయణంలో గణితవాతావరణం గర్భితమయ్యే ఉంది. రామాయణంలో ఇరవైనాలుగు వేలశ్లోకాలు. గాయత్రిమంత్రములోని ఇరవైనాలుగు అక్షరాలకు ఒక్కొక్క దానికి వెయ్యేసి శ్లోకాలు. దశరథుడు, దశగ్రీవుడు పంచవటి వంటి సంఖ్యామానపు నామాలు ఆ కావ్యంలో ఉన్నాయి.

ఈ గ్రంధ శీర్షిక ఇట్లు సరసార్థ సంపన్నమై ఉన్నది గ్రంథంలోని తొమ్మిది వ్యాసాలలోనూ రామాయణ పరమార్థం ఎట్లు అంతర్లాపిగా ఉన్నదో-ఇంచుక ఇంచుకగా బయను-గమనించడ మనేది ఒక పూజావిశేషమనిపించు కొంటుంది అనే ఉద్దేశముతో ఈ వృత్తాంతము కథితమగుచున్నది.

ఈ తొమ్మిది వ్యాసాలలో తొలుతటి దాని శీర్షిక—'ఆంధ్ర కవులపై రామాయణ ప్రభావము' అని

రామాయణ ప్రభావము భారతీయులపై అవిరళముగ ఉంటూ వచ్చింది కాబట్టే వివిధ జాతుల, విభిన్న భాషల, వేరు వేరు సంప్రదాయాల జనాభాతో కూడిన ఈదేశాన ఒక విధమైన ఏకరాసూత్రము నిబద్ధితమైన ఉంది. ఇటీవల దూరదర్శనంలో ప్రసారితమైన రామాయణ చిత్రము ఈ విషయమును నిరూపించి ఉంది నిరుప మానముగా

జన సామాన్యమున ఈ విధముగా రామాయణప్రభావమునకు లోనగుటవలన కంటె ఉత్కృష్టులైన ఉపన్యాసకులు, లోకజ్ఞులగు కవులు రామాయణప్రభావ ప్రసారమునకు అంకితులగుట అధికప్రయోజనకారిగా ఉండును.

రామాయణప్రభావానికి ఉపన్యాసక కుశలుడు లోనైతే సాధితమయ్యే ప్రయోజనానికి ఒక నిదర్శనాన్ని ఇక్కడ నివేదిస్తాను. ఆ నిదర్శనం ప్రస్తుతం పరామర్శితమగుచున్న శ్రీరామనవమిలో ప్రస్తావితమైనదికాదు. రామాయణ సంబంధము కలదియే అగుటచేత ప్రకరణోచితమైయుంటుందనే భావముతో చేర్చి చెప్పడము జరుగుచున్నది.

[illegible] శ్రీనివాసశాస్త్రి నిత్యరామాయణపారాయణ పాటించిన రాజకీయ నాయకుడు. బడుపేద అగుటచే వీధి దీపాలవద్ద చదువుకొని బ్రిటిష్ సామ్రాజ్యమున గొప్ప పదవులు నిర్వహించినవాడు. మంచివాగ్మి, మదరాసు రాష్ట్రానికి చెందినవాడు. ఈశతాబ్ది మొదటిలో 1904లో మదరాసులో ట్రిప్లికేన్ అర్బన్ కోఆపరేటివ్ సొసైటీని స్థాపించాడు.

దాని ప్రారంభదశలోని కమిటీ మెంబర్లలో రాజుశాస్త్రి, రామస్వామిఅయ్యర్ రంగాచారి అనే ముగ్గురు వ్యక్తులు అస్తమానూ ఏదో పేచీలేవతీస్తూ ఉండేవారు. ఒకనాడు జనరల్ బాడీ మీటింగ్‌లో ఉపన్యసిస్తూ శ్రీనివాసశాస్త్రి రామాయణం లోని ఒకశ్లోకాన్ని చదివాడు ఆ శ్లోకంలో మారీచుడు రావణునితో "రాముని బాణాహతిని రుచిచూచి ఉన్నాను. అప్పటి నుంచీ రకారము ఆదిని గల రథము. రత్నము వంటి పేర్లు విన్నా ధైర్యం పల్లటిల్లి దడవస్తూ ఉంది అతనితో యుద్ధం మాత్రం తలపెట్టవద్దు" అని మనవి చేసుకున్నాడు

ఈ శ్లోకం చదువుతూ శాస్త్రి రాజుశాస్త్రి, రామస్వామిఅయ్యర్, రంగాచారి అనే ముగ్గురి వైపు ముఖం తిప్పాడు. సందుసభలోని వారు అందరూ ఉబ్బెత్తుగా చప్పట్లు చరిచారు. రకారము ఆదిని గల ఆ ముప్వురు పేచీల పెదబాబులు బుద్ధి తెచ్చుకొని పెడమార్గాన్ని వీడి సహకారపంథాకు వచ్చేరు. ఇప్పుడు ఆ సంస్థ మదరాసు మాన్య సంస్థలలో ఒకటైఉంది.

ఇక్కడ మనం గమనించ వలసిన విషయం ఒకటి ఉంది సభలోని వారి కందరకు రామకథ పరిచిత పూర్వమై ఉండుట. అట్లా ఉండడం చేత శాస్త్రి చదివ శ్లోకం యొక్క అంతరార్థం అందరికీ అవగతమయింది పెద్దనవ్వుకు కారణం అయింది రకారాద్యక్షరనాములు నవ్వుల పాలయ్యారు 'మారీచమాయా చమత్కారధిక్కార నిర్మించనారాచలాఖేటకాచారచామీకరాహార్య నాపుడైన, రాముని ఆశీర్వాదాన్ని అంది ట్రిప్లికేన్ అర్బన్ కొ ఆపరేటివ్ సంస్థ మదరాసు మహా నగరంలో మహిత సంస్థ అయింది

ఉపన్యాసకుల మీది ప్రభావము వల్లకంటె కవులమీది ప్రభావము వల్ల మరింత శాశ్వతమైన ప్రయోజనము సిద్ధించును. ఇది హెచ్చు ప్రయోజన కారి అని చెప్పాలి.

కవులగువారు వరసారస్వత పట్టభద్రులు. పుస్తక ప్రణేతలు. కాగా వారు రామాయణము వల్ల ప్రభావితులైతే వారు రచించిన పుస్తకాలలో ఆ ప్రభావం విద్యుద్దండమువలె నిలిచి పొలుస్తుంది.

భూతకాలమును వర్తమానం ద్వారా భవిష్యత్తుకు చూపించే దివ్య దర్పణం గ్రంథమనేది. అట్టి ప్రత్యేకతగల రామ కథా సంబంధ కావ్యాలు వివిధ ప్రక్రియ లతో తెలుగులో ఉన్నన్ని ఇతర భాషాప్రాంతాలలో కానరావు. ఈ రచయిత్రి ఈ విషయాన్ని తన థీసిస్‌లో విపుల పరచి ఉంది.

ఇక్కడ ప్రత్యేకము రామసంబంధకావ్యములు వ్రాసిన వారిని గురించికాక ప్రసక్తాను ప్రసక్తిగా రామకథను లాక్కువచ్చి తాము వ్రాసిన గ్రంథములో జొనిపిన కవులను గురించి, వారి గ్రంథాలను గురించి వ్రాసినది

తమకు భగవద్దత్తముగా వచ్చిన కవితా శక్తికి శ్రీరామకథను తడివితేకాని సాఫల్యం లేదనే నమ్మకం ఆంధ్ర కవికులమువారికి తడవులను పట్టి వస్తూవుంది.

అనుప్రసక్తిగాను, అవకాశం కల్పించు కొనిన్నీ రామకథా ప్రచారం ఇరకపుచ్చు కొన్న ఇంచుమించు ఇరవైమంది కవుల, వారి కావ్యముల ప్రసక్తి ఈ వ్యాసమున విహంగ వీక్షణము.

ఈ సందర్భమునను ఈ గ్రంథకర్త మాటలు :

"కొందరు కవులు తమ కావ్యముల కేవియో ఇతివృత్తముల నెన్నుకొనిరి. కాని రామాయణము మీద తమకుగల అభిమానము ఆ కథ నేదియో విధముగ చెప్పినగాని ఆత్మతృప్తి కాదు

ఈ విధమగు కవికి, కావ్యమునకు నిదర్శనము పొన్నిగంటి తెలగన్న యయాతి చరిత్ర అయిదు ఆశ్వాసములు అయిదువందలకు మించి పద్యములు గల యయాతి చరిత్రలో రామాయణకథ రెండవ ఆశ్వాసమున నాలుగింట మూడు భాగములు, మూడవ ఆశ్వాసమున నాలుగింట ఒక భాగము ఆక్రమించుచున్నది. ఆ కథ చెప్పుటకు అచ్చట కల్పితమైన సందర్భముగూడ సరియైనదిగాలేదు. యయాతి మహారాజు వేటకేగినాడు ఒక ఇఱ్ఱి వెంటబడి హిమాలయమును, ఆకాశ గంగను చూచి జాబాలి యాశ్రమమునకు పోవును. అచ్చట మునికి రాజు నమస్కరించును. జాబాలి రాజునుగాంచి యిఱ్ఱిని వెంబడించుట కూడని పని యనుచు పూర్వము లేడిని వెంబడించి రాముడు కష్టముల పాలయ్యెనని సందర్భము కల్పించి రామకథ [illegible] చెప్పినాడు. రామకథను విపులముగ చెప్పదలచినాడు కాబోలు. రావణునితో కథ ఎత్తుకొనినాడు రావణుని దండయాత్రలను, దుష్టచేష్టలను విపులపరచినాడు. అటుపై దేవతల మొర, దశరథుని వివాహము కూడ చెప్పినాడు. ఇంతలో ఈ అవాంతరగాథ అసలుకు మించిన కొసరగు చున్నదను సత్యము అతనికి బోధపడి యుండును. ఆ పిదప కథ అతి సంగ్రహముగ హుటాహుటిని నడిపించినాడు.

దశావతారపురుషులలో సప్తముడయిన రాముణ్ణి శ్రీనాథుడు 'రాజరాజనేక గుణభద్ర రామభద్ర' అని స్తుతిస్తున్నాడు. పెద్దన్న రామబాణమును కొనియాడుచు న్నాడు మరి యొక కవి తన పాత్రయొక్క వేటకుక్కలలో ఒకదానికి రామబాణ మని పేరు పెట్టినాడు.

దామెర వెంగళ నాయకుని బహుళాశ్వ చరిత్రమున సీతారామ కల్యాణము తెలుగు ముద్రతో జరిగింది.

రామాయణముచే ప్రభావితులైన కొందరు కవులు తమ పాత్రలను రామా యణ పాత్రలతో పోల్చుచు వచ్చిరి. అనంతామాత్యుడు, పింగళి సూరన, అబ్బయా మాత్యుడు, తెనాలి రామకృష్ణుడు చేమకూర వెంకటకవి. రఘునాథరాయలు మున్నగు వారు అట్టి కోవకు చెందినవారు.

రఘునాథరాయలు భక్తుడుగా బహు దివ్యస్థల ప్రతిష్ఠాపిత రామభద్రు దగుటయే కాక కవిగా ఇంకేవి రామ నామముతో సరిరావు అనుచున్నాడు. రామునికి సముద్రము కట్టుకాలువ, శివధనస్సు చెఱుకు పట్టెము, సప్తసాలములు కలువచేసులు, లంక ఈగ, దుందుభికాయము కాలిబంతి, అహల్య కాలగిలిన బొమ్మ అంటూ వర్ణించి ఆహా పుట్టించినాడు.

రామాయణముచే ప్రభావితులై ఆంధ్రకవులు తమ రచనలందు పదింపదిగ రామాయణ ప్రసక్తి తెచ్చి దాని ప్రభావము ప్రశంసా బాహుళ్యంలో ఆస్తికత మనసల్లు అనంతముగ ఎట్లు తోడుపడెనో ఈ వ్యాసము వెల్లడించుచున్నది దీని తరువాతి వ్యాసము ఇంతకంటె ఇంచుక పెద్దది.

దాని శీర్షిక "వాల్మీకి రామాయణములోని ప్రసిద్ధ శ్లోకముల అనువాద విధానాలు" అని.

అనువాదమొక కళ. అది ఈనాడు యూనివర్సిటీలో ఒకానొక పరియా అధ్యయనీగా రూపొందింది. ప్రబల పాశ్చాత్యంశమై ప్రత్యేకమొక శాఖగా (ఫ్యాకల్టీ) ఎదుగుతున్నది.

ఈ అనువాద కళ మూలంగావే సంస్కృతభాషా కావ్యాలు ఈ దేశము లోని వివిధ దేశభాషలలోకి అనువాదితములై ఈ దేశీయుల మానసిక సరళిలో సమతామాన్యులై సోదరభావాన్ని సమకూర్చుకొనిరి.

గ్రంథకర్త్రి ఈవ్యాసములో అనువాదకళలో ఆంధ్రుల అంతస్థు అవగతము చేయుటకు వాల్మీకి రామాయణములోని ఇరవై ప్రసిద్ధ శ్లోకములను తీసికొని రామాయణమును అనువదించిన ఆంధ్రకవులు ఆయా శ్లోకములను ఎట్లెట్లు పూర్చిరో, తెలియ చెప్పుచు తులనాత్మకమైన సవిమర్శన పద్ధతి చేకొని చిత్రించినది.

మచ్చునకు "మానిషాద" శ్లోక విషయం వివరించుకుందాము. ఈ మూల శ్లోకానికి రెండు అర్థాలు

ఈ శ్లోకమును రంగనాథ, భాస్కర వరదరాజ, గోపీనాథ, వావిలి కొలను రామాయణములలో ఏ విధముగా అనూదితమైనదో రచయిత్రి చెప్పిన రిమార్క్ పదాలు.

"రంగనాథ రామాయణ ఆంధ్రీకరణమున ప్రాపించి తిరుగుము బహు వత్సరములు" అని కలదు ఇదిమూల విధేయముకాని అనువాదము.

భగవత్పరమైన రెండవ అర్థము ఆంధ్రీకరణమున రాలేదు.

భాస్కర రామాయణమున "నీవును పేగవావు" మని కలదు. మూలమున నది ధ్వనించుచున్నదేగాని ఇచటవలె సువ్యక్తము చేయబడలేదు. అయినను ఇది మూల భావమునకు విధేయమగు ఆంధ్రీకరణము కాదనలేము.

వరదరాజు రామాయణమున మూలభావమును అతిక్రమించి సాగినది.

రఘునాథ రామాయణములోని అనువాదము సంస్కృతక్రియా పదములకు సరియగు సర్థమొసగు తెలుగు క్రియాపదములతో చేయబడినది. మూలభావము ముచ్చటగ చెప్పబడినది.

ఈ పేర్కొనబడిన వానిలో దేనియందును రెండవ అర్థము ఆంధ్రీకరణమునకు రాలేదు.

శ్రీ వావిలి కొలను సుబ్బారావు గారు మాత్రము రెండర్థములు ఆంధ్రీకరణమున చూపిరి.

మిగతా పందొమ్మిది శ్లోకాల విషయం ఇట్లే ఎడివిడిగా విమర్శించింది. హెచ్చుకుందులను వివరించింది.

(8)

తులనాత్మక పరిశీలనకు ఈ ప్రకరణము నిదర్శన స్థాయిలో నిలబడగల పరువము కలిగియున్నది ఈ గ్రంథంలోని తొమ్మిది వ్యాసాలలో ఇది పెద్దది. తరువాతి వ్యాసం దీనిలో సంగోరుకు తగ్గుతుంది

పరిమాణంలో సగానికి సగం తగ్గినా ప్రభావంలో సరితూగగల సవరదనంతో ఒప్పే ఆ వ్యాసం శీర్షిక :

"ప్రాకృత భాషా రామాయణములు—
ఆంధ్రరామాయణములపై దాని ప్రభావము"—అని

తెనుగు రామాయణాల్లో కానవచ్చే అవాల్మీక వృత్తాంతాలు ప్రాకృత రామాయణాల నుండి దిగుమతి నొందినవి. అన్ని ప్రక్రియలలోను ఆంధ్రకవుల ప్రాకృతరామాయణాల్లోని వివిధ ఘట్టాలని పేర్చికూర్చి ఆంధ్రరామాయణ రచనని రమ్యతరం చేసారని రచయిత్రి పలు ఉదాహరణలతో సరిస్ఫుటం చేసింది. విజ్ఞాన దాయకమైన వ్యాసం.

ప్రాకృత రామాయణ కావ్యాల్లో ప్రథితమైన స్వయంభూకవి అపభ్రంశ రామాయణమును గురించినది నాలుగవ వ్యాసము మూడవ వ్యాసముకంటె ఇది కొంచెం విస్తృతమై ఉంది. ఈ వ్యాసము శీర్షిక "అపభ్రంశ రామాయణము—స్వయంభూకవి సాహిత్య సౌరభము"—అని.

స్వయంభూదేవుని రచనమున అలంకార సంధానము, వ్యాకరణ శాస్త్ర పరిజ్ఞానము ప్రతిధ్వనించుచుండునని ఈ గ్రంథకర్త్రి తీర్మానించి వ్యాసాన్ని దిద్దింది.

ప్రబంధముఖమున పరంపరగా విధింపబడిన అష్టాదశ వర్ణనలలో పెక్కింటిని స్వయంభూకవి వ్యాకరణముతోడి ఉపమానము కూర్చిన నేర్పు ప్రశంసనీయముగ ఉన్నది. వ్యాకరణమనగా శబ్దశాస్త్రమనేకాక ప్రకాశపరచుట అనే అర్థం కూడా ఉంది కదా!

పట్టాభిషేకము, పురప్రవేశము, స్త్రీ, భోజనక్రియ, వస్త్రము, మాలాకారులు, గృహప్రవేశము, లక్ష్మణుని మూర్ఛ, రాజ్యము, యుద్ధము మున్నగు వర్ణనములు అన్నీ వ్యాకరణ వాతావరణములో మునిగి తేలినవి.

రామాయణ పాత్రలలో హనుమంతుడు వ్యాకరణ శాస్త్రవేత్త అని ప్రసిద్ధి. ఈ కవి రచనమున లక్ష్మణుడు, అంగదుడు మున్నగువారు కూడ వ్యాకరణ వేత్తలై భాసిస్తున్నారు.

రాముని వనయాత్ర సందర్భమున అనేకనదుల ప్రస్తావన మాచ్చు కొల్ళ్ళు నదిగా చేయబడి యున్నది. దీని తరువాతి వ్యాసము 'చంద్రావతి రామాయణములో కుకుయ అని.

ఈ గ్రంథంలోని తొమ్మిది వ్యాసాల్లో నడిమిది అయిన ఇది మిక్కిలి చిన్నది. పరిణామమున చిన్నదైనను స్థితిలో చిత్రమైనది

తెలుగులో మొల్లవలె వంగ భాషలో చంద్రావతి రామాయణ రచయిత్రి.

మొల్ల వితంతవు. చంద్రావతి పెళ్ళికాని పడుచు మొల్లరామాయణాన్ని తెలుగుదేశంలో వీధి బడులలో చదివించేవారు. చంద్రావతి రామాయణాన్ని వంగదేశాన పెళ్ళిళ్ల సమయంలో చదివిస్తారు. మొల్ల రామాయణ పఠనము ఆంధ్ర దేశాన వెనుకబాటు పొందింది చంద్రావతి రామాయణము పెళ్ళిళ్లలో యథారీతిని వంగదేశాన కీర్తితము అవుతూనే ఉంది.

ఇంత కంటె మేలి విషయం చంద్రావతి రామాయణంలో ఒక క్రొత్త పాత్ర సృష్టి పొందడం.

ఆ పాత్ర పేరు కుకుయ. ఆమె కైక కూతురు. సీతాపరిత్యాగమునకు కుకుయ కుచేష్ట కారణం. సీతకు కుకుయ ఆడుబిడ్డ. ఆడుబిడ్డ అర్ధమగడు అని మోట సామెత. ఏరామాయణంలోను లేని క్రొత్త సృష్టి ఈ కుకుయ. తాటాకు విసిని కర్ర పైద రావణుని బొమ్మ వ్రాయించినది పట్టుబలవంతము చేత. ఆ మీద కొక్కు రాయి పనిచేసింది కుకుయ. సీత అడవిపాలయింది.

సీత నిట్లు గోడుకుడిపిన కుకుయను విడుదాము.

ఈవ్యాసముతరువాతదానిశీర్షిక 'స్త్రీలరామాయణపుపాటలలో శ్రుతకీర్తి' అని.

దుష్టురాలిని వీడి శిష్టురాలి వద్దకు వచ్చేము అనిపిస్తుంది ఈ వ్యాసం చదువుతూ ఉంటే.

జానపద కవుల పుణ్యమా అని సీత వృత్తాంతముతో పాటు చెల్లెళ్ళు ఊర్మిళ, మాండవి, శ్రుతకీర్తి సంగతులు కూడా వినగలుగు తున్నాము. ఊర్మిళాదేవి నిద్ర పుస్తకాలకెక్కింది. మాండవి పేర ఒకనది కొంకణ తీరాన. శ్రుతకీర్తి విషయం ఆంధ్రస్త్రీల రామాయణపు పాటలలో ఉన్నట్లు ఈ వ్యాసములో విశ్లేషణ. దుష్ట బుద్ధిది యైన కుకుయను గురించికంటె శిష్టబుద్ధిదైన శ్రుతకీర్తి వృతము పరిమాణ మున ఒకింత పెద్దది.

శ్రుతకీర్తి నల్లనిది. నగుమోముది.

మళ్లీ ఇక్కడ పటము సంగతివచ్చింది. శూర్పణఖ పాత్ర ఆ రాక్షసి లోసగ(లోనికి వచ్చింది మొండి పట్టు పట్టింది. ధరణా కూచుంది. దానిని వదల్చు కోడానికి శాంత సీతను పటమువేయమంటున్నది.

అక్కడ కుకయ, ఇక్కడ శాంత పటము గీయడానికి కారకులు కాని ఇద్దరి అంతరువులు వేరువేరు. ఒకచోట కుచ్చితము, వేఱొక చోట అచ్చిక బుచ్చిక అమాయకత. కుకయ తెచ్చింది విసనకర్ర మీదిది రావణుని రేఖాచిత్రం. సముద్రంలో చూచిన అలనాటి నీడను పట్టి శూర్పణఖ కిచ్చింది రావణుని అంగు ష్ఠమాత్ర చిత్రం. అప్పుడప్పుడు చూచినదానినిపట్టి.

బొమ్మగీయించి విసనికర్రను సీతగుండెలమీద పెట్టింది కుకయ. తనఅన్న బొటనవేలి బొమ్మకి ప్రాణప్రతిష్ఠ చేయించి తెచ్చి వాళ్లనెత్తిన కొట్టింది శూర్పణఖ తరువాత తారస పడిన తింత్రడలో(శుతకీర్తి తీవరకర్తె అయినది. ఆస్థాన మున ఆమె కాకలు తీరిన న్యాయవాదిని వలె వాదన చేసింది. కావుననే వ్యాసకర్త్రి ఈ వ్యాసాన్ని ముగిస్తూ శ్రుతకీర్తి 'నానావిధ వచనరచనాచణ' అన్నది.

ఇది ఆరవ వ్యాసం దీనితరువాతివ్యాసశీర్షిక 'విశ్వనాథ దర్శించినసీత' అని. పరిమాణమున ఆ ఆరవ వ్యాసం ఈ ఏడవవ్యాసం కొంచెం ఇంచుమించు సమానం,

ఇంతవరకు అవలోడించిన విషయాలన్నీ ప్రాయకంగా పూర్వాంధ్రకవుల రచనలను పట్టి. ఈ వ్యాసంలో అవలోడించినవి ఆధునిక కవిగ్రామణి శ్రీ విశ్వ నాథ సత్యనారాయణచే అభివ్యక్తములు. ఒక విధమైన కొత్తమూస అనిపిస్తుంది ఈతరం యువకులకు. కాని భారతదేశపు వివాహధర్మమునకు ఇది పునాది అని వారు తెలుసుకోవలసి ఉంది.

ఈ వ్యాసమును ముగిస్తూ గ్రంథకర్త్రి చెప్పిన మాటలు "విశ్వనాథ వారి దృష్టిలో సీత పరమపాతివ్రత్య భవ్యచరిత. అనుస్యూతముగ వచ్చు పాతివ్రత్య మునకు పరమ ప్రామాణమ్ము కల్పించునట్టి పుణ్యవనిత. రామునకు అనపాయిని, ధర్మగేహిని, పరదేవతా స్వరూపిణి. సీతారాములు దాంపత్యధర్మ ప్రతి పాదకులు, ఆయా పాత్రల మాటున తానే సీతనుదర్శించిన అనుభూతిని పొందారాయన."

'విశ్వనాథ దర్శించినసీత' అనే శీర్షికగల ఈ వ్యాసానికి పిమ్మట రామాయణము-గోదావరి' అని శీర్షికగల ఎనిమదవ వ్యాసం. చిన్నది.

'సీతానిమజ్జన పుణ్యోదకేషు' అయిన గోదావరి తెలుగువారి పెద్దనది. వాల్మీకి గిరి సంభూతమైన 'శ్రీమద్రామాయణీగంగ' అనికవివాక్యము. గోదావరి గంగకు అప్పగారు అని ఒకనాటి జనశ్రుతి నేటి జియాలజిస్టులు అది శాస్త్రసమ్మతమైన మాట అంటున్నారు ఏమంటే దక్కను పీఠభూమి ఏర్పడ్డాక కాని భూగోళం మీద గంగాసింధుమైదానం ఏర్పడలేదని ఆశాస్త్రజ్ఞుల సిద్ధాంతం. ఈ కొత్తమైదానపు నదుల కంటె పాత పీఠభూమి నది పెద్దవయస్సుది కదా.

గంగకంటె భూతకాల ప్రభూతమైన గోదావరి - వాల్మీకి రామాయణము. ఉత్తరామ చరిత్ర, పద్మపురాణమున్నగు గ్రంథములలోను అనంతామాత్యుదు, పింగళిసూరన్న, కంచర్లగోపన్న, జనమంచి శేషాద్రి శర్మ మున్నగు వారి కావ్యాల్లోను ప్రస్తావన పొందిన రీతి పొంకముగా చూపబడింది.

రామాయణంలో గౌతముడు వస్తాడు గోదావరి గౌతమాసీతమని కొన్ని పురాణాలు, అన్ని పుష్కర మాహాత్మ్యాలూ చెబతున్నాయి ఈనాడు గోదావరికి గౌతమి అనేపేరు కూడా చెల్లుతూఉంది. మరి అయితే వాల్మీకి ఆ పర్యాయనామాన్ని ఒక్కసారి కూడా రామాయణంలో వాడేడు కాదేమి ?

వాల్మీకి రామాయణంలో ఎంతసేపు గోదావరి పేరే ప్రస్తావింపబడుతుంది 'గోదావర్యాస్సమీపే', 'ఇయంగోదావరీ రమ్యా', 'రమ్యాం గోదావరీనదీం', 'వందే గోదావరి నదీం' మున్నగు పదజాలమే వస్తుంది.

దీనిని పట్టి 'గోదావరి' అనేపేరే వాల్మీకికి ప్రియమైఉంటుంది అనుకోవాలి. లేదా అప్పటికి గౌతమి నామం ప్రచారంలోకి వచ్చి ఉండదను కోవాలి, తెలుగువారికిన్ని గోదావరి నామమే హెచ్చుగా నచ్చింది అనుకోవచ్చు. ఆనదికి తూర్పు, పడమటి భాగానఉన్న జిల్లాల స్థలాలకి తూర్పుగోదావరి మండలం, పడమటి గోదావరి మండలం అని పేళ్ళు పెట్టుకుని వ్యవహరిస్తున్నారు. నదుల పేరిట జిల్లాలనామాలు వెలయించుకొని ఆంధ్రులు అభినందనీయు లగు చున్నారు.

ఇక తొమ్మిదో వ్యాసము సంగతి. వ్యాసము పరిమాణము చిన్నది, పరిధి పెద్దది. దానిశీర్షిక 'రామాయణము - ఆంధ్రవిశ్వ దాభిరామము' అని. రాముడు ఆంధ్రుల ఇలవేల్పు అని చెప్పుటకు రచయిత్రి అనేకవిషయములు తవ్వి తీసినది,

పేర్చి కూర్చినది పరిశోధనా పాటవమునకు, పరిశీలనా ప్రాబల్యమునకు, లోకజ్ఞానవిస్తృతికి ఈ వ్యాసమును మచ్చుతునకగాచేకొనవచ్చు.

ఈమాదిరి వ్యాసాల వలన రామాయణ పరమార్థము ప్రజలకు చేరి వారిని ప్రబుద్ధులనుచేయగలదు. ఇవి రామాయణానికి ఒక విధముగా వ్యాఖ్యానప్రాయాలు.

వ్యాఖ్యాన మనగా అర్థవివరణకదా ! అర్థవివరణతో రామాయణ కావ్యానికి వ్యాఖ్యలు పెక్కులు వెలసిఉన్నాయి. అట్టివానిలో ముఖ్యమైనవి రెండు: ఒకటి గోవిందరాజ వ్యాఖ్య, రెండు తిలకవ్యాఖ్య

మొదటిది దక్షిణాదిది రెండవది ఉత్తరాదిది. గోవిందరాజ వ్యాఖ్య నాలుగు వందల ఏండ్లక్రితం తిరుపతి కొండ క్రింది ఆంజనేయస్వామిగుడి చెంత పుట్టింది. తిలకవ్యాఖ్య వారణాసిలో పుట్టింది. వ్రాసింది మహారాష్ట్రవిద్వాంసుడు. అతని గృహనామ ధన్వుడు. రాముడు ప్రయాగప్రభువు పోషణమున ఆ వ్యాఖ్యాగ్రంథ రచన.

అయితే ఈ రెండు గ్రంథాలు కూడా విజ్ఞాన సర్వస్వాలు కాని కేవల అర్థవివరణ గ్రంథాలు కావు. వాటియందు క్రోడీకరింపబడి ఉన్న విశేషాలు అపారమైనవి. సావకాశాన వానిని చదివి చక్కగా జీర్ణము చేసుకునే ఓపిక, ఓరిమి ఈ నాటి వారికి లేవు.

ఇప్పుడు ఎంతసేపు ఆ విషయాలు ఎత్తుకుని వాటికి చిన్న చిన్న వ్యాసాల రూపమిచ్చి గోరుముద్దలుగా అందించాలి. శతాబ్దులుగా మన పెద్దలు సేకరించి ఆవాల ముద్దగాచేసి పెట్టిన ఆ విజ్ఞానాన్ని ఈ పిదప కాలంలో చిన్న చిన్న మోతాదుల్లో విద్యార్థులకు అందించాలి. ఆవిజ్ఞానాన్ని విస్మృతిపాలు కానీయడం మహాపాతకం.

ఈ విషయాన్ని మన విద్యాశాఖాధికారులు పాఠ్య పుస్తక నిర్ణయ సమయ సందర్భమున గుర్తుంచు కోవాలి.

ఇదే చిన్న చిన్న వ్యాసాలవ్యాకృతి ద్వారా రామాయణసందేశమును సంస్కృతిని ప్రజాసామాన్యపు అందుబాటుకు, మననానికి తేవాలనే ప్రయత్నం ఈ 'శ్రీరామ నవమి'తో నవనవలాడు చున్నది.

సంపూర్ణశ్రేయస్సు ప్రధానధ్యేయమైన రచన 'శ్రీరామ నవమి'.

-ఆంధ్ర శేషగిరిరావు.

# పువ్వులు

## రచయిత్రి : శ్రీమతి కోలవెన్ను మలయవాసిని

పువ్వులు అనగానే ప్రతివారి మనస్సులోనూ ఎన్నెన్నో మధురస్మృతులు ముందుకు వస్తాయి. పూలంటే ఇష్టంలేని దెవ్వరుంటారు? ఎంత చిరాకుగా వున్న మనస్సైనా సరే పువ్వులను చూస్తుంటే ప్రశాంతత నొందుతుంది. ఆ పూవులలో మనము ఎన్ని రకాలైతే చూస్తున్నామో, చూడని వాటి పేర్లు వింటున్నామో, మల్లె, బంతి, చేమంతి, జాజి, విరజాజి, కనకాంబరం, సందివర్ధనం, గులాబి, నాగమల్లె, సంపెంగ... ఇంకా ఎన్నో. ఆ పేర్లన్నీ ఒకచోట పొందుపరచి పుస్తకంగా రూపొందించి మన కందించారు శ్రీమతి కోలవెన్ను మలయవాసిని ఎం. ఎ. పి. హెచ్. డి. గారి ఈ పుస్తకము భారత ప్రభుత్వము యొక్క బహుమతి నందుకున్నది

ఒక పూవుల పేర్లె కాదు, ఆ పూవు ఎలా ఉంటుంది, పూవులు మనకు బాగా కావాలంటే చెట్టుకు దోహదం ఏం చేయాలి. ఇత్యాదులన్నీ కూడా చక్కగా విశదీకరించారు. ఒక్కొక్క పూవు వెనుక దాగియున్న రమణీయమైన ప్రాచీన గాథలను క్లుప్తంగా తెలియజేసారు. 'పారిజాతాపహరణము', 'సౌగంధికాపహరణము', ఏ పూవుల వలన సృష్టింపబడినాయో అందరికీ తెలుసును కానీ సీతారాములకు మల్లెపూవులకు సంబంధించిన 'కుందమాల', శ్రీకృష్ణదేవరాయలచే రచింపబడిన 'అముక్తమాల్యద', శ్రీనాథుని 'హరవిలాసము', ఇంకా వసుచరిత్ర, 'చిత్ర భారతము' అను కావ్యాలు కొందరికి తెలియకపోవచ్చు. రచయిత్రి తమ 'పువ్వులు' పుస్తకములో 'పువ్వులు—కావ్యాలూ' అన్న శీర్షిక క్రింద పది పేజీలలో ఈ కావ్యాలలోని కథలన్నీ క్లుప్తంగా వ్రాసి ఆబాలగోపాలానికి ఆసక్తినీ, ఆనందాన్నీ కలుగజేసే ఈ పుస్తకాన్ని మనకందుబాటులోకి తేవటం మన అదృష్టమనే చెప్పవచ్చు.

సర్వసామాన్యశైలితో పాఠకులకు అర్థమయ్యేట్టువుండే విజ్ఞాన గ్రంథాలు తక్కువ. ఈ పువ్వుల పుస్తకం ఆ లోటును లేకుండా చేస్తుంది.

సీతమ్మ వాకిటా సిరిమల్లె చెట్టు సిరిమల్లె చెట్టేమొ చిగురించింది...... మల్లెలతో ముడిపడిన అతి ప్రాచీనమైన ఈ పాటను గుర్తు చేసారు.

ఎన్నెన్నో సామెతలు మరెన్నో వాడుకపదాలు కనిపిస్తాయి అంతేకాదు మందార మకరంద మాధుర్యమున తేలు మధుపంబు వోవునే మదనములకు అనే పోతనగారి భాగవత పద్యాన్ని కూడా జ్ఞాపకం చేసారు. మందారాల విషయంలో, మనం ఒక్కొక్క పువ్వునీ గూర్చి చదువుతూ ఉంటే అవి మనకు చిరపరిచితాలే అయినా ఏ ఉద్యానవనాలలోనో, కనీసం పెరటితోటలోనో తిరుగుతూ ఒక్కొక్క చెట్టునీ, దానికి పూసిన పూవునీ చూస్తూ ఆ వాసనల్ని ఆఘ్రాణిస్తున్న అనుభూతి కలుగుతుంది.

మనుషులలోలాగా, జంతువులలో లాగా పువ్వులలో కూడా ఆడా మగా పువ్వులుంటాయి. కూరపాదులకు పూసే పూవులలో ఆడపువ్వు అడుగు భాగంలో పిందెలుంటాయి. మగపువ్వులు రాలిపోతుంటాయి అని వ్రాశారు. పూలలో భేదాలు వివరిస్తూ పూవులలో నుండి తేనె ఎలాగ వస్తుందో చెప్తూ తేనెకంటే తీయనిది సృష్టిలో ఏముంది? తేనె కావాలంటే పువ్వులుండాలి; పూవులేనినాడు తేనే లేదు అంటారు. పువ్వులతో చేసే వంటకాలు, సువాసన ద్రవ్యాలకు కావలసిన పూలు, మందులకు కావలసిన పూవులను వివరిస్తూ వుంటే ఇన్ని రకాలు సృష్టిలో ఉన్నాయా అనిపిస్తుంది ప్రకృతిలో అన్ని రకాల పూవులను ఏర్చికూర్చి మాలగా చేసి ఆ మాలికను మనకందజేసిన మాయవాసినిగారు ఎంతో అభినందనీయులు.

'సమాచారము' పత్రికలో జి. కృష్ణకుమారి

**వెల : కాపీ ఒక్కటికి 10/రూ.**

# మహావాక్యము

**ఫలములపేర వానిదినుపక్షులపేర మృగాళిపేర ని**
**ష్కలుషములై యొసంగు క్రిమిసంతతిపేర మహేశ్వరాంచిత**
**స్థలములపేర స్త్రీపురుష సంఘముపేరను నిండియుండె భూ**
**తలమున రామనామము ముదంబున సత్రము సంఘటించుచున్**

క్రొత్తపల్లి సుందరరామయ్య
**(రామదాసు నాటకం)**

# ఆంధ్రకవులపై రామాయణ ప్రభావము

పొన్నిగంటి తెలగన్న — యయాతి చరిత్ర
శ్రీనాథుడు — శృంగారనైషధము
పెద్దన — మనుచరిత్ర
శ్రీకృష్ణదేవరాయలు — ఆముక్తమాల్యద
నందితిమ్మన — పారిజాతాపహరణము
ధూర్జటి — కాళహస్తీశ్వరమహాత్మ్యము
పింగళి సూరన — కళాపూర్ణోదయము
రామరాజభూషణుడు — వసుచరిత్ర
దామెర వెంగళనాయకుడు — బహుళాశ్వచరిత్ర
అనంతామాత్యుడు — భోజరాజీయము
పినవీరన — శృంగార శాకుంతలము

జైమిని భారతము

కనుపర్తి అబ్బయామాత్యుడు — అనిరుద్ధ చరిత్ర
తెనాలి రామకృష్ణుడు — ఘటికాచల మహాత్మ్యము
చేమకూర వెంకటకవి — సారంగధర చరిత్ర
రఘునాథనాయకుడు — వాల్మీకి చరితము
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి — వేదాద్రి మహాత్మ్యము
వేదాంత గ్రంథకర్తలు

ప్రత్యేకము రామకథాసంబంధ కావ్యములు రచింపకపోయినను లలో రామకథ నేదియోరీతిలో ప్రస్తావించుచు వచ్చుట సంస్కృతకవులలో పలువురు పాటించుచు వచ్చిరి.

మృచ్ఛకటిక నాటికలో మొదటియంకమున రామాయణప్రస్తావన కలదు. [illegible] ఐదుసర్గలు రామకథకు సంబంధించినవి. కాని ఆతని

నాటకములలో రామప్రస్తావన కానరాదు. మేఘసందేశమునందు మాత్రము 'సీతా స్నానపుణ్యోదకేషు', 'రామగిర్యాశ్రమేషు' అని సీతారాములచే పవిత్రీకరింపఁబడినట్లు వర్ణించెను. వరాహమిహిరుడు, సుబంధుడు, బాణుడు, హాలుడు, గోవర్ధనుడు, త్రివిక్రమభట్టు మున్నగువారు తమతమ కావ్యములలో ప్రసక్తానుప్రసక్తిగా రామకథాప్రస్తావన చేసియుండిరి.

తమతమ కావ్యములలో నిట్లు ప్రసక్తానుప్రసక్తిగా రామకథను ప్రస్తావించుట సంస్కృతకవులకంటె తెనుఁగుకవులలో మఱింత యనేకమనవచ్చును.

ప్రాయునది తెనుగున. అది సంస్కృతకావ్యమునకు అనువాదముకాక పోవుగాక. మిశ్రమప్రబంధమో, ఉత్పాద్యగ్రంథమో యైనను అందు పూర్వకవిస్తుతిలో వాల్మీకి ప్రస్తావితుడగును. గ్రంథమున నెడనెడ రామాయణప్రస్తావనయు కొన్ని గ్రంథములలో నుండును

కొందఱు కవులు తమకావ్యములకేవియో ఇతివృత్తముల నెన్నుకొనిరి. కాని రామాయణమనిన తమకుగల అభిమానము ఆకథనేదియో విధముగ చెప్పినకాని ఆత్మతృప్తికాదు. ఈవిధమగు కవికి, కావ్యమునకు నిదర్శనము పొన్నిగంటితెలగన్న యయాతిచరిత్ర. అయిదు ఆశ్వాసములు అయిదువందలకు మించి పద్యములుగల యయాతిచరిత్రలో రామాయణకథ రెండవ ఆశ్వాసమున నాలుగింట మూడు భాగములు, మూడవ ఆశ్వాసమున నాలుగింట ఒకభాగము ఆక్రమించుచున్నది. ఆకథ చెప్పుటకు అచ్చట కల్పితమైన సందర్భముకూడ సరియైనదిగాలేదు. యయాతి మహారాజు వేటకేగినాడు. ఒకఇఱ్ఱివెంటబడి హిమాలయమును, ఆకాశగంగనుచూచి జాబాలి యాశ్రమమునకు పోవును. అచ్చట మునికి రాజు నమస్కరించును. జాబాలి రాజునుగాంచి యిఱ్ఱిని వెంబడించుట కూడనిపని యనుచు పూర్వము లేడి వెంబడి రాముడు కష్టములపాలయ్యెనని సందర్భము కల్పించి రామకథ వివరించి చెప్పినాడు. రామకథను విపులముగ చెప్పదలచినాడుకాబోలు. రావణునితో మైత్రికొసినాడు. రావణుని దండయాత్రలను దుష్టచేష్టలను విపులపరచినాడు. ఆమీద పుత్రకామేష్టియైన, దశరథుని వివాహముకూడ చెప్పినాడు. ఇంతలో ఈ అవాంతరగాథ

అసలుకుమించిన కొసరగుచున్నదను సత్యము అతనికి బోధగట్టియుండెను. ఆపీది కథ అతిసంగ్రహముగ హంటాహుటిని నడిపించినాడు.

యయాతి తీర్చిదిద్దిన రామకథ రీతిలో తొలుత రావణాదులు స్వర్గముపై జైత్రయాత్రలు సల్పుట, మార్గమధ్యమున వెండికొండకడ విడిసి వెన్నెలకాకకు విరాళినొందుట, రంభాగమనము, బలాత్కారము, నలకూబరుని శాపవృత్తాంతము వర్ణితము.

రావణుడు దేవతలనెల్ల జయింప వారలు విష్ణువుతోడ మొరపెట్టుకొనుట, అభయ ప్రధానమిచ్చి విష్ణువు రాముడై జన్మించుట, విశ్వామిత్రుని యాగమనముతో ద్వితీయాశ్వాసము పూర్తియగును.

విశ్వామిత్రుడు రామలక్ష్మణులతోడ్కొనిపోవుట, తాటకసంహారము, యజ్ఞ సంరక్షణము, ఈశచాపభంగము, సీతావివాహము, పట్టాభిషేకభంగము మొదలు రావణసంహారముపరకుగల కథాభాగమెల్ల నబబది పద్యములలో ముగించెను.

కథారీతిలో తెలుగన్న మార్పు లేలేదు. మాయామృగము హాసీతా! హాలక్ష్మణా! యని యఱచినట్లు పలురచనములలోనుండ నిందు 'ఓతమ్ముడ, లక్ష్మణ!' యని కేకయిడినట్లు గలదు. ఇది తమ్ముని సహాయమర్థించెనని సీత తలంచుటకు మాఱింత దోహదకారియగుచున్నది.

అవస్థాచిత్రణము తెలగన్నకు అలవోక. తాటకను అచ్చ తెలుగున వర్ణించి నను మెచ్చుకోలు నందినది.

చ. పెలుచ గుదరూపుతో నునుక పేరులుచూల పెడందనాలుకన్
సెలవులు నాకికొంచు, నిరుసేతులఁ గేదెసువాలుఁబూనియై
బొలుసుగవుల్కడుంగదురు బొట్టకుఁగళ్లెనటంచు నార్పుచున్
సొలవక వచ్చుతాటకిఁ గనుంగొనిరా జడదారి రాముతోన్

నలకూబరుని చేర పెడలుచున్న రంభవర్ణనయు రమణీయముగ నున్నది.

రామాయణకథను తెలగన్న పొడిమాటలుగ చెప్పలేదు వర్ణనలందే దనే వివరించెను రామకథాప్రస్తావన నడుమ సూర్యాస్తమయవర్ణనమును రెండు పద్యములు తెలగన్న భావనాప్రతిభను ప్రదర్శించుచున్నవి

పదప్రయోగమున తెలగన్నలో తెలుగుదనము ఘటితము రాముడు సముద్రుని గూర్చి యాడినమాట యుదాహరింపవచ్చును.

మనవాడై సంద్రుడు చె
ప్పినమాటలువింటి, రింక నెలుతిపకముల
గ్గొనివచ్చి కట్టగట్టుడు......'

మనవాడు, కట్టగట్టుట తెనుగుదనము చిప్పిలు పదబంధములు.

కవిత కమనీయమైనదయ్యు తెలగన్నరామాయణము పైగల అభి... ... ఔచిత్యమును మఱచి యీ పని చేసినాడనవలయును. ఇందు మఱియొక అనౌచిత్యముకూడ గలదు జాబాలి రాముడు మోసపోయెనని చెప్పుటతోడనే యయాతి 'ముజ్జగంబులంబోషింపంగ గావచ్చిరమున బోల్పగు రాముడునట్టి యామెచే నేవగమోసపోయె? నతడేమిటుదాంగడలేడి? నాకునోర్పరా! యూనలీవలయుంజేసి పెదస్వాస వెదకమ్యేడునే' అనినాడు. రాముడు 'ముజ్జగంబులబ్రోవగంగావలెరము' కలవాడని యయాతికి తెలియును. కాని యాతడు లేడివెంట యెందుకు వెదరినాడో ...ప్ర... ఎరిగియుండి ఇది సమంజసమని ఎంచుచున్నాడా!

రామకథ 'నలవు పుట్టువరిదిగా చెప్పుంద జగం ఎరుకింగెను' దని జాబాలి చెప్పుచున్నాడు. 'జగం ఎరుకింగెను' కథ యయాతికి తెలియదా?

ఏదియేమైనయేమి విధముగ రామాయణము చెప్పవలెనను కుతూహలముతో తెలగనార్యుడు ఈ యసందర్భములకు పాల్పడినాడనవలయును.

ఈ సందర్భమున శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు ఇట్లు వ్రాయుచున్నారు

తెలుగుకవులలోనే పెద్దలందఱును రామకథను కొలదిగ చెప్పియుండిరి

సార్వనైషధము నాంధ్రీకరించిన శ్రీనాథుడు దశావతార వర్ణనములో శ్రీ రామావతార వర్ణనము గావించెను తక్కిన అవతారములతోపాటు రామావతారమునకును నొక పద్యమునువేసి యూరకొనలేదు. ఆయా అవతారములనెల్ల ఒకటిరెండు పద్యములలో మత్తేభ వృత్త, గర, కందములలో కీర్తించిన శ్రీనాథుడు శ్రీరాముని ప్రత్యేకముగా రెండు సీసపద్యములలో నుతించెను

సీ. రసన స్పృశించిన విధాతకును బార్వతీరమణుండు
లీలావిలాసహస్తరేఖయగుచు
దనవిశ్వరూపణత్వమునుదెలిపి ఖరదూష
ణచ్ఛిదాకేళి యన్వయమునొందఁ
దన్నుతించుసధ్యాత్మవేదులు రావ
ణాంతకహృన్మోహనాసపడఁగ
దనఖడ్గధారఁద్రెవ్విన శంబుకుని కీర్తి
కడగికంబుకదంబకంబు గెలువ

దివ్యనామ సహస్రప్రతినిధి యనఁగఁ
దారకబ్రహ్మమనదనపేరుమొనయ
నతిశయిల్లిన సీసప్తమాపతార
మహిమ గంభీరంబును వర్ణింతుదివ్యపురుష

1. 'జాబాలి రామాయణకథ చెప్పుట కల్పింపబడినది. ఇది యాంధ్రభారతములో గాని సంస్కృతభారతములోగాని లేదు స్పష్టముగా ఇది యేదోవంక కల్పించుకొని కొంత యసందర్భముగా చొప్పించిన కథగా కనిపించును. దీనికి కారణమేమని విచారించినచో వెంటనే స్థూలదృష్టికి స్ఫురించునది ఆంధ్రకవులందరికి అభిమాన పాత్రమైన శ్రీరామకథ చెప్పనిదే కాని కవితాశక్తి సాఫల్యమునొందదను కవుల విశ్వాసము. సందేహము లేకుండ ఇది తెలగన్న శ్రీరామకథ చెప్పుటకు ప్రోత్స హించెను.

ఈపద్యమునందు సీసపద్యపాదములలోని భావము శ్రీహర్షునిదే. కాని తేటగీతలోని భావము పూర్తిగ కవిసార్వభౌమునిది. శ్రీరామనామము తారక బ్రహ్మముగా కీర్తించినాడు శ్రీనాథుడు. ఈశ్వరార్చన కళాశీలుండగు శ్రీనాథుడు అహరహంబును వర్ణింతుననిన దివ్యపురుషుడు శ్రీరాముడు. రామకథయు, రామనామమును శివభక్తులకు కూడ శిరోధార్యమయినది. శ్రీనాథుడు శ్రీరామావతారమునకు మూలము ననుసరించి మఱొక సీసపద్యమునుగూడ ప్రత్యేకించెను.

సీ. జనకాజ్ఞకును లోకజనవాదమునకుఁగా
నుర్వీయగులక్ష్మినుజ్జగించి
తజునిఁబుత్రునిఁజేసితట్టినెయ్యముపొంటె
నజుని పౌత్రుండవై యవతరిలితి
ధాత్రినిక్ష్వాకుసంతతినుద్భవంబొంది
యాశ్రయించినవారి కమృతమిత్తు
వాలాయముగ విశ్రవసుకూర్మికన్నెకు
విశ్రవస్త్వముగూర్ప వేడ్కపడితి
పెద్దకాలంబువాసితి ప్రియవధూటి
ననుజునొకనాఁడు వాసిదేహంబుదొఱగి
తెవ్వఁడెఱుఁగును నీచందమిట్టిదనఁగ
రాజతానేకగుణభద్రరామ భద్ర

శ్రీరాముడు జనకాజ్ఞకు రాజలక్ష్మిని, జనవాదమునకు గృహలక్ష్మిని ఉజ్జగించినాడు.

రెండవపాదమున అజుడనగ బ్రహ్మ. అజుడు పుత్రుడుగానున్న విష్ణువు ఇక్ష్వాకువంశజుఁడగు అజమహారాజునకు మనుమడై జన్మించినాడు.

ప్రియవధూటిని పెద్దకాలము బాసినాడు. కాని తమ్ముని నొకనాడు వాసి యుండలేక అవతారము చాలించినాడు. అతనిచందమెఱుగ నెవరితరము అని ప్రశ్న.

ఈ ప్రశ్నకుమించిన ప్రశ్న యొకటి శ్రీరాముని సూటిగా ప్రశ్నించినది కలదు.

తే. కామసమ్మోహితక్రౌంచ ఘాతమునకు
పగచినీచాటుకవిచెంచువానిఁగినిసె
గామమోహితయగు నింతిఁగ స్తిపఱువ
ననుజుఁబుఁగొల్పితివి నీకుఁ జనునె రామ ?

రామకథను వ్రాసిన వాల్మీకి కామమోహితమగు క్రౌంచపక్షినికొట్టినని చెంచు వానిపై గినిసెను. కాని రాముడు కామమోహితయగు శూర్పణఖను పరాభ వించుటకు తమ్ముని పురికొల్పినాడు. ఇది న్యాయమా ? అని ప్రశ్న. సమాధానము రాముడే చెప్పవలె.

ప్రబంధకవులగు పెద్దనాదులుకూడ రామకథను తమకావ్యముల గాన మొనర్చిరి.

మనుచరిత్రమున స్వారోచిరి విష్ణు ప్రత్యక్షమైనవేళ — శ్రీరాముని గూర్చి యొక పద్యము చెప్పెను.

మ. పవిధారాపతనంబుగై కొనని యప్పౌలస్త్యుమై సప్తధా
తువులందూఱుపరిశ్రమంబునకు నుద్యోగించెనాసప్తసా
లవిభేదంబొనరించినిల్వక సలీలంజన్న యుష్మన్మరు
ద్భవనాస్త్రంబొనగుస్ సిరుల్ రఘుకులస్వామీ ? రమావల్లభా !

శ్రీరామబాణము సప్తతాళములను చీల్చివచ్చుట మున్ముందు రావణుని సప్తధాతువులను భేదించుటకు నేర్పును కూర్చుకొనుటవలెనున్నదనియు, అట్టి అస్త్రము సిరులనిచ్చుననియు వర్ణన. శ్రీరాముడు ఒకమాట, ఒక బాణము, ఒక పత్నీవ్రతముతో పేరుగన్నవాడు. రామబాణమునకు ఎదురులేదు. కావున రామ బాణమును ప్రత్యేకముగ కీర్తించినాడు ఆంధ్రకవిపితామహుడు. ఆ కవిపితామహుని యీ పద్యము 'రాయలవారి ఆముక్తమాల్యదనుకూడ అలంకరించినది.

ఆముక్తమాల్యదలో రాయలు శ్రీరాముని ప్రత్యేకము రెండు పద్యములలో ర్ణించెను. రెండింటియందును కోదండరామునికాండ చాతురినే కొనియాడెను. ండచాతురిని కొనియాడగల నేర్పు కృష్ణరాయలకే చెల్లినది. మొదటిపద్యము ంనుచరిత్రమునందలిది. పెద్దనగారి పద్యమును మక్కువతో మహారాజు తనకావ్య మున చేర్చుకొనెను. రెండవది సీసపద్యము

సీ. స్యందనస్థితిదిదౌజః షత్త్రజాడ్య కృ
జ్ఝంఝూమరుద్ధురుజ్ఝాత్కృతములు
క్రవ్యాశి రాడ్గాత్రకసదసృగ్గాహన
స్ఫుటశల్యహవ్యభుక్ఫూత్కృతములు
యోధవర్మితహృత్పుటోత్క్రాంత నిఃపాత
సాలాశ్మకృతమహస్థాత్కృతము
పతితోగ్రరక్షః కబంధభారభృశార్తి
భుగ్నభోగఫణీంద్రఫూత్కృతములు

తే. క్రాంతరథ్య నిరంతరచ్ఛాయదములు
దివ్యతాపకకార్ముకోత్ప్రేరితములు
కలుషములడంచుఁగాత లంకాపురాంగ
ణాంబరచలత్కలంబకదంబకములు

ఆముక్తమాల్యద సంజీవని వ్యాఖ్యయందు ఈ పద్యమునకు తాత్పర్యము ఇట్లు కలదు.

'రామరావణయుద్ధమందు రావణునితోఁబోరుటకై శ్రీరాములవారికి దేవేంద్రుడు తనరథమును తనసారథి మాతలి వశమునం బంపెను. అందుండి శ్రీరాములవారు ఘోరయుద్ధమాడిరి. అప్పుడు వారివిందెనుండి ప్రయోగింపబడిన బాణము లెట్లుండెననగా బాణమ్ములు [illegible] శబ్దములు. ఆకాశములో ఆ బాణములు [illegible] [illegible] యాత్ర ఝాత్కారము [illegible] [illegible] గింగురుమని [illegible] అవధ [illegible].

ఆబాణముల యలుగులనుండి ఆకసమున గాలితోడి యొరయికచేత పొడమిన యగ్ని జ్వాలలు రావణాసురుని నెత్తురుం జొచ్చి, చుంయి చుంయి అని స్ఫుటముగా శబ్దించుచుండెను. [illegible]దుల మైమఱపులోడి హృదయములను భేదించుకొని అవలికెడుస్ని ప్రహరిలోని [illegible]లలపుం దగిలి రాత్ రాత్ అని మాటిమాటికి మ్రోగుచుండినవి. చలించుచున్న [illegible]యుండి భయంకరపు రక్కసి మొండెములు నేలంజాపకట్టుగా బడగా [illegible] నొప్పి [illegible]ండి పడగలుకుర్గింగి ఆదిశేషుడు పెల్లగా [illegible]సకొట్టుచుండెను. ఆ ఘోరాహవ [illegible] పరువులచే ఒడలు [illegible]యుక [illegible]రిగ్ఘములకు ఆబాణములు ప్రచ్చాదిసిన తమసీడల [illegible]సంగుచుండినవి. అట్లు లంకాపట్టణపు ముంగిటి యాకాశం[illegible] చరించుచున్న యాబాణపరంపరలు పాపములను పెగొట్టును గాక. అటి యారక్కసులను [illegible] వేనిని గూర్చినట్టిగాపున తప్పక కలుషములను గూడ గూల్చునని సూచన.'

రామనామమువలెను రామబాణములుకూడ పాపహరములని ఈ రాజకవి భావన.

శ్రీరామావతార వర్ణనప్రియత శ్రీకృష్ణదేవరాయల బలరామావతారవర్ణనమున గూడ ప్రసక్తించినది.

చేయు వర్ణనము బలరామావతారమునదయినను చేసినది రామునిగూర్చి బలరామునిలో శ్రీరాముని గాంచిన మహనీయు డితడు.

చ. క్షితిహలకృష్టి బుట్టియెడ [illegible] క్షితియందునె సీతయంచు ద
త్పతివిరహార్తి [illegible]బాండివము [illegible] రామశరీరమెత్తి యా
క్షితిఖననక్రియస్మ [illegible] గాక, కళిందజాతటిన్
క్షితిదున నేటికిన్ హాలము చేగొని నీకమహాత్మతన్నాలి?

రామావతారము వెంబడిది బలరామావతారము. బలరాముడు త్రేల్లని వాడు. ఆయనకు నాగలి ముఖ్యాయుధము. అతడు సురాపాన ప్రియుడు,

[illegible]

రాముడగుట ఆమె రామానురక్తగావున రాముడు తనకైపాటుపడుటం గాంచిన ఆమె ఒప్పరికింపక తప్పకవచ్చునను తలంపుచేతననియు, పానసుత్తతవిరహవైవశ్య ముగను నుత్ప్రేక్షితములు.'

సీతాదేవి నాఁగేటిచాలున పుట్టినదగుటచే నేడును బలరాముడు నాగలిధరించి భూమిని పెకలించుచున్నాడట శ్రీరాముని సీతావిరహము అవతారాంతరమునుట ఇట విశేషము.

శ్రీకృష్ణదేవరాయలు ఆశ్వాసాంతపద్యములందును శ్రీరాముని కీర్తించి యున్నాడు.

పంచమాశ్వాసాంతమున 'సమాశ్రితపంక్తిరోధి సోదరా' అని శ్రీరాముని శరణాగతవత్సలతను ప్రకీర్తించినాడు. కావ్యాంతమున శ్రీనివాసుని భక్తితోప్రార్థిం మచు సగ్విణి వృత్తములో—

"వాలినిర్భేదనా వారిజాతేక్షణా"

అని యొత్తుకొనెను. వాలి నిర్భేదనము శూరనిర్భేదనముకదా!

శ్రీరామునిట్లుకీర్తించిన శ్రీకృష్ణదేవరాయలు తనరాజ్యమును రామరాజ్యముతో పోల్చికొని యున్నాడు. కృష్ణరాయల రాజ్యము

"ప్రజలకెల్లను గడురామరాజ్యమయ్యె
జామసత్త్వాఢ్యయీశ్వరనారసింహ
భువిభువి కృష్ణరాయ! యభ్యుదయమొంది
పెంపుతో నీవుధాత్రిఁబాలింపగాను" / పీఠిక, 34 /

శ్రీరామప్రభావమేగాక రాయలపై రామరాజ్యప్రభావమును ప్రసరించినది.

పెద్దన మనుచరిత్రమునను, కృష్ణరాయల ఆముక్తమాల్యదయందువలెనే పారిజాతాపహరణ కావ్యమున నందితిమ్మన దశావతారవర్ణన గావించెను. అరణ్య కాండమాదిగాగల వృత్తాంతమును తిమ్మన వర్ణించెను.

మ. అరవిందాననఁ గోలుపోయిన యవజ్ఞావాప్తిచేఁ బీరవా
నరసైన్యప్రకరంబునేలి జలధిన్బంధించి లంకాపురీ
శ్వరకంఠాటవి నేర్చి రౌప్యగిరి లజ్జాపంకముం గీర్తిని
ర్ఝరపూరంబులచేఁ దొలంచితి గదా రామాభిధానంబునన్

విష్ణుభక్తులగు ఈ కవులేగాక శివభక్తుఁడగు ధూర్జటి కాళహస్తీశ్వర మహాత్మ్యమున వర్ణనలలో రామకథను జోడించినాడు. సూర్యాస్తమయ వర్ణనమున రామాయణ కథాభాగమగు మాయలేడి వృత్తాంతము ఉపమానముగ కొనిరాబడినది.

శా. సాయంకాలరఘుక్షితీశ్వరుఁడు, కెంజాయన్ముఖం బొప్పఁగా
చాయస్వచ్ఛితమిస్రతీవ్రతరకాండధ్వస్తపాదంబుగాఁ
జేయం, జక్రవధూధరాసుతకు విశ్లేషవ్యథాపాదియై
మాయాహేమమృగంబుగాఁ బడియె సమ్మార్తాండుఁ డస్తాద్రిపై

| ఆ 4, ప. 87 |

ధరాసుతకు విశ్లేషవ్యథాపాదియైన మాయాహేమమృగంబువలె భానుఁడస్తాద్రిపై భాసించినాడట అయోధ్యకాండమున మంథర, అరణ్యకాండమున మాయామృగము కథాగతిని ముందునకు నడిపిరి. కావున మాయామృగము రామాయణకథలో ప్రధానపాత్రవహించినట్టిది. ఆ ఘట్టమును కవి రూపకాను ప్రాణిత ఉత్ప్రేక్ష చేసెను. ఇది సహృదైకవేద్యము.

ద్వితీయాశ్వాసమునను రాముని ఉపమానముగ తెచ్చిన సందర్భమొకటి గలదు.

'బలములుదీర్చిరి, నడిచిరి
బలవంతుఁడైన యుగ్రపైనేచి, బలా
బలచింతలేక రాక్షస
బలములు రఘురాముమీఁద బైకొనురీతిన్

కాళహస్తీశ్వరుని భక్తుడిట్లు రామకథనుపమానముగ గొనుట ఆంధ్రకవులపై రామాయణప్రభావము సాటిలేనిదని చాటిచెప్పుచున్నది.

పింగళిసూరనయు రామకథను సంక్షిప్తముగ రగడలో తన ప్రబంధమగు కళాపూర్ణోదయమున కూర్చినాడు.

రాఘవపాండవీయ ద్వ్యర్థికావ్యములో శ్రీరామకథను వర్ణించినను పింగళి సూరనకు తృప్తికలుగలేదు. కళాపూర్ణోదయమున మణికంధరుని తీర్థయాత్రల వర్ణించుపట్టున దర్భశయనంబునకేగిన మణికంధరునిచే – రామభద్రుని సిద్ధప్రభత్తి తాత్పర్యంబుల సేవింపుచు వీణావాదనానునాదమేదురీగానకౌశలంబుతోడ రామకథా గానంబుచేయించెను సంగీతజ్ఞానము భక్తియుక్తమయినదచట

తురగవల్గన రగడలో రామాయణమునందలి ప్రధానాంశములనెల్ల గూర్చి సంక్షేపముగా రామాయణమును నుడివినవాడయ్యెను. ఆధునిక కాలమున రగడలో రామాయణమునంతనుగూర్చిన కవులుగలరు. వారికిది ఆదర్శప్రాయము గావచ్చును. ఆరుకాండల రామాయణ మరువదియెనిమిది పంక్తులలో వర్ణించెను.

తురగవల్గన రగడ :—

'దశరథావనీశవిమలతర తపఃఫలావతార
నిశితశరలఘుప్రయోగనిహత తాటకవిహార
కపటపటుసుబాహుదళనఘటితగాధిసూనుయాగ
అపరిమేయగౌతమాంగనాఘదమనపదపరాగ
కోమలేక్షుదళన సదృశఘోరశంభుచాపభంగ
భూమిజావివాహవిభవపూర్ణసమ్మదాంతరంగ
పరశురామ గర్వపవనపానసీనబాహునాగ
గురువచోనుపాలనాతికుతుకవిధుతరాజ్యభోగ
పాదభజనవితరణాతిఫలితగుహసమస్తపుణ్య
పాదుకాప్రదానవిహితభరతసౌహృదానుగుణ్య
ఘనవిరాధమదవినాశకలితబహువిపన్నిరాస
[illegible]
[illegible]

అతులబలఖరాదిదనుజ హననజనితవిబుధమోద
హరిణరూపధారిదారుణాసురాసుహరణబాణ
పరమఘోరబాహుబలకబంధమర్దనప్రవీణ
అమలశబరికాఫలోపహారరుచిఘనాభిముఖ్య
సముదవాలిదర్పదమన సఫలితార్కతనయసఖ్య
శరణవరణపరపరానుజప్రదీపితప్రసాద
అరుణితాక్షకోణవిరచితాంబురాశి గర్వసాద
పర్వతేష్టరచితసేతుబంధసుతరసింధుకొండ
గర్వపంక్తికంఠ కంఠఖండనప్రచండకాండ
సకలదివిజనుత చరిత్రసౌఘవలతాలవాత్ర
సకలజాతరంగనేత్ర జానకీమనోజ్ఞగాత్ర
యతిజహార్త్రాపుణ్యనామయతివితీర్ణభక్తకామ
సతతసితయశోభిరామసర్వలోకపూర్ణధామ
అహితవిదళనాతిరౌద్రయార్తపాలనావినిద్ర
మహితనిఖిలగుణసముద్రమమ్ము (బ్రోవురామభద్ర !'

ఇందు శ్రీరామునకు పింగళి సూరన చేసిన విశేషణము అర్థగంభీరములు. కథాస్ఫోరకములు.

రామనామసంకీర్తనమేదియో తీరున ప్రబంధకవులం[illegible]ను గావించినవారే సూరన కథనే సంక్షిప్తముగా నుడివినాడు.

శ్రీరామ పదారవిందభజనా సందుడగు రామరాజభూషణుడు వసుచరిత్ర కావ్యారంభము సీతాకల్యాణ వైభోగముతో చేసినాడు.

శా. శ్రీభూపుత్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్వలీ
లాభివ్యక్తశివరాంఘ్రిరేణుభవకన్యాలీలయందున్నదిం
దాభావింప [illegible] లనరేదభద్రత్నయుంగప్పుసీ
తాభామాపతిప్రోవుతన్

ఇది సీతారాములు సన్నికల్లుద్రొక్కు సందర్భము. భట్టుమూర్తి కవితారమణీయతతో ద్రొక్కించినాడు

కృతిపతి వర్ణనములో పెక్కుతావుల రామకథతో అభేదాధ్యవసాయముగ వర్ణించెను ఒకసీసపద్యమున రామరాజుచరిత్రను రామాయణముగ చెప్పెను.

సీ. పట్టాభిషేక విపర్యయంబునఁ బోరిలు
వెడలి ప్రియానుజుల్ వెంటఁగొలువఁ
జిత్రకూటాఖ్యశైలగుప్తగ్రామంద సాం
ద్రిహారిద్విపేంద్రనాదవనిఁజేరి
ఖలజనస్థానవాసులఁబల్వురవధించి
మహిమసకలఖరస్మయమడంచి
హరివీరభటమహోద్ధతినబ్ధి గంపింప
దురమునఁగదిసితద్ద్రోహిఁదునిమి

తే. యనఘుతరపార్థివేందిర ననుగమింప
సాధుకర్ణాటవిభవసంస్థాపనంబు
పూనిశరణాగతులనెల్లఁబ్రోచెరామునఁ
దతఁడు నిజచరితంబు రామాయణముగ

పట్టాభిషేకభంగము, భార్యానుజులతోడ వనవాసగమనము, చిత్రకూటనివాసము, ఖరాదుల, జనస్థానవాసులను పెక్కురక్కసులవధ, అద్ధితరియించివిరోధులను వధించుట మున్నగు రామాయణకథాఘట్టములీ పద్యమున ప్రస్తావితములైనవి.

శ్రీరామునకు కల్యాణము విశ్వామిత్రునితో నేస్తముతో జరిగినది. ఆ విషయమును కృతిపతియగు రామరాజుతోగూర్చి

'విశ్వామిత్రునిఁగొల్చిరాముఁడతఁడుర్వింజెందెఁగల్యాణము
న్విశ్వామిత్రులుగొల్వరాముఁడితడుర్వింజెందెగల్యాణమున్'

అని విశ్వామిత్రశబ్దము శ్లేషించి చెప్పెను.

రామకథతోడ నించుకయు పొంతనములేని వసురాజుకథయందును రామరాజ భూషణుడు రామాయణకథాఘట్టములను తనరమణీయ శ్లేషనైపుణితో నటనట వర్ణించి యుండెను.

ప్రథమాశ్వాసమున ఉద్యానవనవర్ణనమున ఉద్యానవనమునందలి చిలుక లన్నిటిచే గూడ రామనామస్మరణచేయించినాడు భట్టుమూర్తి

'ఆదరణీయ రామకథనాంక శుకోక్తులతోడ' అని వర్ణించెను

తృతీయాశ్వాసమునను వన వర్ణనమున చిలుగాలిని వర్ణించుతావున ఆంజనేయుని దౌత్యమును శ్లేషమూలమున వ్యక్తముచేసెను.

చ. అనిల కుమారుండు మరుదధ్వనిరోధిపలాశిమండలీ
ఘనవనరాశిలోఁబడమికానుపు పద్మినిచిక్కి స్రుక్కఁగా
నినకరముద్రిఁజూపివెలయించి తదంబురాగపాళిగై
కొనుచుఁబ్రవాళతేజమునఁగూరిచెగంటెపలాశవీధుల్

| తృ 139 ప |

అనిల కుమారుండగు హనుమంతుడు దేవమార్గనిరోధకమైన రాక్షస సమండల మనెడి సముద్రములో, భూపుత్రియు పద్మినీజాతిస్త్రీయునగు సీతాదేవి చిక్కుపడి వ్యథపడగా, భర్తయగు శ్రీరాముని చేతియుంగరమును గనుపఱిచి సంతసింపజేసి, సీతాదేవియొక్క పద్మరాగమణి పాళిని గ్రహించి, పలాశవీథులందు/ రాక్షసవీథుల/ వాలమునకు సంబంధించిన వహ్నితో నింపెను.

సీతకు ముద్రికనిచ్చుట, చూడామణిని గ్రహించుట లంకకు చిచ్చుపెట్టుట ఇందు వర్ణింపబడినవి.

రామకథతో సంబంధములేని గ్రంథములయందే యింతచక్కగ చెప్పిన శ్రీరామ పదారవింద భక్తానందుడగు రామరాజభూషణుడు ప్రత్యేకముగ రామాయణమును రచించి యుండినచో ఆంధ్రభారతికొక యమూల్యరత్నాంగుళీయమై యుండెడిది.

పొన్నగంటి తెలగన్న యయాతిచరిత్రలో వలె దామెర వెంగళనాయకుడును బహుళాశ్వచరిత్రలో కల్పించుకొని రామకథ ప్రవేశపెట్టినాడు. కృష్ణనకు మిథిలలో విందు జరిగిన తరువాత "దాశరథియై త్రేతాయుగంబున సీతాకాంతోదరిం బెండ్లియై మదీయగోత్రంబు పవిత్రంబుచేసిన చరిత్రంబు తెఱంగు మీరెఱుంగుదురు వినంగోరెద నానతీయవలయునన్న విశ్వంభరు (కృష్ణ) నన్నృప విశ్వామిత్రుండు బాహులాశ్వ విశ్వంభరాభర్త కిట్లని చెప్పందొడంగె."

మొత్తము అఱువది పద్యములు రాముని పెండ్లికొడుకును చేయుట, తలంటుట, సీతను అలంకరించుట, పెండ్లి, శోభనము మున్నగువాని వర్ణనమేకాని కథాప్రస్తరణ మేమియులేదు. ఈ వర్ణనమున తెలుగునాటి పెండ్లి ఆచారము లన్నియు ప్రవేశపెట్టినాడు. ధవళములు పాడించినాడు. కన్నులపాడుదేటు రాముని చూచి మిథిలా నగరపు అమ్మలక్కలు "మగపుట్టిందిన నిట్టులుండవలదా" అనుకొనినారు.

ఉ. వాటెట వాంటనె విబుధవర్గకరాప్తతొ పూర్ణకుంభముల్
కోకపయోధరల్ మణులఁగూర్చిన యూరలిపళ్లెరంబులున్
శ్రీకరదర్పణంబులును బెల్వుగఁగాంచ గృహంబునొచ్చి యి
క్ష్వాకుకులాగ్రిగణ్యుఁడు వివాహవితర్దిక జేరెనంతటన్

శోభనమునాటి రాత్రి :–

ఉ. సీమపొలంతులట్లు రఘుశేఖర యూపుపుటోఁడిరాముగా
రామునరత్నగర్భయుదరంబున బుట్టినమున్నమున్న సూ
మామకరాంకరాజ్యరమ నానిసి [illegible] యింగిమానెదగం
బేమియుఁజేయనేరదుసు యని చెప్పె ల్యాణ నె

అమీఁద

ఉ. తిన్నగి దెల్లనాకుగడ తేటగ [illegible] త్తగొపుననె
సున్నపురాచి చుట్టనుచుట్టకడనె తనపొంగ్రమించితా
వెన్నెల రాచరాటరిణి విద్రుమరత్తిమ నిక్కువక్కలా
తన్నెయొసంగె నవ్వలిమొగంబయిరాట్టవిహాణిహాణికిన్

అయోధ్యానగర ప్రవేశములో కథ సమాప్తమగును.

శా. సీతారాముల మాళవీథరతులన్ శ్రీయూర్మిళన్‌లక్ష్మణున్
ధూతాఘున్ శ్రుతకీర్తి కీర్తినిధిశత్రుఘ్నుం దశస్యందనుం
డీలానందములోడ దోడుకొనిపోయెన్ నాడయోధ్యోర్వికం
చాతండీకతఁజెప్పియ జ్జనకునిన్ హర్షంబునొందించినన్

ఆమీద కృష్ణునితో ఈరామకథను జతపరచినాఁడు.

మ. రఘువంశంబునఁబుట్టి యధ్వరము సంరక్షించి మౌనీంద్ర స
త్యఘముంగాచియు విల్లుద్రుంచి మహిజం బ్రాపించితాతోక్తిఁజెం
తిఘనారణ్యముఁబొందియందు ఘనవిద్వేషిక్షతిన్నాదయో
ధ్యఘటోరజనుగూడి రాజ్యసుఖిపౌనారాజపివేహరీ।

మధ్య జొనిపిన రామకథను కృష్ణున పెట్టు అతికెనాడు

ఇట్లు కల్పించుకొని రామకథచెప్పుటయేకాక బహుళాశ్వచరిత్రము ఆద్యంత రామాయణపాత్రల సంబంధము ప్రసరించునటుచేయుచున్నది. మొదటిపద్యమే రామాయణ ప్రసక్తిగలది.

శా. శ్రీమద్భూమితనూభవాకబర భూసీమంత సీతా లలం
తీముక్తామణి పేరివిత్తునకు జ్యోత్స్నాకాంత కాంతిచ్ఛటా
భూమంబుంబయిఁ జిల్కు తళ్కునసఁజూపుల్చూచు శ్రీరాముడీ
దామర్లాన్వయ వేంకటాద్రి విభునిన్ ధన్యాత్ముఁగాఁ జేయుతన్
[ప్రథమ -1]

శ్రీకృష్ణుడు మిథిలకు విచ్చేసినవెనుక అతనివర్ణన శ్రీరాముపరముగ సాగినది

సీ. జానకీభవ పదధ్యానప్రమోదాస్య
కమనీయగండ భాగములవాఁడు
రఘురామచరణ స్మరణాధి వికస్వర
స్వచ్ఛరోమాంచ గుచ్ఛములవాఁడు

రాజాద్విరాజన్యసత్ర ప్రహృష్టద్విజా
శీరక్షితస్నాత శిరమువాఁడు
రఘుకులాధిప ఘనాపఘన సాక్షాత్కార
చిత్తాబ్జమున నమస్కృతులవాఁడు

హృదయ మృగమదరేఖామహీదుహిత్ర
ధీశసింహాసన త్కసద్దివ్యరత్న
నూత్నపదకంబువాఁడు భూసురుఁడు జనకు
డపుడు కొలువుండి హరిరాకఁ గావుమనిరి

రామునితోడి ఉపమానముగ 'ఖ్యాతంగాదని నీపదికన్నను పదాబ్జంబేదలం దాల్చి విఖ్యాతిన్ లంకవిభీషణుండు కలుగంగా' అని వర్ణించెను.

శ్రీకృష్ణునికి బహుళాశ్వుడు చేసినవిందులో
'మరీచాయుక్తముల్ శాకముల్ నీవేగతి నారగించెదో?
మారీచవైరికి మారీచమహిత శాకానీకమిది ప్రియంబౌనా కాదో'

రామాయణములో మారీచునిపాత్ర కీలకమైనది. ఆమారీచ ప్రస్తావన ఈకవి ఈకావ్యమున చమత్కారముగ చేసినాడు. రామభక్తుడై కళానిధి చెప్పిన దండకములో 'మారీచమాయా చమత్కార ధిక్కార నిర్భిన్న నారాచలాశేటకాదార చామీకరాహార్యచాపాయ' అనినాడు. ఈకావ్యమున మరి రెండుతావుల మారీచ శబ్దము ప్రయోక్తము. అది అక్కడ శ్లేషయుక్తము. మరీచ మనగా మిరియము. 'మారీచవైరికి మారీచమహిత శాకము రుచించునా' అని బహుళాశ్వునకు సందేహము కలిగినట్లు కవి చమత్కరించినాడు.

ఈకవి తండ్రి రామభక్తుడు. కవి రామభక్తుడు. ఆకవి రచించిన కావ్యములోని ప్రధానపాత్రలు — బహుళాశ్వుడు, కళానిధి రామభక్తులు. రామజపమాలిక, రామరాజ్యము, పంటవలతి కన్నియ పెండ్లికొడుకు, విల్లు విఱిచినమేటి, రావణ భుజాఖండనా యోధనాదిషారాధన, మున్నగు ఈకవి ప్రయోగములు, రాముని

యెడ నితనికిగల గౌరవభావమును వెల్లడించుచున్నవి. ఆకవియే 'ఉద్యోగరాఘవుడు' అను ప్రయోగమును రెండుతావుల చేసినాడు. కులవృత్తిమాని కలధనమెల్ల వెచ్చించి కులటనుకూడి చెడ్డయింటిచెదారమైన కళానిధిని 'ఉద్యోగరాఘవుడ' నినాడు. ఇది హాస్యధోరణి. కాని కళానిధి చరిత్రము రామభక్తి ప్రతిపాదితము. కళానిధి ధనికుడగు వైశ్యుడు కోవెల వెలయాండ్రినంటి ఆ కోమటిపెద్దడు జోగి అయినాడు. లంజియ వెడల నడుపగా అతడు రఘూద్వహమోహనగేహదేహళిన్ చేరి రఘుకుల పవిత్రుని ధ్యానించుచు –

శా. నేనాద్రివ్యమువెట్టి గట్టిగుడివెయే నీకట్టసల్లాయెనా
కానీసీ కుమణికిరీట ముఖకైంకర్యంబు గావించుదో
యానారీమణి కిచ్చుటన్ త్వదనుకంపాసక్తుఁడై తిం గదా
యేనా దేవర మాఱుదాటుటకు తండ్రీ! జానకీవల్లభా ?

అని పశ్చాత్తప్తుడైనాడు. అతనికి కునుకు వచ్చినది. కునుకుతో క... ...
రాముడు ప్రత్యక్షమయినాడు. మొక్కిలేచినాడు కళానిధి. 'రాముహస్త
మొకయింత భక్తుని మస్తవిన్యస్తమైనది. కళానిధికి ప్రతిభ వచ్చినది. ఆ ప్రతిభతో
న్మేషముతో అతడు దండక మొకటి చెప్పినాడు భక్తుని రాముడు అనుగ్రహించి
నాడు. ఆ మీద కళానిధి 'వేశ్యావశ్యదుస్సంగ సంబంధంబుల్' తెగటార్చినాడు. పైగా

శా. కట్టించెన్పురతాగ్రి జమ్మనకుఁజాత్రికారావళుల్గోపురం
బొట్టించె వ్రిఘునేతకుం బడి తరదొప్పంగధాన్యాదులం
బెట్టించెన్ ద్విజకోటికి న్రఘుపతి ప్రీత్యర్థమై సత్రముల్
థట్టించెన్ ... ... ... ... ... ... ......

గీ. జేర శ్రీరామకైంకర్య హార్యవార్య
చర్య యెట్టిదొగాని యత్యూర్యతనయ
పుంగవుండాయురారోగ్యభోగ్యభాగ్య
పుత్రపౌత్రాభివృద్ధివేఁబొలుపుఁగనియె

ఈశాప్రారంభము, పర్యవసానముకూడ కలలో రాముడు కనిపించుటతోడనే కవికి కలలో కనిపించి కావ్యము వ్రాయుమని మొదట రాముడు చెప్పెను. కథ ప్రారంభింపగా కళానిధి పాత్రకు కలలో రాముడు కనిపించుటతో కావ్యము పర్యవసానమందు

కొందరుకవులు రామాయణముచే ప్రభావితులై తమపాత్రలను రామాయణ పాత్రలతో పోల్చుచు వచ్చిరి. ఈవిషయమునకూడ పలు నిదర్శనము లున్నవి.

అనంతామాత్యుడు భోజరాజీయము పంచమాశ్వాసములో చెప్పిన పావకలో ముని కథాగమనమున రామకథా ప్రస్తావనతోడి ఉపమానము కలదు.

ఉ. రావణుఁడెత్తికొన్న ధరాసుతచాడ్పున ఖేదమొంది వా
పోవుచుఁబోవుచో నృపతిపుత్రునకుం దనపోక చెప్పఁగా
దేవికి లంచమిచ్చినగతి న్సురవైరి యెఱుంగకుండఁగా
జీవదళాక్షి యప్డు వయిచెం దనమైతొడవుల్ గ్రమంబునన్

చ. అరయఁగ దండకాటవిఁ బ్రియాంగనఁ గోల్పడి శోకతప్తుఁడై
తిరిగెడు రాముఁబోలెఁ గణుతింపఁగఁ బావకలోముఁ డప్పుడు
ప్పరిసరవర్తియై పరగు పాపచరిత్రు సుమిత్రపుత్రుతో
సరియిద రాదుగాని సతి జానకితోన వచ్చునెంతయున్

వ. ఇట్లుక్కుమీఱ వరేణ్యుం డరణ్యమధ్యంబు సంచరించుచు నొక్కయెడ నయ్యింతి యంతకమున్న దిగవైచిపోయిన నిర్మలాభరణంబు లవ్వనలక్ష్మి కింగనక కుసుమోపహారంబు గావించిన చందంబున సందంబై చాలుపడియుండ గాంచి యవి పుచ్చుకొని తనమనంబున సీతని గుర్తించు.

.....తు అనియాతాటకికిఁ దనట్లు రామరామాహారమహారణ్యవాసుఁడప్పావక రోమము

వ. అంతనప్పావకలోముండు తీవ్రధాముండుసుంబోలెఁ బ్రతాప దీప్తుం డగుచు నచ్చోటువాసివచ్చి కుంభకర్ణుఁడువోలె నిద్రించియున్న యసురకు దీర్ఘనిద్ర గావింపం బూని కడిమి .....అస్త్రహస్తుఁడై దివ్యధామసహజములు ప్రకాశించుచుండ ....

చ. ఘనమణి దానచెయ్యఁదన కామినిరత్నముగా నెఱుంగుచున్
పొంచి పొంచినొత్తఁగన్నులగపోలయుగంబున నప్పళించుఁడె
చ్చెరనధరప్రసక్తముగఁజేయు గళంబునఁగూర్చుగోర్కినే
మరమున నచ్చుఁదుడ్చుఁగడునొప్పమనోభవఘాతశాంతికై
యరుదుగ రత్నపూసయఖిలాంగములదిగమోపుచాడ్పునన్

క. ఓరత్నమ నాదాతవు
నీరత్నమునన్నుఁబాసి నీవిటను నే
పోరఁగనుండితి వేమన
మారాజీవాక్షిఁ గందుమా యింకననున్

మణినిజూచి నారీరత్నమునకై విలపించుట రామకథతో సరిపడు విధముగ అనంతామాత్యుడు రామకథతో పావకలోమునికథను జోడించి చెప్పెను.

ఇట్లుపాత్రలను రామకథతో జోడించుటేకాక, పాత్రలను రామాయణపాత్రలతో పోల్చి చెప్పుటయుగలదు.

జైమినిభారతమున 'మేఘనాథుండునుబోలె మేఘనాదంబున సింహనాదంబు వేసి మేఘవర్ణుఁడు' [ఘటోత్కచుని కొడుకు — భీముని మనుమడు] అనికలదు.

సౌబరి మహామునిభార్య చండిక రాయియైయుండ అర్జునుని కరపంకజోదకము సోకెను శాపమోక్షమగును. అది 'రాము పాదాంఘ్రిరేణువున నహల్యవోలె' అని పినవీరభద్రుని ఉపమానము.

సత్యమునుగూర్చి తెల్పుచు
'వనమునకు రామచంద్రుని
ననిచి దశరథక్షితిపుఁడఖిలము నెఱుఁగన్
మును కైకతోడ నాడిన
తన సత్యము నిలిపినాడె తనువుదొఱంగెన్'

అని దశరథుని ప్రస్తాపించెను.

బకాసురునిపుత్రుడగు భీషణుండు పాండుపుత్రుని జెండాపైగల కపిరాజును గాంచి రామకథనాటి వానరుల బలమును దలంచెను.

క. ఏలెంచు పాండుపుత్రుని
కేతనమునుండి పోఁకిన్ మలసెడు న
వ్వాతూలసుతునిఁ గని
జాతస్మరణముల రక్కెసలుదమలోనన్

క. వీఁడు మనలంకతోఁకం
జూఁడిన మర్కటమువీనిఁజూచిన గుండెల్
నేఁడునుగలఁగుచునున్నవి
వీఁడేటికి వచ్చెవేరువిత్తయి యిటకున్

అక్కపివీరుండు మిగుల నాగ్రహ మెసఁగన్.

చ. ఒడిసిమహోగ్రవాలమున నుక్కడగంగ బిగించి ప్రాణముల్
మిడుక సమీపశైలములమీఁదికి నుద్ధతిఁ ద్రిప్పివైచియున్

జైమినిభారతమున నిట్లు కథాభాగములలో రామపాత్రలను జ్ఞప్తికితెచ్చిన పినవీరన శృంగారశాకుంతలమున కృతిపతులవర్ణనలలో రామాయణపాత్రలను పోల్చి చెప్పెను. వెన్నయమంత్రి రెండవ తమ్ముడు నాదెన్న

'కులసమాగత ధర్మగుణరక్షణమున సీ
తాకాంతు రెండవతమ్మునికిని
... ... ... .... .... ... ...
సుకృతసంధుక్షణాశోభితామల బుద్ధి
దశకంఠు రెండవతమ్మునికిని'

సాటి. వాని తమ్ముడు ఎఱ్ఱన 'సౌమిత్రి భాతృవత్సలతపేర్మి' కలవాడ

పినవీరన దుష్యంతుని వేటకుక్కలలో ఒకదానికి శ్రీరామణ

కనుపర్తి అబ్బయామాత్యుని అనిరుద్ధ చరిత్రమున "రామాయణకావ్యంబు గతి భార్గవవంశంబు కరణి రామాభిరామంబై" [ఆ.1, ప.73] అనియు

"సుదతికాంచితరామమూర్తులకును" [ఆ.2, ప.47 అనియు వర్ణించి యున్నాడు.

రామరామ, యనుమాట వ్యవహారమున గలమాట. విరహవేదన ధరింపలేని అంగనామణి యవస్థ —

"దర్పకుని బాణతీవ్రత దాళలేక
యంగనామణి శివశివా యని వచించుc
గలికి కోవెలరొదలచే నలసి సొలసి
రామరామయనుc బ్రీరామ రామయనుచు"

[ద్వితీయ.ఆ, ప.77]

చంద్రోపాలంభమున —

"పక్షపాతంబుమానవె పక్షమునను
రాజదోషాకరుండవుగా రాము రాము
దానcజేసితుమీ, నీదుమేనియందు
సంకపై సిర్చియున్నదయ్యపయశంబు"

[తృతీయ.ఆ., ప.80]

ఘటికాచల మాహాత్మ్యమున తెనాలి రామకృష్ణుడు పంచవటినిగూర్చి —

"ధాత్రీతనయా రాఘవ
గోత్రాపర లిఖితచిత్రకూటంబై పై
చిత్రితదాస చిత్రకూటము
పాత్రతరంబైన పంచవటియును భక్తి" [ప్రథమా.ఆ., ప.72]

శేషకూర వెంకటకవి సారంగధర చరిత్రమున దండకారణ్యమును వర్ణించెను.

రాజు వేటకువెడలి "పదియైదు ప్రొద్దులు నిలిచి యివ్వన విశేషంబులు చూడ నభిలాషయయ్యెడు, నియ్యెడవినుండ వసతియైన స్థలంబుగలదా!" యని యడిగిన నయ్యాటవికులు "అయ్యా యిక్కడికి యోజనత్రయంబున ఘోర కాంతారంబుఃదాఁటిపోవ నొక్క రమ్యస్థలంబు గద్దు ...." అందు దొల్లి సీతారాములు విహరించిరని పెద్దలవలన వినినార మని విన్నవించి, దానికిం త్రోవ పెట్టుచుం జనంజను మధ్యమార్గంబున—

సీ. కనుమూయఁజని సీతఁజెనకు కాకాసురు
కనుమూయఁగాఁ బాదుకొనినచోటు
తలకెక్కువలపునఁ దగులు శూర్పణఖ ము
క్కును జెవుల్ రాపాడికొనినచోటు
సపరివేషంబైన చంద్రబింబమువోలె
గుడిఁ బ్రవాసి జానకినిడిన చోటు
కుహనామృగ నిశాటు గహనాధిదేవత
కనురక్తి బలియిచ్చినట్టి చోటు

గనుఁగొని విభుండుఁ రామలక్ష్మణులు ధర్మ
సాధువులు విష్ణుమూర్తులు సంచరించి
నార లీపుణ్యమగు నరణ్యానిఁజూడఁ
గలిగెఁ నని సంతసిలుచు నావలఁజనంగ

[ సా.చ.ప్రి.ఆ, ప.109 ]

వెంకటకవి రాజనరేంద్రుని మూళవపతిగా పేర్కొనెను. ఆరాజునువేటకు దండకారణ్యమునకు కొనివచ్చి రామాయణగాథను వివరించెను.

రామ ! రామ ! అనుటకే కావ్యమునను ప్రయోగము గలదు.

గీ. హరిహరీ ! రామరామ ! నారాయణా ! య
టంచు వేదనఁ బొరలుచు నకట ! తనకు

నెవ్వఁడీ కపటోపాయమెంచి చేసె
సతనికిపాటు లేవచ్చు ననుచుఁబలిరి / తృ.ఆ. 170 ప /.

రామకథతో సుపఘానముగా—

గీ. "జిత్తులకుఁ దెంకియగు నింద్రజిత్తుచేత
సలయురగపాశబద్ధుఁడై యలయునట్టి
రాముతోడన మిగులగారాముతోడఁ
బెంచినకుమారుఁ గాంచి పెంపెంచి కసరి.

శ్రీరామచంద్ర సాంద్రకరుణా కటాక్షలబ్ధసిద్ధసారస్వత విశేషనిరర్గళ వాగ్వైభవశేషుడు, తన రచనముల నన్నిటిని రామాంకితము గావించిన భక్తుడు, రామ కథను కీర్తించుటయేకాదు, రామ విగ్రహములు ప్రతిష్ఠాపించుటగూడ సద్భక్తితో గావించిన రఘునాథుడు 'రామసేతు శ్రీరంగవిజయ రాఘవపుర కుంభకోణాది దివ్యస్థల ప్రతిష్ఠాపితరామభద్రుడు'. అతడు రామచరితము వర్ణించుటతో తృప్తుడు కాలేదు. ఆ కథ నందించిన కవికోటిల చరితమునుగూడ కీర్తించినగాని యీ రాజ కవికి తృప్తికలుగలేదు.

మహాకవి చరితను ప్రబంధీకరించిన తొలి తెలుగుకవి రఘునాథుడు.

రామాయణమును వ్రాయుటయేగాక నీకవి జానకీ పరిణయమను కళ్యాణ కావ్యమును చాటుకావ్యముగ రచించెను. నేడది అనుపలబ్ధము.

వాల్మీకి చరిత్రమున శ్రీకారము — శ్రీరామవైభవ వర్ణనముతో నారంభము.

శా. శ్రీ వైదేహీ యురోజపూర్ణ కలశీశృంగంబులంబల్లవ
శ్రీ విన్యాసముఁజూపు హస్తములచేఁ బ్రేమం బ్రకామంబుగా
శ్రీ విద్యుల్ సతకోటి దిచ్చు సలరాజీవాక్షుఁ డిక్ష్వాకు వం
శావిర్భూత మహార్ఘ రత్నము మదియాభీష్టముల్ సేయుతస్

ఈ కవి రామాయణమున సేతువువర్ణన మనకు లభింపలేదు. ఈ వాల్మీ

చరితమున నా సేతువును నతి లలితశృంగారభావ స్ఫోరకముగా నుత్ప్రేక్షించె నాదీ రాజకవి.

ఆపద్యము గనుఁడు.

ఉ. ఈ వనరాశిమీఁదట శయించిన మాధవుఁ గౌఁగిలింప నిం
పావహిలన్ మహీమహిళ యాదటఁజాఁచినహస్తమోయనం
గా విలసిల్లెడున్ గలితకంకణ నాదములిం చరాఘవ
జ్మావరుసేతు వెంతయును గౌతుకమిచ్చు మునీంద్ర చంద్రమా
| ద్వి. ఆ. 15 ప |

సేతువు మాధవు గౌగిలింపసాగిన మహీమహిళ హస్తమట. అలలఘోష కంకణనాదమట. కవిత్వమన నిది. విఁటపొట్లము విప్పినగతి కాకపోవునా! ఇంకను నతిసిభావనలు గనుఁడు. ప్రాలిన పౌలస్త్య జయ స్తంభమువోలె నున్నదట

క. ఆలోకించితే సేతువు
నాలోకాలోకమహి జయాంకోజ్జ్వలమౌ
పేలస్త్యజయ స్తంభము
ప్రాలినజలధిఁ దేలియాడువగఁ గనుపట్టున్
| ద్వి. ఆ, ప. 18 |

సేతువు కట్టిననాడే రావణుని జయ స్తంభము కూలెననుమాట వాస్తవము ఆ జయ స్తంభమే సేతువుగా నిలిచెననుట నింకను మనోహరము. అట్లే-

భోగి కులపతి సంతత భూమివలయ
వహనజాత పరిశ్రాంతివదల నుదధి
పైకిఁదేలుచుఁ దనసంధిభార మెడల
నిగుడెనోయన సేతువుదగె మునీంద్ర
| ద్వి. ఆ, 14 ప |

సేతునిర్మాణమున తన కవితనెంత కట్టుదిట్టముగ నిర్మించెనో పూర్వకవితా ప్రసాదములు పదిలపరచుకొనలేని మనకెట్లు గోచరించును.

ఈ కవికి రామనామముపైగల భక్తితాత్పర్యములు సాటిలేనివి.

సీ. ధరనెన్ని పుణ్యతీర్థములైనఁ గలుగ నీ
రామనామము సరిరావు తలఁప
నిర్మలస్థితిమించు నిధులెల్లఁ గలుగనీ
రామనామము సరిరావుతలప
నానావిధములైన దానముల్ గలుగనీ
రామనామము సరిరావుతలఁప
నతిశయంబగు మహావ్రతములు గలుగనీ
రామనామము సరిరావు తలఁప

రామనామంబె సారంబు రామభద్ర
రామచంద్రరఘూద్వహ రామయనుచు
ననయము జపింపవలయుఁ దక్కినవియెల్ల
రామనామంబునకు సరిరావు తలఁప

/ తృ. అ, 159 ప /

వాల్మీకికి శ్రీరామచంద్ర సాక్షాత్కారమగునెడ రఘునాథుఁడు తనకే స్వామి ప్రత్యక్షమయినట్టి యావేశముతో శ్రీరాముని మూర్తిని, కీర్తిని పునః పునః వర్ణించి వర్ణించి అంజలి దోయిలించి పాఠకులనుగూడ నమస్కరింపచేసినాడు.

**మూర్తి చిత్రణము :-**

సీ. కోర్కుల పంటగల్గుటకు బ్రాలెడుమేఘ
మనఁగవినీలకాయంబు మెఱయఁ
బ్రణతులకాయువుల్ బ్రాయుతూలికనాఁగ
ఫాలికతూపొక్క కేలనమర

హస్తదైర్ఘ్యముచూపు నసువునఁ గాంచన
ఘనకార్ముకము భుజాగ్రమున వ్రేల
నీలాద్రిమేఖల నిండారు నీరెండ
చెలువున బంగారు వలువదనర

గీ. మహితకరముల జిగిగండమండలమునఁ
దాండవము చూపనుద్దండ పుండరీక
పత్రరుచిహిందనంబుల బాలుపెట్టు
క్రాలుగన్నులఁగృపయొల్కఁగానుపించె

సీ. పసిఁడి గింటెంపు దుప్పటికప్పులోహావా
కమ్మ కస్తురి తిలకమ్ము బళిర
శరచాపములుపూను సరవియమ్మమ్మ మా
ణిక్య కోటీరంబు సిటువాపు
నిగనిగమను చిన్ని నగవుమోహామణి
మకర కుండలముల మహిమమేలు
తళుకుఁగుంకు మపుగందపుఁ బూతయయ్యారె
హారవల్లికల యొయ్యారమౌర

మించెనన నెంచఁదగు లీలఁగాంచిమంచి
మించు జిగిమించు నెమ్మేని మెలఁతఁగూడి
చల్లఁజూపులఁగరుణారసంపు జల్లుఁ
జల్లుచును నిల్చె శ్రీరామచంద్రుఁడెదుట

గీ. జానకీ జానియిట్లు సాక్షాత్కరింప
నత్తపస్వియు నానందమత్తచిత్త
వృత్తుడగుచును నతులగావించిలేచి
కరయుగంబును నిటలభాగమునఁజేర్చి

కొనియాడిన రీతిలో రామాయణకథాసారమంతయు నిమిడ్చెను.

సీ. జయ దశరథసుధాజలధి రాకాచంద్ర
జయతాటకాభిధాచటులబాణ
జయగాధినందన సవనరక్షణదక్ష
జయసుబాహుత్సాహశమన బాహ
జయగౌతమాంగనా శాపవిమోచన
జయకృతానంగ జిచ్చాపభంగ
జయభూమికన్యకోపయమలీలాలోల
జయవాలి నిగ్రహౌశ్చర్య శౌర్య

జయ పయోనిధిలంఘన జాంఘికబల
జయదశాననఖండన చండకాండ
జయ విభీషణ పోషణాసక్తచిత్త
జయ మయోధ్యాభిషిక్త శ్రీజనకజాప్త

రామాయణమునందలి మాయా ఘట్టముల నీక్రింది రీతిని విశేషోక్తిగా బలికెను.

సీ. కట్టగాలువకదా కల్లోలినీభర్త
చెఱకువిల్లెముగదా శివునివిల్లు
కలువరేకులజోకగద సప్తసాలముల్
పలుకుచిగెయగదా తలప లంక
కందుకంబుగదయ్యె దుందుభికాయంబు
కాలగిలినబొమ్మగదయ్యె యహల్య
సూటికంబముగదా సురవైరి దేహంబు
పెట్టుచెట్టుగదా విభీషణుండు

గీ. తెరువునకు నడ్డమౌ లేతతీవఁ ద్రుంచు
కరణిగదకబంధ భుజవిఖండనంబు
నీకునీమహత్త్వంబు వర్ణింపఁదరమె
ప్రకట గుణసాంద్ర దశరథరామచంద్ర

శ్రీరామునకు వర్ణింపతరముగాని మహత్త్వంబు వర్ణించిన మహారాజం రఘునాథుడు.

కొందఱుకవులు తాము కీర్తించు స్థానిక దైవతములను మాహాత్మ్యము ఆపాదించుటకు వానిని రాముడు సందర్శించినవాడనియో రాముడే ప్రతిష్ఠించినాడనియో, ఆయా స్థానములందలి దేవతలు రామునకు ఉపకారముచేసినారనియో కథలు కల్పించుచు వచ్చిరి. అట్టివానిలో వేదాద్రి మాహాత్మ్య మొకటి.

వాల్మీకిరామాయణ మహాకావ్యమును ఆంధ్రమున కనువదించిన పలువురు ఆధునికాంధ్రకవులలో నొకరగు శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి వేదాద్రి మాహాత్మ్య మను ప్రబంధమొకటి వ్రాసిరి.

ముక్త్యాలకు ప్రాగ్భాగమున వేదాద్రిగలదు. అది నృసింహక్షేత్రము. ముక్త్యాల ప్రభువులకు కృతిగా కవి వేదాద్రిమాహాత్మ్యము రచించినాడు. అందు నాలుగవ ఆశ్వాసప్రారంభమున రామకథ రావణసంహారానంతరము సూడును గోడునులేక రాముడు అయోధ్యలో రాజ్యముచేయుచున్నాడు. ఉన్నట్టుండి యతని కేదియో దిగులుపట్టుకొనినది. క్రమముగా అది పిచ్చియైనది యంత్రములు, మంత్రములు, తంత్రములు, వైద్యములు ఎన్నియో జరిగినవి. కాని లాభము లేకపోయినది. రావణునికూల్చుటచే కలిగిన బ్రహ్మహత్యాపాతక ఫలితమిదియని వశిష్ఠుడు కౌసల్యకు చెప్పినాడు. దానిని వదల్చుకొనుటకు రామునిచే కాలపురుష దానము చేయించవలెనని చెప్పినాడు. హరిభట్టు అను బ్రాహ్మణుడా దానము పట్టెను. హరిభట్టు బ్రహ్మరాక్షసుడైనాడు. రామునకు స్వస్థత చిక్కినది. కాని వికృతాకారుడైన హరిభట్టు ఊరును పాడుచేయుచు, ఊరివారిని ఏడిపించుచు అట్టహాసముచేయుగ

వచ్చినాడు అబాధ భరింపలేక ప్రజలు రామునితో చెప్పికొనిరి. అతఁడు వసిష్ఠునితో ఆలోచించినాడు దానికి వసిష్ఠుడుచెప్పిన సమాధానము—

చ కలదు త్రిలింగదేశమున గ్రాలెడుకృష్ణకు నుత్తరంబునన్
ఫలదము వేదశైలమటఛాసిలుచుండు నృసింహమూర్తియా
స్థలము సమస్తపాపములఁ దగ్ధఁగఁ జేయును గానసచ్చటన్
నిలిచిన విప్రపుంగవుని నెంజలియంతయుఁడీబు నారయన్

'ప్రజాహిత తత్పరుఁడైన రాముడు అందుమీద వసిష్ఠునితో హరిభట్టును వేదాద్రికి తోడ్కొని పొమ్మనును. అప్పుడు వసిష్ఠుడు దిగ్బంధనముచేసి భట్టును పట్టి వేదాద్రియాత్ర చేయించును అతడు స్వస్థచిత్తుడై వసిష్ఠ సమేతుండై సాకేతము నకు చని శ్రీరామదర్శనము గావించి కృతార్థుడయ్యెను.'

రామకథను బౌద్ధులు జైనాది మతములవారు మతప్రచారమునకు ఉప యోగించినట్లే ఇక్కడ స్థానిక దేవతలకు మాహాత్మ్యము ఆపాదించుటకు రామ సంబంధము జతచేయబడినదనుట సువ్యక్తము.

మతవిషయముననే గాక వేదాంత విషయముల ప్రచారమునకును రామ కథను అనుపానముగ గ్రహించిరి. వాసిష్ఠరామాయణము వేదాంతవిషయ వివరణము గలది. ఇందు రాముడు గలడు గాని రామాయణకథ లేదు. మడికి సింగన, తరికొండ వెంకమాంబ లీవాసిష్ఠరామాయణమును తెనుగున రచించిరి.

పరశురామపంతుల లింగమూర్తిగారి సీతారామాంజనేయ సంవాదము కేవలము వేదాంత ప్రతిపాదిత గ్రంథము. ఆ వేదాంతవిషయ సంవాదము సీతా రాములు, ఆంజనేయుల మధ్య వివరింపబడినది. గ్రంథప్రచారమునకు సీతా రామాంజనేయులను పాత్రలుగ స్వీకరించినాడు కవి.

ఆధునిక కాలమున ఆదికొండ వేంకటశాస్త్రి తత్త్వసంగ్రహరామాయణ మొకటి యిట్టికోవకు చెందినది.

# 2

# వాల్మీకి రామాయణములోని ప్రసిద్ధ శ్లోకములు:

## పూర్వాంధ్రకవుల అనువాద విధానములు

వాల్మీకి రామాయణమును

"ఉదారవృత్తార్థపదైర్మనోరమై
స్తదాస్యరామస్యచకార కీర్తిమాన్
సమాక్షరైశ్శ్లోక శతైర్యశస్వినో
యశస్కరం కావ్యముదార దీర్మునిః"

అనురీతిని రచించెను. [బాల 2-42]

'కీర్తిమంతుడును, మహాబుద్ధిమంతుడును నగువాల్మీకి మహాముని యశస్వి యగు రాముని మహాత్మ్యమును దెలుపునట్టి కావ్యమును, మనోహరములగు పదేములతోడ ఉదారమగు వృత్తాంతమును [వృత్తములన పద్యము లనియు చెప్ప వచ్చును] అర్థముల శబ్దములం ప్రకాశింపుచున్నదియు, సమాక్షరము లుగనిగి యుండునట్లు శత శ్లోకములతో చేయును.

అనగా వాల్మీకిరచనమున ప్రతిశ్లోకము, ప్రతిపదము ఉదారములు, మధురములు, మనోహరములు అనిభావము. అట్టి వాల్మీకి రచనమున కొన్ని శ్లోకములు అతిశయప్రసిద్ధినంది నట్టినవిగలవు. అట్టిశ్లోకములను ఆంధ్రకవులెట్లు అనువదించిరో విచారించుట ప్రకరణోచితము. రంగనాథ, భాస్కర, వరదరాజ, గోపీనాథరామాయణములలో ఆయాశ్లోకముల ఆంధ్రీకరణపద్ధతి యిందు వివరింప బడును.

1. వాల్మీకి నోటవెలువడిన సరస్వతి – సాహితీజగతికి నాందియైన దగిన – 'మానిషాద' శ్లోకము సుప్రసిద్ధము.

'మానిషాదప్రతిష్ఠాంత్వమగమశ్శాశ్వతీస్సమాః
యత్క్రౌంచమిథునాదేకమవధీః కామమోహితమ్.

'ఒకబోయవాడు క్రౌంచమిధునంబునందు మగపక్షిని జంపుటయు.' నాడు పక్షి మగపక్షినిజూచి దుఃఖించుటయు పరమదయామయుండగు వాల్మీకి చూచి బోయచేసిన యధర్మకార్యమునకై కినిసి యతని నీశ్లోకంబున శపించెను. 'ఓబోయవాడా! కవగూడియుండు క్రౌంచబులం దొక్కదానిని నీవు చంపుట చేతనే అనేక సంవత్సరములు నీవు భూమియందుండ జాలవు' అనిఅర్థము. ఇదియే రామాయణోత్పత్తికి గారణమైనశ్లోకమగుటచేత నిది నాందిశ్లోకమయ్యెను. దీనికి నిషాదపరముగ నొకయర్థము, రామాయణ కథాసంగ్రహముగ (భగవత్పరముగ) రెండవ యర్థమును గలదు.

భగవత్పరమగునర్థము :—

మానిషాదః మా — లక్ష్మియందు, నిషాద — ఉండువాడ, క్రౌంచమిథునాత్ మండోదరీరావణులయందు, కామమోహితమ్ ఏకమ్ — కామపీడితు డొకడు రావణుడు వానిని సంహరించుటచేత, ప్రతిష్ఠాం — కీర్తి, త్వం — నీకే, శాశ్వతీ సమా — అనేకసంవత్సరములందు లభించుగాక!

'శ్రీనివాసుడ! మండోదరీ రావణులయందు కామపీడితుడగు రావణుని నీవు చంపిన కారణముచే నీ కిలోకములో కీర్తి అనేకసంవత్సరములందు లభించుగాక' అని అర్థము. వావిలికొలను సుబ్బారావు.

ఈశ్లోకమునకు రంగనాథరామాయణమున

'ఓరి నిషాదుండ యోరి పాపాత్మ
యోరి నీకెగ్గేమి యొనరించెరోరి
కామించి క్రౌంచముల్ గవయుచో నొకటి
నేమిటికై చంపితి నిభ్భంగిఁ గదిసి
యీపాతకమున ననేకదుఃఖములు
ప్రాపించి తిరుగుము బహువత్సరములు.

అనిగలదు.

(౪)

'నీవు అనేకసంవత్సరములు భూమియందు నుండజాలవని' శ్లోకమునందలి భావమైయుండ బుద్ధారెడ్డి ఆంధ్రీకరణమున 'పొలింపంచితివగుము బహువత్సరములు' అనిగలదు. ఒది మూలవిధేయముగాని యనువాదము తప్పు చేసినవానికి నాశముగు దనియో, చావుదనియో తిట్టుట సామాన్యముగాని వానికి బహువత్సరములు బ్రతుకు మనుట అపదు కాని తప్పునకు చావుశిక్షకాదు.పశ్చాత్తాపము కలుగ వలెనినిస దుఃఖముతో బహుకాలము మనుటయే యావశ్యకము. ఆభావములో జూచిన బుద్ధారెడ్డి ఆంధ్రీకరణము ఆమోదమే యగును. రెండవ అర్థము ఆంధ్రీకరణమున రాలేదు.

భాస్కరరామాయణమున -

ఉ. ఓరి మహోగ్రపాతకుడ యోరి నిషాదుడ క్రౌంచయుగ్మమున్
పారఁగఁ గాముకేళి మెయినాడఁగ నందొకపక్షి నిట్లు ని
ష్కారణమేల చంపితటుగావున నీవును వేగచావు పో
రోరి దురాత్మ యంచు గడునుగ్రత నమ్ముని పల్కె బల్కినన్.
[బాల - 10]

శ్లోకమునందలి భావము నీవు చావుమనియే. కాని యచట నది ధ్వనించుచున్నది. ఇచట సువ్యక్తము చేయబడినది. అయినను నిది మూలభావమునకు విధేయమగు ఆంధ్రీకరణము.

కట్టా వరదరాజు రామాయణమున -

ఓరినిషాద! నీమొద లుర్విమీద
నేరదు కొన్నాళ్లు నిలిచి వర్తిలగ
నేమి కార్యంబుగా నేసితిక్రిడి
నేమరి యున్నట్టి యీ పక్షిఁబడగ
గొంచక నామ్రోల గొంచదొర్లించి
కింపైరివి విలోకించ నోరుతువె?

ఇదియు మూలభావము నతిక్రమించియే సాగినది. నాగ్రమోల, వెంచపైతివి మున్నగు అభిప్రాయములకు మూలములేదు.

రఘునాథరామాయణము

అక్కటః నిషాదః రతిచే
మిక్కిలిఁదమి నెనయుక్రౌంచమిథునములో నీ
వాక్కిటఁజడవైచితి నీ
కెక్కడ నిలుకడ ఘటిల్ల దిక నెన్నటికిన్.

సంస్కృతక్రియాపదములకు సరియగు నర్థమొసగు తెనుగు క్రియాపదములతో జేయబడిన ఆంధ్రీకరణమిది.మూలభావము ముచ్చటగ చెప్పబడినది.

ఈ పేర్కొనబడినవానిలో దేనియందును రెండవ అర్థము ఆంధ్రీకరణము నకు రాలేదు

శ్రీమానిరికొలను సుబ్బారావుగారు యాత్రము రెండర్థములు ఆంధ్రీకరణమున చూపిరి.

తే. తెలియుమా నిషాదుండ ప్రతిష్ఠ నీక
 ప్రాప్తమయ్యెడు శాశ్వతహాయనముల
 గ్రౌంచమిథునంబుసందు నొక్కండునీవు
 కామమోహితముం జంపుకారణమున.

'సమాక్షరైశ్చతుర్భిర్యః పాదైర్గీతోమహర్షిణా' అనిచెప్పబడుటచే వీరు ప్రతిపాదము పదమూడు అక్షరములుండునట్లు రచించిరి. సామాన్యార్థమున :

'తెలియుమా—నిషాదుండ—ప్రతిష్ఠ—నీకున్—అప్రాప్తంబగునని' ఒకఅర్థము. ఇదినిషాదపరమైనది.

తెలియు - తెలిసికొనుము
మానిషాదుండ - శ్రీనివాసుడ

ప్రతిష్ఠ – కీర్తి
నీక – నీకు

ప్రాప్తంబగు – లభించును – అను భగవత్పరమయిన అర్థము

మానిషాదఁంద అనుటలో శ్రీనివాసుడనియు, ప్రతిష్ఠ, నీక + ప్రాప్తంబగు అనుటలో – నీకే ప్రాప్తించును అనియు భగవత్పరమగు అర్థము వచ్చినది.

సంస్కృతశ్లోకములోని రెండు అర్థములు తెనుగున శ్రీవావిలికొలను సుబ్బారావుగారి అనువాదములోనికే వచ్చినవి.

2. అహంవేద్మిమహాత్మానం రామం సత్యపరాక్రమం
వసిష్ఠోపిమహాతేజాయే చేమేతపసిస్థితా ॥ | బాల – 10-14 |

విశ్వామిత్రుడు యాగరక్షణార్థమై శ్రీరాముని కోరుచు దశరథునితో పలికిన పలుకులివి. రాముడు బాలుండని దుఃఖించుచున్న దశరథునకు రాముని పరాక్రమము మేమెరుగుదుమని చెప్పుచున్నాడు.

'ఈ రాముడు అధికంబగు ధైర్యముగలవాడనియు ఎచ్చటనైనను ప్రతిహతము కాఁగూడని పరాక్రమము గలవాడనియు నేనెఱుఁగుదును. మహా ప్రభావుడగు వశిష్ఠుడు నెఱుగును, మఱియు తపస్సుచేయు సీమునులందఱు నెఱుగుదురు.

రంగనాథరామాయణమున—

'ఇతనిమహత్త్వ మేనెఱుగుదుబ్రహ్మ
సుతుడైన యీ వసిష్ఠుండును నెఱుగు'

అని పెక్కావమును కాంతవరకే అంఘ్రికరించెను. 'రామం సత్యపరాక్రమం' తెనిగింపబడలేదు.

**భాస్కరరామాయణమున-**

చ. అలతిగఁ గాఁడ కీతనిమహత్త్వమెఱుంగు వసిష్ఠుఁ డీ మహా
బలుడు మదీయయాగపరిపాలనదక్షుఁడు దుష్టరాక్షసా
వళి యెడ నిర్భయుండు మది సందకు నీ సుతు ప్రఁజపుత్త్రమై
యలవడ గాచి తెచ్చెద సమగ్రతరంబగు మేలు నిచ్చెదన్.

/ బాల-187 /

'రామంసత్యపరాక్రమం' అను దానికి వ్యాఖ్యాప్రాయమగు ఆంధ్రీకరణము. మూలభావము వికసించిన రీతిలో సాగిన విరచనము.

**కట్టా వరదరాజు :-**

'ఏనెఱుంగుదు నిది యివ్వసిష్ఠాదు
లైన పెద్దల కవివ్యక్త మద్దెరగు'

మూలవిధేయమగు ఆంధ్రీకరణము -

గోపీనాథరామాయణమున :-

'రామభద్రుడు సత్యవిక్రముడు లోక
హితుడు మహాత్ముడని మది నే నెఱుగుదు
నీవసిష్ఠమహాముని నెఱుగు మతియు
నితరతాపసు లెఱుగుదు రతనిమహిమ' / గోపీ-469 /

మూలభావము, పదజాలము, ఆంధ్రీకరణమున నత్యంతమనోహరముగ కలిసి వచ్చినవి. ఇదియే చక్కని ఆంధ్రీకరణము.

3. ఊనషోడశవర్షోమే రామోరాజీవలోచనః
నయుద్ధయోగ్యతా మస్యపశ్యామి సహరాక్షసైః॥ / బాల 20-2 /

విశ్వామిత్రుడు యాగరక్షణార్థమై రాముని కోరు నాటికి రాముని స్వరూపమును దశరథుడు వర్ణించినప్పటి శ్లోకము. పదారేండ్లకు తక్కువ వయస్సుగల రాముడు యుద్ధనీతి నెఱుగనట్టివాడు, రాజీవలోచనుడు. రాక్షసులతో యుద్ధమెట్లు

చేయగలవాడని దశరథుని ఆవేదనము. రాముని బాల్యమును వివరించి యుద్ధము చేయనోపడని నివరించుచున్నాడు దశరథుడు. ఈ శ్లోకము ఆంధ్రకవులందరును మనోహరముగ ఆంధ్రీకరించిరి.

రంగనాథ రామాయణమున-

'రాముడు బాలుండు రాముండుసిసువు
రాముడెఱుంగడు రణకళాకేళి
పదియునైదేండ్ల ప్రాయంబువాడు
కదిలెడి చిప్పకూకటిగలవాడు.'

'ఊనషోడశవర్షమ్' పదియునైదేండ్లప్రాయముగా మారినది. రాముండు నిసువు అనుటలో తెలుగుపలుకుబడి అర్థగాంభీర్యమును తెచ్చిపెట్టినది.

భాస్కర రామాయణమున-

క. బాలుఁ డకృతాస్త్రు డబలుం
డాలంబుల తెఱగులెఱుగ డసులజయింపం
జాలునె నిశాట వికటా
భీలాకారములు చూచి బెగ్గిలకున్నె। / బాల - 129 /

క. పదియేనేడుల బాలుని
సదమలగుణు కాకపక్షసంయుతు నిట్లే
సదయతఁ బుత్తేజాలను;
సదయుడవగు రాముపలన సంయమివర్యా। / బాల - 133 /

మూలభావమును మఱింతగా పెంచి వ్రాసినారు భాస్కర రామాయణమున. 'నిశాటవికటాభీలాకారములు చూచి బెగ్గిలకున్నె' అని ప్రశ్నించినాడు దశరథుడు. ఆ భీకరాకారములు ఈ పదియేనేడుల బాలుడు, కాకపక్షధరుడు భరింపలేడని భావము. కట్లా వరదరాజు మూలవిధేయమున మూడు మాటలలో ఆంధ్రీకరించిరి

'ఏమిపల్కెదు? పది-యేనేండ్లవాడు
రామచంద్రుండు—సారసవిలోచనుడు
యేజాడ పంపుదు—యే జూచిచూచి
రాజధర్మములనేరడు. పోరానర్ప

గోపీనాథము వెంకటకవి మూలభావముతోపాటు మూలమునందలి పదములను కూడ తెనుగునకు తెచ్చెను. అది అతనిపద్ధతి, అది శ్లోకగాంభీర్యమును నిలబెట్టుచున్నదనవచ్చును.

అనఘ రాజీవలోచనుండైన రాముఁ
డూనషోడశవర్షుండు వీని కాజి
ననుచుల నెదిర్చిపోరాడునట్టి భూరి
కర్కశంబైన భుజశక్తిగాన మిపుడ. [గోపి —

రమణీయార్థసంభరితములగు రాజీవలోచన, ఊనషోడశవ
సమాసములు అట్లే ప్రయోగించి సంస్కృతరూపమును నిలిపినాడు

ఈ శ్లోకమునందలిభావమును మొల్ల చిన్నమాటలో వివరించి చూపినది.

'రామునకు దనుజులతో సంగ్రామము సేయంగగలడె కందుగదా!'
'కందుగదా!' అనగలిగినది తెనుగుతల్లియే.

4. కౌసల్యా సుప్రజారామ పూర్వాసంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికం॥ బాల 23–2.

యాగరక్షణార్థము శ్రీరాముని తోడ్కొని వెడలుచు మార్గమధ్యమున నిద్రించుచున్నరాముని విశ్వామిత్రుడు మేల్కొలుపు శ్లోకమిది. ఈశ్లోకము నే లోకమున వెంకటేశ్వరసుప్రభాతమున ప్రతిదినము వినబడుచున్నది వాల్మీ శ్రీరాముని మేల్కొలుపుచు పాడిన శ్లోకము వెంకటేశ్వరసుప్రభాతము రచయిత ప్రతివాదిభయంకర అణ్ణాన్గాచార్యులు తనరచనకు మొదట చేర్చికొనెను.

ఈశ్లోకమునకు రంగనాథరామాయణకర్త

'అరుణోదయంబయ్యె ననఘాత్ములార
నిరుపమ పూర్వాహ్ణనిత్యకృత్యములు
సలుపు నేమంబులు వరుస గావింప
వలయుట మేల్కాంచవలయు మీ రనిన.

కౌసల్యాసుప్రజారామ! అనుటలో శ్లోకమునందలి యందమంతయు గలదు. ఆభాగమును బుద్ధారెడ్డి ఆంధ్రీకరింపలేదు.

కట్టా వరదరాజు మేలుకొలుపుల బాణిలో సుదీర్ఘమగు మేల్కొలుపులను రామునకు తనివిదీర పాడినాడు. ప్రారంభము మాత్ర మీశ్లోకమున కాంధ్రీకరణము.

'........... కోసలేంద్ర
కన్యకాగర్భముక్తాఫలరాగ
దన్మయతను ప్రభాతంబయ్యె నిపుడు
లావితో సురలు బృందారకాస్యముల
తోవికసిల్లె నిద్దుర మేలుకొనుము!'

'కౌసల్యా సుప్రజా! అను సంబోధనము – కోసలేంద్రకన్యకాగర్భముక్తాఫల! అని వరదరాజు మార్పుజేసినాడు.

గోపీనాథరామాయణమున యథాతథముగా గలదు.

కౌసల్యాసుత రాఘవ
భాసురముగ బూర్వసంధ్య పరగెడు నిక సు
శ్లాఘముగ నిద్రలెమ్ము సు
రనఘా దైవాహ్నికంబు దీర్చుము ప్రీతిన్

5. ఇయంసీతామమసుతా సహధర్మచరీ తవ
 ప్రతీచ్ఛచైనాం భద్రంతేపాణిం గృహ్ణీష్వపాణినా॥ శ్లో॥ బాల 73–26.

నాపుత్రిక సీత యిదిగో, ఈమె నీకు సహధర్మచారిణి కాగలదు. ఈమెను ప్రతిగ్రహింపుము నీకు మంగళమగుగాక, నీహస్తమున నీమె హస్తమును గ్రహింపుము.

సీతాకల్యాణసమయమున కన్యాదానము చేయుచు జనకు డనిన మాటలివి.

రంగనాథరామాయణమున –

శ్రీరామ నాపుత్రి సీత సద్ధర్మ
చారిణి గొనుమగ్నిసాక్షిగా' ననుచు.

అని ఆంధ్రీకరింపబడెను. సహధర్మచారిణి వేరు సద్ధర్మచారిణి వేరు.

కట్టా వరదరాజు ఆంధ్రీకరణమున –
'అనఘ! యీకన్య నాయాత్మజ సీత
జనవిచ్చి సహధర్మచారిణిగాగ
నంగీకరింపు మీవని, రాముచేత'

భావానువాదమిది.

గోపీనాథరామాయణమున –

నాతనూజాలత సాధ్వి యీసీత నీకు
ధర్మసహచరియై సంతతంబు ఛాయ
గతి ననుగతయై యుండు నాకన్యకరము
కరమున బ్రీతిగ్రహింపుము గలుగుశుభము. గోపీ. 1285.

వెంకటకవి భావానువాదముతోపాటు మూలములోని పదములను కూడా కొన్నిటిని తెచ్చెను.

6. రామం దశరథం విద్ధి మాంవిద్ధిజనకాత్మజం
అయోధ్యా మటవీం విద్ధి గచ్ఛతాతయథాసుఖం /40-6 అయోధ్య.

ఈశ్లోకము అరణ్య వాసమున కేగుచున్న లక్ష్మణునితో సుమిత్ర చెప్పినది వ్యాఖ్యాతలు ఈశ్లోకమునకు పంద్రెండర్థములను చెప్పుచున్నారు. అందుకొన్ని వేదాంతపరమైనవి. ఒకటి రాముడు అవతారపురుషుడని తెలియజేయునది. కథా పరముగ ఈ శ్లోకమునకు అర్థము-

'రాముని దశరథునిగా నెఱుంగుము - అనగా తండ్రిగా భావింపుము. సీతను నన్నని తెలిసికొనుము. తల్లిగా భావింపుము. అడవిని అయోధ్యగా నెఱుంగుము. యోగము లన భవించుటకు స్థానమని యెఱుంగుము.

2. అవతారపరము - 'రామం దశరథంవిద్ధి' రాముని విష్ణువుగా నెఱుంగుము. దశరథ - దశతీతిదశః - మత్స్యాదులను పొడుచుకు తినునట్టిపక్షి గరుత్మంతుడని భావము. సహరథీయస్యసహ - దశరథ గరుడధ్వజః విష్ణురితియావత్.

జనకాత్మజంమాంవిద్ధి - సీతను (మా-లక్ష్మి) లక్ష్మిగానెఱుంగుము.
అటవీం అయోధ్యాంవిద్ధి - అడవిని వైకుంఠనగరముగా నెఱుగ
యోధయితుంశక్యాయోధ్య, నయోధ్య -అయోధ్య.
దేవానాంపురిః అయోధ్యా - అని వేదవచనము.

రాముడు విష్ణువనియు, సీత లక్ష్మిదేవియనియు, అడవి వైకుంఠపురమనియు నెఱుంగుమనిభావము.

3. భావికథాసూచనము, స్వారస్యముగల అర్థము
రాముడు దశరథునివలె స్త్రీపరవశుడని గ్రహింపుము. అనగా మాయ లేదివిషయమున సీతమాటను మన్నించునని భావము.

సీతను నావలె అడవికి పొమ్మని చెప్పుదానినిగా గ్రహించుము. నేడు నేను లక్ష్మణునికి పొమ్మని పలికినటులే, సీతనిన్ను అడవికి పొమ్మనును. (సౌలక్ష్మణా! అనుమాతీదుని అనుభవించినప్పుడు లక్ష్మణుని పొమ్మనును)

అటవీం అయోధ్యాం విద్ధి — అయోధ్యలో నున్నట్లే అడవిలోకూడ జాగ రూకుండవై మెలంగుము. భావికథార్థసూచన మిందు రమ్యముగ గలదు.

ఆంధ్రీకరణములు :-

రంగనాథరామాయణమున —

'రాముని దశరథురాజుగా జూడు,
భూమిజ నన్నుఁగా బుద్ధిఁజింతింపు,
మడవి నయోధ్యగా నాత్మలో దలపు,
కడుభక్తియుక్తి రాఘవుఁగొల్చియుండు,

ఇందు ప్రధానప్రస్తుతార్థము వచ్చినది. భావికథార్థసూచనను చెప్పవచ్చును.

భాస్కరరామాయణమునను నట్లేగలదు.

క. మనమున రామునిదశరథ
జననాయకుఁగాఁ దలంపు జనకతనూజన్
ననుగాఁదలపుము కానన
మునయోధ్యగ దలఁపు మేగు ముదమున దండ్రి. [భాస్క.22]

'మా' శబ్దములేనిదే లక్ష్మీదేవియను నర్థము రాదు. అదిరానిచో అవతారపరమగు నర్థము స్ఫురింపదు. భావికథార్థసూచనగలదు.

కట్టా వరదరాజు ఈమూడు అర్థములు వచ్చునట్లు ఆంధ్రీకరించెను.

'రామచంద్రుని దశరథుగా నెఱుంగు
మా మామగా నెన్ను మాఁ జనకజను
అడివి యయోధ్యగా సరయుము వలయు
నెదకేగి సుఖివిగా వేతండ్రి! నీవు

'మామామగా' అనుటలో లక్ష్మీదేవిగా అనియు, 'మా' అనుటలో క్షత్రియ సంప్రదాయము కలసివచ్చినవి. క్షత్రియులు 'నా' అనుటకు 'మా' అనియెద

ధనుటపద్ధతి వరధర్మజ పతిప్రియుడగుట కులమర్యాదను పొందుపరచి రెండ ర్థములను సాధించెను.

గోపినాథరామాయణకర్త మూడు పద్యములుగా ఆంధ్రీకరించెను.

తనయ శేఖర రాముని దశరథునిగ
గహ్వరీపుత్రికను నన్నుగాగ దండ
కాటవి నయోధ్యగా హృదయమున నెఱిగి
భూరి సుఖలీల నడవికె బోయిరమ్మ.

న. అనిపలికెమఱియును — పైపద్యమున సామాన్యార్థము.

2. రాజనందన దశరథు రామునిగను
నన్ను జనకాత్మజనుగాగ నయముతో న
యోధ్య నటవిగా దలచుచు యుక్తభంగి
నన్నతోఁగూడి చనుము ఘోరాటవులకు.

వ్యాఖ్యాతలు చెప్పిన అర్థములలో నిదియొకటి.

దశరథుని /రామునిగా/—మరణాసన్నునిగా, క్షీణించిన వానిగా తెలిసికో. మాంజనకాత్మజాంవిద్ధి – నన్ను తండ్రికి కూతురుగా నెఱుంగుము. జనకుని యింటిలో భర్తృవియోగినియగు తనయగా తెలసికొనుము. అని భావము

అయోధ్యాం . . . విద్ధి – అయోధ్యను అడవిలో నివాసముగ నెఱుగుము. అనగా రాముడులేని యయోధ్య అడవితో తుల్యము అని భావము,

ఈ అర్థమును వెంకటకవి ప్రత్యేకము పద్యముగ వ్రాసెను. మరొక పద్యమునుగూడ అతడు వ్రాసియుండెను. అది అవతారపరమయినది. మూలమున గల వివిధార్థములకు వివిధ పద్యములు వ్రాసినాడు వెంకటకవి.

దశరథకుమారరాము మాధవునిగాగ
జనకపుత్రిక క్షీరాబ్ధితనయగాగ
ఘోరిగహనంబు వైకుంఠపురముగాగ
నెఱిగి సుఖలీల వనమున కరుగు మీవు.

/గోపి.855, 56, 57/

ఇది అవతారపరమగు అర్థము.

శ్రీకావిలికాలను వారి ఆంధ్రీకరణమున కొన్ని యర్థములు వచ్చినవి.

తే.రాముడయెఱుంగుమీ దశరథుడునిజము
నను దలంపుమా జనకుని తనయ పుత్రి
యడవియ యయోధ్యయంచు నీవాత్మ జూడు
పోయిరమ్ము యథాసుఖముగనుదండ్రి॥

'మా, జనకుని తనయ' అను ప్రయోగముల వలన కొన్ని చెప్పుకొనవచ్చును.

7.సూర్యస్యాపి భవేత్సూర్యో హ్యగ్నే
ర్యశ్శ్రియశ్చ భవేదగ్ర్యా కీర్తిః కీర్త్యాః క్షమా క్షమా॥

/అయోధ్య 44-15/

అరణ్యవాసమున కేగుచున్న రామునిగూర్చి విలపించుచున్న కౌసల్యతో సుమిత్ర పలికిన పలుకులివి. రాముడన నెవడు. సూర్యునికె సూర్యుడు, అగ్నికి అగ్ని ...... అనుచు ధైర్యము చెప్పిన శ్లోకమిది. శ్రీరాముని గూర్చియే కాదు సుమిత్రకు సర్వవిషయములును ఆమూలచూడముగ తెలియును. వాల్మీకి చిత్రణమును ఆమె ప్రత్యేకత అట్టిది.

రంగనాథ, భాస్కర రామాయణములలో దీనిని ఆంధ్రీకరణము లేదు.

కట్టా వరదరాజు—

"ఇనునికి నినుడు వహ్నికి వహ్ని భాను
తనయునకు భానుతనయుండు క్షమకు
క్షమ కీర్తికిని కీర్తి శాశ్వతదైవ
తములకు దాదైవతము శ్రీకి శ్రీయు
నైన సీతనయుడి .................,

అని ఆంధ్రీకరించెను. మూలభావము వచ్చినదిగాని ఆస్ఫూర్తి తెనుగుపదములలో రాలేదు.

గోపీనాథరామాయణమున —

చ. ఇనున కినుండు నీశ్వరున కీశ్వరు డగ్నికి నగ్ని కీర్తికి
న్ఘనమగుకీర్తి గహ్వరికి గహ్వరి లక్ష్మికి లక్ష్మి పెద్దవే
ల్పున కిలువేల్పు భూతములలో ఘనభూతము నీకు మామద
య్యినకుల నేతకున్ విమతులెవ్వరు రాష్ట్రమునం బురంబునన్
/గోపి. 93౮/

మూలభావము, స్ఫూర్తియు నిందు నొకదానితో నొకటికలిసి తెనుగునకు వచ్చినవి.

8. 'అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే సలక్ష్మణామ్
నతు ప్రతిజ్ఞాం సంశ్రుత్య బ్రాహ్మణేభ్యో విశేషతః
/అరణ్య. 10/

అరణ్యమున మునులకు రాక్షసుల సంహరింతునని మాటయిచ్చిన రామునితో సీతాదేవి మునివృత్తిని అరణ్యవాసమునకై వచ్చి నేడిట్లు అకారణముగ రాక్షసుల సంహరింతుననట ధర్మమా! యని యడిగినది. ఆసందర్భమున రాము డిట్లు సమాధానము నిచ్చెను.

'సీతాదేవీ! నేను నాప్రాణముగాని, నిన్నుగాని, లక్ష్మణునిగాని విడుతును. ఎవ్వనికేని ప్రతిజ్ఞచేసి యాప్రతిజ్ఞను మాత్రమువిడువను. అందును విశేషించి బ్రాహ్మణులకు గావించిన ప్రతిజ్ఞను ఎంత మాత్రము విడువను.'

రంగనాథరామాయణమున

'అమ్మహామునులతో నాడిన పతిన
నెమ్మయి గావింతు; నిదియ నిశ్చయము;
విడుతు బ్రాణము నైన విడుతు నిన్నైన;
విడుతు, దమ్ముని నైన; విడువనే బ్రతిన'

లోకముకొఱకు తమ్ముని, భార్యను కూడ విడువ గలతలపు రామునకు తొలుత నుండియు గలదు. ఈబీజమే ఉత్తరకాండమున సీతాపరిత్యాగమునాటికి బలమగు వృక్షమై నిలచినది.

మూలభావమునకు చక్కని ఆంధ్రీకరణము.
భాస్కర రామాయణమున దీనికి ఆంధ్రీకరణములేదు.

కట్టా వరదరాజు –

'..... ....నేనాడిన మాట
పూనినిల్పక రిత్తపోదెండునైన
నటమీద ద్విజులతో నాడినమాట
యెటులైన జెల్లింప కేల మానుదును?
తనయైన నీసుమిత్రాపుత్రునైన
నిన్నునైన వర్జింతు నిలుపుదుమాట'

'అటమీద ద్విజులతోనాడిన మాట' –'బ్రాహ్మణేభ్యో విశేషతః' అనుదానికి సరియైన తెనుగు. రంగనాథరామాయణకర్త దానిని వదలివేసెను. వరదరాజు తెలుగు పలుకుబడితో నాంధ్రీకరించెను. కాని 'విడుతుననిన' బుద్ధారెడ్డి మాటలోని సూ ్తి. వర్జింతుననుటకో రాలేదు.

10\. కృతాభిషేకస్సరరాజరామ
స్సీతాద్వితీయస్సహలక్ష్మణేన
కృతాభిషేకోగిరిరాజపుత్ర్యా
రుద్రస్యనన్దీభగవానివేశః అరణ్య 10—13.

'సీతాలక్ష్మణులతో కృతాభిషేకుడయిన రాముడు పార్వతీదేవితోడను, నందితోడను కలిసి అభిషేకము చేసిన రుద్రుని వలెనుండెను '

రంగనాథ, భాస్కర రామాయణములలోనిది లేదు.

శ్రీరాముని శివునితో వాల్మీకి పెక్కుతావుల పోల్చియుండెను.

కాని రామాయణమును వైష్ణవమతపరముగ వ్యాఖ్యానించినవారు దీనిని మరొకవిధముగ అనువదించిరి.

గోపీనాథరామాయణమున—
'పార్వతీ విష్ణుసహితంబుగా కృతాభిషేకుండయిన
భగవంతుడగు రుద్రుని చందంబున సందంబుగను
|గోపీ వ.270|

విష్ణుసహితంబుగ అనిమార్చినాడు వెంకటకవి.

కట్టా వరదరాజు మాత్రము యథామూలకముగ నాంధ్రీకరించెను.

'గోదావరీనదీ కూలంబుజేరి
స్వాదుజలంబుల స్నానంబుజేసి
నిత్యకర్మంబు లన్నియుచేసి పరమ
సత్యవ్రతాచార సంపన్నుడైన
రాముడు నందిపార్వతులతోగూడ
నామేరుకోదండుడన బెంపుగాంచి'

(4)

11. రకారాదీని నామాని రామ త్రస్తస్య రావణ
 రత్నాని చ రథా శ్చైవ త్రాసం సంజనయన్తి మే |అరణ్య. 39-17|

మారీచుడు రాముడనిన, 'ర' కారాది పదములనిన తనకు భయమని తెల్పు సందర్భములోనిదీశ్లోకము

'రావణా! నాకు రాముని వలన భయం కలిగినది. రకారాదినామములు గలరత్నములు, రథములు మొదలగు పేర్లుగూడ మహాభయమును గలిగించుచున్నవి.'

రామునియెడల తనకుగలభయమును మారీచుడిట్లు చమత్కారముగ వివరించినాడు.

రంగనాథరామాయణమున —
'అంతనుండియు రాము నతులవిక్రమము
జింతించి నాలోన చేవవోవిడిచి
రవమన్న రథమన్న రమణీయమన్న
రవియన్న రతియన్న రత్నంబులన్న
మఱియు రేఫాదినామము లెవ్వివిన్న
దఱుచైన భీతినాతనిగ నెన్నుచును
ఈవిధి తపసినై యిందున్నవాడ'

మూలభావము మరింతవికసించిన రీతిని రంగనాథరామాయణమున వివరింపబడినది. రత్నములకు, రథమునకుతోడు - రవి, రమణీయము, రతి, రవము చేర్పబడినవి.

భాస్కరరామాయణమున —
క. రణరథములు రేఫాదిక
 ఫణితి ప్రారంభణముల బరవ్యాదయభిదా
 చణమగు రామాఖ్యోద్బా
 రణమో, యని బెగడుపుట్టు రావణ నాకున్
 |అరణ్య. ద్వితీ. 10.|

రకారాదినామముల ఉచ్చారణమువినిన 'రామశబ్దోచ్చారణమని బెదుగ పుట్టు' నని మారీచుని వచనము. 'బెగడుపుట్టుట తెలుగు పలుకుబడి. మూల భావము ఈఒక్కమాటలో పూర్తిగ తెనుగునకు వచ్చినది

కట్టావరదరాజు –

'నాకు రకారాదినామముల్ భీతి
జేకూర్చెరాముని చేజిక్కినట్లు
రమ్మనకుము నన్ను రథముపైనెక్కి
పొమ్మనకుము రత్నపుమృగంబ వగుచు
బిలువుమంచనకుమువిను రావణాఖ్య
బిలిచిన బలుకక ప్రేమ దశాస్య
నామధేయముబూని నాచెంత మెలగు
మేమఱియును రాము నిక దలంపకుము.'

రకారాదినామములనిన భయమనిన మారీచునకు రావణుడనిన భయములేదా యను సందేహము గలుగును. ఆసందేహమును వరదరాజు వివరించి దానికొక పరిష్కారమును గూడచూపెను.

'రమ్మనకునన్ను రథముపైనెక్కి, పొమ్మనుకునన్ను రత్నమృగంబవై' యనుట సందర్భోచితముగ నున్నది. మూలమున రథమనిన రత్నమనిన భయమని యుండ నిట నవి సమయానుకూలముగ ప్రయోగించి చూపినాడు వరదరాజు. ఇక రావణనామము. తనచెంత రావణుని 'దశాస్య' నామముతో మెలగుమని మారీచుడు ప్రత్యేకము చేసినాడు. రకారాదియగు రావణనామమనిన తనకు భయమని వివరించినాడు. అభిప్రాయంబు పోషించియు' అనురీతి ఆంధ్రీకరణమిది. వరదరాజు ఆంధ్రీకరణము రాజమార్గమున నడచినది.

గోపీనాథరామాయణమున –

'రామ! ప్రస్తుండనైన నాకు రత్నరచితకంబళులైన దివ్యాంబరములు చెవికి సోకిన సభికభయంబునం గళవళించుచుంటిని. పదియేల భవత్సంప్రాప్తిన భవన్నామంబును వినుట కధికభయంబగుచున్నది, / పు. 676 /

'భవన్నామంబును వినుట కధిక భయంబగుచున్నది' మూలానుసారము భావము.

12. అనార్యాకరుణారమ్భ! నృశంస! కులపాంసన!
అహంతవప్రియంమన్యేరామస్య వ్యసనంమహత్.
/ అరణ్య – 45–21 /

సీతాదేవి, లక్ష్మణుడు రాముని ఆర్తనాదము వినియు రక్షింపవెడలలేదని నిందించిన ఘట్టములోని శ్లోకము.

'చేయరానిపని చేయగోరినవాడవు నిర్దయుడవు కులం చెరుప పుట్టిన వాడవునగు లక్ష్మణుడా! రామునకు మహావిపత్తు గలుగుటంతయు నీకు సంతోషంబని నాకు దోచుచున్నది' అనిభావము.

సీతాదేవి పలుకుల తీవ్రత కీశ్లోకము పరమనిదర్శనము.
రంగనాథరామాయణమున దీనికి యథాతథమగు అనువాదములేదు.
భాస్కరరామయణమున ఈభావము వేఱొకరీతిలో వివరింపబడినది.

చ. అనఘుడవంచు నెన్నొనక దురాత్ముడు రాజ్యవిభూతియుల్ల డ
కొనియటు సేసె, నీవు గడుగ్రూరత రామునిచావు వేదితే
మనగలవె? దింకనిన్ను; గుటిలాత్మక, నా కనికాచినాడవే
నిను గయికొందునే? నిలువు నీయయి కూలుదుగాక; దుర్మతీ.

/అరణ్య .ద్వి. 60 ./

మూలమునందలి రెండు మూడు శ్లోకముల భావమును గుదిగుచ్చి యీ పద్యము వ్రాయబడినది. మూలభావము మాత్రము గ్రహింపబడినది.

కట్టా వరదరా: –

'కులపాంసనుండవు క్రూరచిత్తుడవు
కలుషమానసుడవు కామాంధమతివి
రామునికిని హాని రాబ్రిమోదించు
తామసాత్ముడవీవు దాయాదివగుట.

యథామూలమగు అనువాదమిది

గోపీనాథరామాయణమున

తే.గ. గతి నీయట్టి పరిచ్ఛన్నపాప లతి నృ
శంసు లెవ్వారు గల రట్టి శఠులయందు

యనియాంధ్రీకరింపబడినది.

మూలశ్లోకమునందలి భాషణతీవ్రత తెనుగునకు రాలేదు.

12. హంసకారణ్డవాకీర్ణాం వన్దే గోదావరీం నదీమ్
క్షిప్రం రామాయ శంస త్వం సీతాం హరతి రావణః ॥

/ అరణ్య. 49–32 /

'మధురముగా కూయు హంససారసపక్షులతో నొప్పుచున్న గోదావరి నదీ! నీకు నమస్కరించెదను. నీవు, రావణుడు సీతను అపహరించుకొని పోవుచున్నాడని శీఘ్రముగ రామునకు చెప్పుము'

సీతకు గోదావరియనిన ప్రీతియధికము. రాముడీవిషయమును బహుధా తలంచును. అట్టి గోదావరి నామె నేడు తనవిషయమును రామునకెఱింగింప వేడుచున్నది.

రంగనాథరామాయణమున –

'నిండినభక్తితో నిన్నాశ్రయించి
యుండుదు ననుగాన నుచిత మీవేళ
దగిరి నీవైన గోదావరీదేవి!
జగదీశ్వరుని తోడ జనితెల్పవమ్మ!

సీత యిట గోదావరికి భక్తితో నమస్కరించుటే కాదు. నిండినభక్తితో నిన్నాశ్రయించి యుంటిని గదా! నావిషయము జగదీశ్వరునితో వెళ్లి చెప్పుమనినది. అడిగిన చెప్పుటకాదు. వెళ్లిచెప్పవలయునని సీతకోరిక. ఆంధ్రీకరణమే మూలము కంటె ముచ్చటగ నున్నది.

భాస్కరరామాయణమున సీతావచన గోదావరీ ప్రశంసలేదు. వాల్మీకి గోదావరి తోడి సీతకుగల సంబంధమును వివరించియున్న ఘట్టమిది. ఆంధ్రీకరణమున గోదావరీయేరాలేదు.

కట్టా వరదరాజు –

'అమ్మగోదావరీ! యకట నీవైన
నమ్మించి మారామునకు దెల్పవమ్మ'

అని ఆంధ్రీకరించెను. గోదావరిని అమ్మా! అని సంబోధించిబిడ్డగా తలంపుమనినది. 'నమ్మించి చెప్పవలసిన విషయమేమో వరదరాజు వివరించియుండలేదు.

గోపీనాథరామాయణమున

క. నిరుపమ తరంగమాలా
పరికలితమరాళచక్రబకసాదనవి
స్ఫురిత వరగౌతమీనది
నరనాథునితోడ చెప్పు నాతెఱగెల్లన్.

/ గోపి. 868 /

యథామూలకమగు ఆంధ్రీకరణము.

14. రావణస్యాసతద్రూపం కర్మాణిచ దురాత్మనః
ధ్యాత్వాభయాత్తు వైదేహీం సానదీన శశంస తామ్. |అరణ్య. 61-|

గోదావరియెడల సీతకుగల మక్కువనెరిగిన రాముడు గోదావరినే ప్రశ్నించినాడు. సీతజాడ తెలుపుమని వేడినాడు. గోదావరియు చెప్పదలచియుండికాని రావణుని రూపము, చేష్టలు, అతనిదుష్ట స్వభావము తలంచి చెప్పజాలక పోయినది.

రంగనాథ, భాస్కర రామాయణములందీని ఆంధ్రీకరణము గానరాదు.

వాల్మీకి గోదావరితో సీతారాములకుగల సంబంధము గాఢమైనదని వర్ణించెను. తద్భావము గ్రహించి భవభూతి తననాటకమున దానిని పెంపొందింపకొనెను. కాని రంగనాథభాస్కర రామాయణ కర్తలు తద్విషయమును గుర్తించి దానికొక ప్రత్యేకత నిచ్చినట్లు లేదు.

కట్టా వరదరాజు -

........... సీతయున్నట్టి చోటు
తెలుపవే యన వాఁదేవతానదియును
తెలిపెదమనిపూని దిగులుఁ జెంది
రావణభయము కారణముగా వార
లీవిధంబనకున్న .. ........,

తెలిపెదమని పూని రావణుని వలనభయము కారణముగ చెప్పలేక పోయిన వని యతఁడు మూలమునను వర్ణించెను. 'రావణభయము' అనుభయమునకు రావణ విశేషణముగాఁగూడ గ్రహింపవచ్చును.

గోపీనాథ రామాయణమున

చ. అడిగినయట్లు భూతదయమయ్యును పోయినచొప్పెఱింగియుం
గిరిపతి చెప్పదయ్యె నటుగౌతమియుం గలుషాత్ముఁడాదశా
స్యుఁడనుఁడివెట్టునో యన భయోద్ధతితో వివరింపదయ్యెనా
పట్టుగశ చెప్పమాయని సముద్ధతిభూతము లెంచఁజెప్పినన్.
|అరణ్య. 134.|

ఘాతములు చెప్పమనినను, రావణుడు సుడివెట్టునోయను భయమున, గౌతమిచెప్పలేదట. పంచభూతములకు కూడ, రావణుడనిన సంతభయ మన్నమాట.

15. కులీనస్సత్త్వసంపన్న స్తేజస్వీ చరితవ్రతః
పరాఙ్ముఖ వధం కృత్వాకోను ప్రాప్తస్త్వయాగుణః
యదహం యుద్ధసంరబ్ధశ్శరేణోర సితాడిత
రామః కరుణవేదీచ ప్రజానాంచహితేరతః
సానుక్రోశో జితోత్సాహ సమయజ్ఞోదృఢవ్రతః
ఇతితే సర్వభూతాని కథయన్తియశోభువిః॥

[కిష్కింధ. 17—14]

వాల్మీకి రామాయణమున నేటివని ప్రశ్నగా నిలిచినది శ్రీరాముడు వాలిని కొట్టిన విషయము వాలి శ్రీరాముని ప్రశ్నించినతీరు పరమగంభీరమైనది. ఆప్రశ్నము లడిగించుటలో వాల్మీకిప్రతిభ వర్ణనాతీతమైనది. కాని ఆప్రశ్నకు రాముని సమాధానము ఆస్థాయినందుకొనలేక పోయినది.

వాలి రాముని ప్రశ్నించు శ్లోకములివి.

రంగనాథ రామాయణమున

"………ఓరామచంద్ర ।
ధారుణిలో నిన్ను ధర్మాత్ముడండ్రు
దమమును శమమును దయయు సత్యంబు
సమబుద్ధియును నీతి సౌ మనస్యంబు
మొదలైన సద్గుణంబుల రాశివగుచు
బొదలిన నీపెంపు పొల్లుగా చేసి
యెనసి సుగ్రీవునితో నేను బోరాడ
నను సేయనగునయ్య నడుసొచ్చి నీవు,

ధారుణిలో గల "పెంపును పొల్లుగా" చేసికొంటివని ప్రశ్నించినాడు. దమశమాది సద్గుణములరాశివనుచు ఎత్తిపొడుప బుద్ధారెడ్డి.

భాస్కరరామాయణకర్త ఒక్క మాటలో ఈ భావమంతయు వ్యక్తము చేసినాడు.

"నిను నతిధార్మికుడనుట నేరమిగాదె సుధీజనాళికిన్" రాముని యిప్పట్టున ధార్మికుడనుట సుధీజనుల నేరమనినాడు.

కట్టా వరదరాజు

'నీమతిపాటున యేనుండనేసి
యేమిలాభముగంటి ఏదియు బౌరుషమె?
పోరికి నేరాగ బోవలదనుచు
ధారనీతెలుగెల్ల దనకు తెల్పుటయు
గుణవంతుడవు ధార్మికుడవు ప్రాజ్ఞుడవు
బలవంతుడవు దయాపరుడవు సత్య
వాదివి సౌమ్యభావనుడవు శస్త్ర
వేదివి నీతికోవిదుడవు సర్వ
సముడవు నీతిమత్సరుడవు కీర్తి
రమణీయుడవు పరాక్రమభూషణుడవు
యని విన్నవాడనై..... ......'

యథామూలమగు అనువాదమిది. మూలశ్లోకములోని భావస్ఫూర్తి అనువాదమునకును వచ్చినది

గోపీనాథరామాయణమున -

క. అంచితధర్మం బరయక
కొంచక సంగరపరాఙ్ముఖుడ నగు నన్నున్
వంచించి యేమిగుణ మా
ర్జించుటకు వధించితివు పృథివీసుతా,

ను సమయజ్ఞుండు దృఢవ్రతుండును ప్రజాసంరక్షణోద్యోగి యు
త్తమవంశుండును ధర్మవేదియు దయాదాక్షిణ్యసత్యాన్వితుం
డు మదక్రోధవియుక్తుడున్ రఘుకులేంద్రుండంచు నీకీర్తిని
త్యంబు గీర్తించు సమస్తభూతనివహం బత్యంతయోగ్యంబుగన్.

మూలభావముతో పాటు పదజాలముకూడ అనువాదమునకు వచ్చినది

16 దుఃఖార్తారుదతీ సీతా వేపమానా తపస్వినీ
చిన్తయ న్తీవరారోహా పతిమేవపతివ్రతా
తృణమన్తరతః కృత్వా ప్రత్యువాచశుచిస్మితా ॥

|సుందర 21–2|

రావణునితో సంభాషించునెడ సీత తృణమును మధ్యగా వైచినది. అట్లేల గావించినదో, అట్లు వ్రాయుటలో వాల్మీకి అభిప్రాయమేమియో! అని పండిత లోకమున పెక్కు అభిప్రాయములు గలవు.

రంగనాథరామాయణమున —

'అర్గి గ్గదకంఠంబు తోడ బుడకద్రుంచి, యవశ్యముగ రాముచేత!
జెడుదు నీ వని చాలచెప్పిన రీతి
బడతుక తృణము చేపట్టియిట్లనియె,

నీ పిరికిగా చెడుదువని చేత తృణమును పట్టినట్లు గ్రంథకర్త వివరించుచున్నాడు.

భాస్కరరామాయణము —

"ఆకంపితాంగియు శోకతప్తచిత్తయునగుచు నద్దేవి కోపంబునఁ దృణఖండం బతని కడ్డంబుగా బట్టికొని పరాఙ్ముఖ యగుచు నిట్లనియె."

తృణఖండము అడ్డుపెట్టుటతోబాటు, పరాఙ్ముఖ కూడ అయినదిట సీత.

కట్టా వరదరాజు-

"అని కేల దృణమంది యాగ్రహాశోక
జనకమౌ బుద్ధిచే జనకజవల్కె"

యిం మూలకముగ నున్నది.

గోపీనాథరామాయణమున-

"సాక్షాత్సంభాషణం బనర్హంబని యొక్క తృణఖండంబు తనకడ్డంబుగాఁ బట్టుకొని మెల్లన రావణున కిట్లనియె"

సాక్షాత్సంభాషణము కారణము అని వెంకట కవి వివరించెను

17. దృష్టాసీతేతి విక్రాన్తస్సంక్షేపేణన్యవేదయత్
దృష్టాదేవీతి హనుమద్వదనాదమృతోపమం
ఆకర్ణ్యవచనం రామోహర్షమాపసలక్ష్మణః"

సీతను చూచితినను విషయమును హనుమంతుడు చెప్పినప్పుడెల్ల "దృష్టా" అను క్రియాపదముతోడనే చెప్పును, అందు వాల్మీకి ప్రతిభ యున్నదగినది. సీతను తొలుత చెప్పిన చూచితిననో, చూడలేదనియో సందేహము, అనుమానము గల్గును. కావున చూచితిననియే తొలుత చెప్పుటలో అర్థమున్నది.

రంగనాథ రామాయణమున-

"కంటి వైదేహి ప్రమదాశిరోమణి బరహ కల్యాణి" - అని వాల్మీకి హృదయము నెఱిగి అనువదించెను.

భాస్కర రామాయణమునను నట్లేయున్నది -

"కంటి సద్గుణాభిరాముండగు రాముదేవిం గల్యాణమేత సీత."

కట్టా వరద రాజు -

వైదేహిగంటి, వచ్చితిమఱిలి" - అని వైదేహితో మొదలుపెట్టి చెప్పెను.

గోపీనాథ రామాయణమున -

మ. చెలువొప్పంగన గొంటి సీతనని సంక్షేపంబుగా బల్కి-

"కంటిన్" అను క్రియతో చెప్పిన యందమిందు లేదు.

మొల్ల -

"కంటిన్ జానకి" అను యెత్తుగడతో ఈ భావమును చక్కగ చెప్పినది.

18. నసర్వే భ్రాతరస్తాత! భవన్తి భరతోపమా
మద్విధావా పితుః పుత్రాస్సుహృదోవా భవద్విధాః | యుద్ధ. 18-15 |

భరతుని వంటి తమ్ముడు, తనవంటి పుత్రుడు, సుగ్రీవునివంటి మిత్రులు లేరని "రాముడు చెప్పిన శ్లోకమిది.

రంగనాథ రామాయణమున – దీనికి ఆంధ్రీకరణము కానరాదు

భాస్కర రామాయణమునన – దీనికి సరియైన ఆంధ్రీకరణము లేదు.

కట్టా వరద రాజు –

"అనిపోయి సుగ్రీవ యవనిమెండైన
తనవంటి తనయులు తండ్రికిగలరు
వలసినచోట నీవంటి చుట్టములు
గలరెందు భరతుని గతి బుట్టినట్టి
తమ్ముడు వెదకిన ధరలేరుగాక!

సుగ్రీవునివంటి మిత్రులు, రామునివంటి పుత్రులు, భరతునివంటి తమ్ములు లేరను మూలశ్లోకభావమిందు మారిపోయినది "తనవంటి తనయులు, వలసినచో సుగ్రీవునివంటి చుట్టములు గలరట. కాని భరతునివంటి తమ్ములుండబోరని ఆంధ్రీకరణము.

భరతుని ఆధిక్యతను వెల్లడించు పద్ధతిలో నున్నది. మూలభావమునకు భిన్నముగ నున్నను పద్యభావము రమ్యముగనే యున్నది.

గోపీనాథ రామాయణమున

పితృదత్తంబయిన రాజ్యంబు కరగతంబగుచుండ దానిసంగీకరింపక జ్ఞాతిత్వ ప్రయుక్త దోషంబును బరిహరించెగావున భరతసమానులయిన భ్రాతలెవ్వరును లేరు. లక్ష్మణుండెంత చెప్పినను సంగీకరింపక జ్యేష్ఠత్వంబున రాజ్యార్హుండనయ్యును పితృవచనగౌరవంబున గనిష్ఠుండగు భరతునియందు రాజ్యభారంబుంచుటకు [illegible]

మిత్రునకు హానిలేకుండా సముచితప్రకారంబున నీతిబోధంబు గావించుట వలన నీయట్టి మిత్రులు లేరు.

366 - వచనము

అని సటీకగా ఆంధ్రీకరించినాడు వెంకటకవి.

19. చాపమానయసౌమిత్రేః శరాంశ్చాశీవిషోపమాన్
సాగరం శోషయిష్యామి పద్భ్యాం యాన్తు ప్లవఙ్గమాః

/ యుద్ధ. 21-22 /

తనకు ప్రసన్నుడు కాని సాగరునిపై కోపముతో రాముడు లక్ష్మణుని పిల్లిందిమ్మను శ్లోకమిది.

రంగనాథ రామాయణమున -

"వీనిగర్వము గంటివే? లక్ష్మణుండ
మే నంతవేడిన సింత(గైకొనక
పొడసూప కున్నాడు........."

అనుచు సాగినది. మూలములోని కోపతీవ్రత వ్యక్తము కాలేదు.

భాస్కర రామాయణమున -

శా. కంటే లక్ష్మణ సన్ను గైకొనక రంగత్తుంగభంగంబులొం
డొండొందాకుచు బైపయిన్ నెగయగా నుద్వేలమై వార్ధి మి
న్నంటం బొంగెడు సంతకంతకిటు లియ్యాటోపమించెంతునా
వంటం బుట్టిన దాణదాడబముచే వేవేగ విల్లీవనా!

/ యుద్ధ. 137. /

విల్లిమ్మనుమాట చివరికి వచ్చినను మూలభావము కొంత ఈ పద్యమున వచ్చినది. కంటే లక్ష్మణ ! అనునది తెలుగు పలుకుబడి పద్ధతి.

కట్టా పరద రాజు -

"ఇమ్ము బాణాసనమిలిమ్ము శరము
లిమ్మేలుచేయ(గాకిత(డునాయెదుట

పొగలేని మంటలం బెల్ల గ్రోల
నగచరులకు కాలనిద సేతుజలధి"

ఇచ్చ, ఇట్టలమ్మ – అనుచు ప్రయోగించి పదరాజు మూలభావమును స్ఫూర్తితో తెలుగునకు తెచ్చెను.

ఇదియే చక్కని ఆంధ్రీకరణమనవచ్చును.

గోపీనాథరామాయణమున —

సామమున నెంతవేడిన సాగరంబు
తనదురూపంబు చూపదు ధనువుదెమ్ము
శితశరంబుల దీని శోషింపజేసి
కపులు కాల్నడఁజనునట్లుగా నొనర్తు / 447–గోపీ /

యథామూలకమగు ఆంధ్రీకరణమిది.

20. దేశే దేశే కళత్రాణి దేశే దేశే చ బాంధవాః ।
తం తు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః ।

/ యుద్ధ. 102-12 /

లక్ష్మణుడు మూర్ఛిల్లగా రాముడు శోకించిన సందర్భమునందలి శ్లోకము. దేశ దేశములందు భార్యలు లభింపవచ్చును. బాంధవులు లభించవచ్చును కాని సహోదరుడు మాత్రము లభింపడు.

రంగనాథరామాయణమున :—

"కలరెందఱు బంధువులు గలరెందఱు సుతు
లిలనిట్టి సోదరు లెక్కడ గలరు
యత్నంబు సేసిన నవనిఁ బోలు
పత్ని నొందఁగ చోటఁబడయఁ జొప్పడును
నిట్టి సద్గుణశీలు డిట్టి దయాళు
డిట్టి మహాబలుం డెక నెందుఁ గలఁడు"

మూలభావము పూర్తిగ రాలేదు సోదరులుందరు అనుటలో గల అర్థము-సోదర లెక్కడ గలరు. అని ప్రశ్నించుటలో లేదు.

భాస్కర రామాయణమున -

క. ఎలనాగలు చుట్టంబులు
గలుగుదురెచ్చోట నయిన (గరపురదారం
బలప సహోదరు నెలమిం
గలుగగ నెచ్చోటబడయగా( దరముగునే.

/ భాస్క౦. 1౨98 /

భాస్కర రామాయణ కర్త మూలములోని భావమును విడపోకుండ తెనుగునకు తెచ్చెను

కట్టావరదరాజు రామాయణమున దీనిని సరియగు ఆంధ్రీకరణము కానరాదు.

గోపీనాథరామాయణమున-

క. పరికింప జానకితో
సరియగు సతిదొరకు(గాని జగతి నితనితో
సరియగు తమ్ముండును సాం
పరాయకుడు సఖుడు భర్తవరుడు దొరకున.

/ యుద్ధ. 827 /

ఇది మూలశ్లోకమునకు యథాతథమగు అనువాదము కాదు. పై శ్లోకమున జానకి ప్రసక్తిలేదు. వాల్మీకి చెప్పినది లోకము నందలి విషయము ఆ విషయము ఏ వ్యక్తికైన నొక్కటియే. ప్రతిశ్లోకమును రమ్యముగ నాంధ్రీకరించు వెంకటకవి చతుశ్లోకము నెలనో ఉపేక్షించెను.

# 3

# ప్రాకృత భాషా రామాయణములు ఆంధ్రరామాయణములపై వాని ప్రభావము

రామాయణము ప్రపంచంలో బహు ప్రాంతాల్లో ప్రఖ్యాతం- అంతే కాదు. అది బహుభాషల బహువిధముల ప్రవర్తిల్లినది. రామకథ ప్రాకృత భాషా సాహిత్యాల్లో కూడా పలుపోకడలు పోయింది. అక్కడ అది రెండు పాయలుగా జాలువారింది. ఒకటి జైనమత ప్రచార సంప్రదాయ బద్ధం. మరొకటి వైదికమత సంప్రదాయం బద్ధం.

ప్రాకృత సాహిత్యంలోని ఈ రెండు పాయలను - కాలక్రమానుసారంగా తడవాలంటే జైనమత సంబంధ రామకథలే ముందుగా ప్రస్తావించుకోవాలి.

జైన సంప్రదాయపు రామకథ వివిధ జైనమత గ్రంథాల్లో ప్రస్తావించబడి ఉంది. జైనమత గ్రంథాలు అరువది ముగ్గురిని మహాపురుషులుగా పరిగణిస్తున్నవి. ఆ త్రిషష్ఠిశలాక పురుషులలో - రాముడు, లక్ష్మణుడు, రావణుడు కూడా చేర్చబడ్డారు. 63 మహాపురుషులలో - 24 తీర్థంకరులు, 12 గురు చక్రవర్తులు, తొమ్మండుగురు బలదేవులు. తొమ్మండుగురు వాసుదేవులు, తొమ్మండుగురు ప్రతివాసుదేవులు - ఉంటారు.

ఇప్పటికి తొమ్మిది కల్పాలు జరిగాయి. ప్రతి కల్పంలోనూ ఒక బలదేవుడు ఒక వాసుదేవుడు, ప్రతివాసుదేవుడు ఉంటారు. బలదేవ, వాసుదేవులు-ఒకరాజు భార్యలకు జన్మించిన అన్నదమ్ములు. వాసుదేవుడు తన అన్న బలదేవునితో కలసి ప్రతివాసుదేవునితో యుద్ధం చేసి, ప్రతివాసుదేవుని సంహరిస్తాడు. ప్రతివాసుదేవుని సంహరించిన పాపానికి వాసుదేవునికి నరకం ప్రాప్తిస్తుంది. వాసుదేవుని మరణానంతరం బలదేవుడు శోకాతురుడై జైన దీక్ష స్వీకరించి మోక్షాన్ని పొందుతాడు. ఈ రీతిలో రాముడు ఎనిమిదవ బలదేవుడు, లక్ష్మణుడు ఎనిమిదవ వాసుదేవుడు, రావణుడు, ఎనిమిదవ ప్రతివాసుదేవుడు. బలరాముడు, కృష్ణుడు, కంసుడు వరుసగా తొమ్మిదవ బలదేవ, వాసుదేవ, ప్రతివాసుదేవులు.

రావణునివధ జైనరామాయణాల్లో వాసుదేవుని చేతిలో, అంటే లక్ష్మణుని చేతిలో.

ఇలా ఈ మహాపురుషుల చరిత్రలో ప్రాసంగికంగానే కాకుండా ప్రత్యేకం రామకథను వ్రాసిన జైన కవులూ ఉన్నారు 4వ శతాబ్దికి చెంది. విమల సూరి అనే జైనకవి 'పఉమచరియమ్' (పద్మ చరిత్ర) అనే పేర రామకథను మొట్ట మొదటగా జైన సంప్రదాయాన్ని జోడించి కూర్చాడు. ఇది మహారాష్ట్రి ప్రాకృతంలో వ్రాయబడింది

7వ శతాబ్దికి / 609 / చెందిన సంఘదాసుగణి "వసుదేవ హిండి" అనే కావ్యంలో రామకథ వ్రాసాడు. వసుదేవుడు తన (హిండి) యాత్రావిశేషాలు వివరిస్తూ, తాను విన్న వివిధ పురాణగాథలు తన మనుమలకు చెప్పిన గ్రంథం ఇది. ఈ గ్రంథ రచనలో కవి మహారాష్ట్రి ప్రాకృతం కొంత, అర్ధమాగధి ప్రాకృతం కొంత వాడుకొన్నాడు.

10వ శతాబ్దికి చెందిన / 965 ఎ.డి. / పుష్పదంతుడు, గుణభద్రుడు సంస్కృతంలో వ్రాసిన ఉత్తర పురాణాన్ని మహాపురాణమనే పేరుతో అపభ్రంశ భాషలో వ్రాసాడు.

జైనమత కవుల రామచరిత్రను - వాళ్ళ రచనారీతుల్ని బట్టి — విమలసూరి సంప్రదాయమనీ, సంఘదాసు సంప్రదాయమనీ, పుష్పదంత సంప్రదాయమనీ మూడు పేర్లుగా విడదీసుకోవచ్చు.

ఇందులో విమలసూరిని అనుసరించి రామకథను తీర్చిన వారిలో ముఖ్యులు 8వ శతాబ్దికి చెందిన (750 ఎ.డి.) హరిభద్రుడు, తొమ్మిదవ శతాబ్దికి చెందిన (868 ఎ.డి) శీలాచార్యుడు, 11వ శతాబ్దికి చెందిన భద్రేశ్వరుడు ముఖ్యులు. ఈ ముగ్గురు మహారాష్ట్రి ప్రాకృతంలోనే తమ రచన సాగించారు.

హరిభద్రుని ధూర్తాఖ్యానంలోను, భద్రేశ్వరుని కహావలిలోను రామకథ ఉపకథగా చెప్పబడింది. శీలాచార్యుని — చౌపన్న మహాపురుస చరియ — అంటే 54గురు మహాపురుషుల చరిత్ర. 24 తీర్థంకరులు, 12 గురు చక్రవర్తులు, 9బలదేవులు, 9 వాసుదేవులు — మొత్తం — 54 గురు. ప్రతివాసుదేవులు కథలో వస్తారుగాని వాళ్ళను ఈ గ్రంథంలో మహాపురుషులుగా పరిగణించ లేదు శీలాచార్యుడు.

యమ్'. పద్మమే ఈ సృష్టికంతకీ మూలకారణమనీ – సాక్షాత్తూ సృష్టికి మూల కారకుడయినవాని అవతారం కనుక రాముడు పద్ముడని వారి కథనం.

విమలసూరి రచన వానర రాక్షస వంశవర్ణనలతో ఆరంభమవుతుంది. పఉమచరియమ్ లో 118 పర్వాలున్నాయి. మొదటి 20 పర్వాలలో తీర్థంకరుల వివరణ, విద్యాధర, రాక్షస, వానర వంశ వర్ణన. 20వ పర్వం చివరలో దశరథుని పేరు జనకుని పేరు మొదటసారి ప్రస్తావితమవుతాయి. 25వ పర్వంలో రాముని జన్మ వృత్తాంత వివరణ.

విమలసూరి దృష్టిలో – వానరులు విద్యాధరులే వారి జెండాలపైని, వారి భవనాలపైని వానర చిహ్నాలు ఉండడంవల్ల వాళ్ళని వానరులన్నారంతే. విద్యాధరులు, వానరులు, రాక్షసులు – మానవ వంశజులే. భిన్న భిన్న శాఖీయులు మాత్రమే వీరిలో వీరికి వివాహ సంబంధాలు కూడా ఉన్నాయి వాలి సుగ్రీవుల చెల్లెలు సుప్రభను రావణుడు వివాహమాడాడు. సుగ్రీవుని తనయ పద్మరాగ, రావణుని చెల్లెలు చంద్రనఖ తనయ అనంగ కుసుమ – హనుమంతుని భార్యలు

ఈ రామాయణాల్లో హనుమంతుడు బ్రహ్మచారికాదు, రాముడు ఏక పత్నీ వ్రతుడూ కాడు. రావణుని సంహరించింది లక్ష్మణుడే కాని రాముడు కాదు. ఈ కథలో మారీచుడు, బంగారు లేడీ లేవు సేతుబంధము లేదు శక్తిచే మూర్ఛిల్లిన లక్ష్మణుడు తేరుకొన్నది సంజీవిని వల్లకాదు. విశల్య అనే కన్య స్పర్శ వల్ల. రావణ వధానంతరం మందోదరి మొదలయిన అంతఃపుర కాంతలందరూ సన్యాసినులవుతారు. ఇంద్రజిత్తు, కుంభకర్ణుడు ఈ కథలో జీవించే ఉంటారు.

విమలసూరి కథారంభంలో – సాగరబుద్ధి అనే జ్యోతిష్కుని ఒకసారి రావణుడు నేను ఎవరి చేతిలో మరణిస్తానని అడిగాట్ట. జనకుడి కూతురు జానకి, దశరథుడి కొడుకు రాముడు కారణంగా మరణిస్తావని చెప్పాడు సాగరబుద్ధి. వాళ్లు పుట్టేదాకా ఎందుకు ఉండే జనకుణ్ణి, దశరథుణ్ణి వధిస్తే సరి అని రావణుడు విభీషణున్ని ఆ పనికి నియోగించాడు. ఈ వార్త తెలిసిన – దశరథుడు, జనకుడు వాళ్ల వాళ్ల బొర్లి బొమ్మల్ని సింహాసనాలమీద పెట్టి, ఇద్దరూ కలిసి దేశాలు పట్టి పోయారు. విభీషణుడు ఆ బొమ్మల్ని పొడిచి చంపి, అసలువాళ్ళిద్దరూ చచ్చారని సంతోషించాడు.

సీతకు భామండలుడనే సోదరుడున్నట్లు మొదట వ్రాసింది విమలసూరి (౨౮ పర్వం) సీత–భామండలులు కవలలు. పురిటింటిలో ఉండగానే భామండలుణ్ణి మహాకాలుడనే అసురుడు అపహరించడం – చంద్రగతి అనే విద్యాధరుడికి ఆ బాలుడు దొరకడం – యౌవనవంతుడైన భామండలుడు సీతను వివాహమాడా లనుకోవడం – చివరిలో సీత చెల్లెలనీ, జనకుడు తండ్రి అని తెలియడం జరుగు తుంది.

భామండలుడితోపాటు – వజ్రకర్ణుడు, కపిలుడు, వాలఖిల్యుడు, వనమాల, జితపద్మ, విటసుగ్రీవుడు – మొదలయిన వాళ్ల కథలు విమలసూరి కల్పనలు.

తమ పర్యటనలో – రామలక్ష్మణులు వంశగిరిపై – వేయి జినాలయాలు నిర్మిస్తారు. నాటినుండి వంశగిరి – రామగిరి అయింది.

వాలి సుగ్రీవులకు ఈ కథలో వైరం లేదు. సాహసగతి అనే మాయావి సుగ్రీవుని రూపంతో వచ్చి సుతారను పొందబోగా సుగ్రీవుడు రాముని సహాయం కోరగా – రాముడు విట సుగ్రీవుణ్ణి ఓడిస్తాడు. సుగ్రీవుని కూతుళ్లు ముప్పై మంది రాముణ్ణి వరిస్తారు.

కోటి శిలను ఎత్తినవాడే రావణుని చంపగలడన్నందులకు – లక్ష్మణుడు అవలీలగా దాన్ని ఎత్తుతాడు.

రావణుడు బహురూపి విద్యకోసం 14 రోజులు అఖండ సాధనశాంతి జినాలయంలో చేస్తాడు. రావణుని సాధన చెడగొట్టాలని అంగదాదులు ఎంతో ప్రయత్నం చేస్తారు. మండోదరి కొప్పుపట్టి ఈడ్చుకొని వస్తారు. ఆమె ఆహా రవం విన్నా – రావణుడు స్థిరచిత్తుడై విద్యను సాధిస్తాడు.

రావణుడు లక్ష్మణుని మీద ప్రయోగించిన చక్రంతోనే లక్ష్మణుడు రావణ్ణి సంహరిస్తాడు.

సీతా తనయులయిన లవణాంకుశుల యుద్ధం తరవాత సీత అగ్నిపరీక్షకు నిలబడుతుంది.

రామునిచే పరిత్యజింపబడిన సీత తిరిగి అయోధ్యకు రాక జైన సన్యాసినిగా మారిపోతుంది.

రత్నచూలుడు, మణిచూలుడు అనే ఇద్దరు దేవపురుషులు రామ లక్ష్మణుల అన్యోన్యతను పరీక్షించడానికి-రాముడు మరణించాడని లక్ష్మణుడితో చెప్తారు. ఆ వార్త నిజమే అనుకొని లక్ష్మణుడు ప్రాణాలు వదిలేస్తాడు. తమ్ముడి మరణంతో మతిచెడిన రాముడు చివరకు జైన దీక్ష స్వీకరించి మోక్షాన్ని పొందుతాడు. ఇదీ జైన రామాయణాల కథాసరళి.

విమలసూరి ప్రాకృతకావ్యాన్ని రవిషేణుడనే పండితుడు పద్మ పురాణమనే పేర సంస్కృతీకరించాడు. అతడు విమలసూరిని జైన రామకథకు ఆద్యుడని పేర్కొని ప్రశంసించాడు.

తనకు పూర్వం 'పఉమచరియమ్' ప్రాకృతభాషలో ఉన్నా స్వయంభూకవి- రవిషేణుని పద్మ పురాణాన్ని ఒరవడిగా పెట్టుకొని 'పఉమచరిఉ' అనే అపభ్రంశ భాషాకావ్యాన్ని రూపొందించాడు. సంస్కృత భాషలోలాగే అపభ్రంశ భాషలో కూడా ఆదికావ్యం రామాయణమే కావడం విశేషం. స్వయంభుకవి అపభ్రంశభాషా కవులలో ఆద్యుడు. ఈతడు తన రచనలో రవిషేణుని ప్రస్తావన తెచ్చాడు. కాని- ఎక్కడా విమలసూరిని మాత్రం తడవలేదు.

"పుణు రవిసేణాయరియ, పసాయేం-బుద్ధియే అవగాహియ కఇరాయే. 7-2-2 కవిరాజు స్వయంభూ రవిషేణాచార్యుని ప్రసాదము వలన రామకథను అవగాహన చేసికొన్నాడు అని."

రవిషేణుని అనుసరిస్తూనే స్వయంభూ పాత్ర చిత్రణ విషయంలో బహుధా స్వతంత్రించాడు. త్రిజట స్వప్నముతో బాటు- త్రిజటను అయోధ్యకు తీసుకొని వచ్చి సీత శీలాన్ని గురించి వివరించే ఘట్టం- స్వయంభూ స్వతంత్రించి వ్రాసాడు. విమలసూరిగాని, రవిషేణుడుగాని త్రిజట ఊసు ఎత్తలేదు.

విమలసూరి తన కథావస్తువును- సప్తాధికారములుగా విభజించాడు. విశ్వస్థితి, వంశోత్పత్తి యుద్ధప్రస్థానము, యుద్ధము, లవణాంకుశుల జన్మము, నిర్వాణము, అనేకభవములు అని. స్వయంభూ మాత్రం వాల్మీకి ప్రభావంతో కాండ శబ్దాన్ని స్వీకరించి- విద్యాధరకాండ, అయోధ్యకాండ, సుందరకాండ, యుద్ధకాండ, ఉత్తరకాండ అని విభజించుకొన్నాడు. ఉత్తమకవితాభావాలతో స్వయంభూ అపభ్రంశభాషలో మహాకావ్యంగా రామకథను వ్రాసి కొనసాగించుకున్నాడు. ఈ రామాయణరచనలో మరో విశేషం. స్వయంభూ భార్యలు. ఆదిత్యాంబ విద్యాధర

కాండకు, అమృతాంబ— అయోధ్యకాండకు టీకా తెలియంగల రేఖకు రాశ్ను కావడం ఉత్తరకాండ రచన తనయుడు త్రిభువన స్వయంభూ చేయడం. రామాయణాన్ని స్వయంభూ భక్తిలో రామరసాయన మంటాడు. భార్యలతో బిడ్డలతో కలిసి రామరసాయనాన్ని సేవించిన ధన్యుడు స్వయంభూ

4వ శతాబ్ది ఆరంభంనుండి పదవ శతాబ్ది ముగిసేనాటికి ప్రాకృత భాషలో వివిధ నామాలతో, వివిధ పురాణాలలో, వివిధ కావ్యాలలో బహురూపాలతో రామకథ నర్తించి బహురూపి అయింది.

అయితే ఇప్పటి వరకు ప్రస్తావించినవన్నీ జైనమత సంబంధం కలిగినవి. జైనవాసన లేకుండా ప్రాకృత భాషలో రామకథ ప్రస్తావన ఎక్కడయినా ఉన్నదా? ఉంటే అది ఏది అని ప్రశ్నించుకుంటే— పైశాచీ ప్రాకృతంలో వ్రాయబడిన గుణాఢ్యుని బృహత్కథ, మహారాష్ట్రి ప్రాకృతంలో వ్రాయబడ్డ ప్రవరసేనుని సేతుబంధకావ్యం కనిపిస్తాయి పైశాచీ బృహత్కథ నేడు సంస్కృత కథా సరిత్సాగరం మూలంగానే మన ఎరుకకు ఎక్కుతోంది.

ప్రవరసేనుని సేతుబంధ కావ్యానికి, రావణవధ అని మరో పేరు. రాముడు తన జీవితంలో చేసిన రెండు గొప్ప పనులు— 1. సేతుబంధం, 2. రావణవధ. ఈ రెండు పనులకు ప్రాధాన్యమిచ్చి తన కావ్యాన్ని కూర్చాడు ప్రవరసేనుడు.

కాబట్టే—

"కీర్తి ప్రవరసేనస్య ప్రయాతా కుముదోజ్జ్వలా
సాగరస్య పరం పారం కపిసేనేవ సేతునా"- అన్నాడు భట్ట బాణుడు హర్షచరిత్రలో.

"కపిసేన సేతువు పీదుగా సాగరమును దాటినట్లుగా- కుముదోజ్జ్వలమయిన ప్రవరసేనుని కీర్తి కూడా సాగరములను దాటి ఖండాంతర వ్యాప్తి గాంచినది." అని. ఆరవ శతాబ్దిలో బాణునిచే కొనియాడబడిన కవి ప్రవరసేనుడు అయిదవ శతాబ్ది వాడు. వాల్మీకి రామాయణంలోని యుద్ధకాండను మాత్రమే తీసుకొని సేతుబంధ ప్రబంధంగా తీర్చిన ప్రాకృత మహాకవి ప్రవరసేనుడు.

ప్రవరసేనుని కావ్యం ప్రాకృతంలో వ్రాయబడినా చాలా ప్రౌఢమై ఉంది, దీనికి చాలా వ్యాఖ్యానాలు వచ్చాయి. కృష్ణుడనే ఒక వ్యాఖ్యాత

"భావః ప్రవరసేనస్య గహనోనహి శక్యతే
ప్రాజ్ఞైరపి పరిజ్ఞాతుం మన్దైః కిముత మాదృశైః

| సేతుబంధం _ పీఠిక _ పేజి 7 |

అన్నాడు. సేతుబంధ కావ్యంలో పదిహేను ఆశ్వాసాలున్నాయి. సముద్ర వర్ణనలో ప్రవరసేనుని మించిన కవిలేడని ప్రాకృతవాఙ్మయ విమర్శకుల అభిప్రాయం.

ఈ కవి ప్రతి ఆశ్వాసాంతంలోను 'అనురాగ' శబ్దాన్ని వాడాడు. సేతుబంధనానికి, రావణ వధకు మూలకారణం సీతపై రామునకు గల అనురాగమే అని ఈ కవి ఎంతో నేర్పుగా తన కావ్యాన్ని కూడా అనురాగ చిహ్నితం చేసాడు. ప్రథమాశ్వాసంలో తన కావ్యాన్ని ఎందుకు వినాలో చెప్తూ చెప్పిన శ్లోకంలో ఈ విషయాన్ని స్పష్టం చేసాడు కూడా.

"తంతి అస– బన్దిమోక్షం సమత్థ తేల్లోక్కహి అ అ సల్లుద్ధరణం
సుణహ, అణురా ఉ– ఇణ్హం సీఆ దుక్ఖ– క్ష అం దశముహస్సవహం

| 1–12 |

"బంధితులయిన త్రిదశులకు మోక్షకారణమైనది, సమస్త త్రైలోక్యము యొక్క హృదయశల్యాన్ని పోగొట్టునట్టిది, అనురాగ చిహ్నము సీతా దుఃఖ క్షయకరము అయిన దశముఖవధను- వినుడు." అన్నాడు. సేతువు ప్రవరసేనుని దృష్టికి భాసించిన విధం- అతని భావనాశక్తికి నిదర్శనంగా నిల్చి పోల్చింది. సప్తమాశ్వాసం ఆరంభశ్లోకంలో సేతునిర్మాణం కూడా ఆరంభమవుతుంది. రాముని యశస్సుకు శాశ్వత చిహ్నముగ నిలువగలిగిన సేతుపథనిర్మాణం ఆరంభమయిందంటాడు.

"ఆర్త- పవ ఉపాసఱ– రామజస- లాంఛణం- సేఉ– వహం

| 7–1 |

సేతునిర్మాణ వార్త విన్న రావణుని హృదయం కూడా సముద్రంలాగే రెండు ముక్కలయిందంటాడు. సలిలనిధిని ద్విధాకరించిన ఆ సేతువు సబాంధవుడయిన రావణుని మీద సాచిన కృతాంతహస్తం వలె, దశాననుని హృదయాన్ని ఛిన్నం చేయగల కొడవళ్ల పోటు కాలం వలె ఉందంటాడు.

వాల్మీకి రామాయణాన్ని సారంగానే తన రచన నడిపించినా ప్రవరసేనుడు — నికుంభిలా యాగ విషయం ఒకటి, విభీషణుడిచ్చిన దివ్యజలాలతో కళ్ళు తుడుచుకొని లక్ష్మణుడు మాయావి అయిన ఇంద్రజిత్తుని చూడగలిగాడనే విషయం ఒకటి వాల్మీకికి భిన్నంగా రచించాడు.

ప్రాకృత ప్రౌఢ కావ్యాల్లో అద్వితీయమైన రచన సేతుబంధం.

అరవ శతాబ్దికంటే పూర్వమే రచితమైన గుణాఢ్యుని బృహత్కథలోని భాష పైశాచీ ప్రాకృతం. ఇందులో పూర్వోత్తర రామకథ సంక్షిప్తంగా చెప్పబడింది. ఉత్తర కాండ కథ వాల్మీకి రచనకు చాలా భిన్నంగా ఉంటుంది. కుశలవులు కవలలని వాల్మీకి రచన. ఇందులో లవుడు సీతాగర్భ జనితుడు. కుశుడు మునులచే కుశను మంత్రించి శిశువుగా చేయబడినవాడు. కుశుని కంటె లవుడు పెద్దవాడు. ఆంధ్ర లోకంలో ఈ రీతి కథ కథనం అధిక వ్యాప్తిలో ఉంది.

ప్రాకృత వాఙ్మయంలో 10వ శతాబ్ది నాటికి — విమలసూరి "పఉమచరియమ్", సంఘదాసు వసుదేవహిండి, శీలాచార్యుని చఉపన్న మహాపురి సచరితవ్, స్వయం భూదేవుని పఉమచరిఉ, పుష్పదంతుని మహాపురాణము — గుణాఢ్యుని బృహత్కథ, ప్రవరసేనుని సేతు బంధము రామకథాగానము చేసిన ప్రసిద్ధ గ్రంథాలుగా పరిగణింపబడ్డాయి.

ఈ ప్రాకృత రామకథా కావ్యాలు ప్రాయకంగా వాల్మీకి రామాయణాన్ని అనుసరిస్తూనే ఎన్నో నూతన కల్పనల్ని గర్భిత మొనర్చుకొన్నాయి.

జైన రామాయణ కవులు తమ మతదృష్ట్యా చేసిన మార్పులు కొన్నయితే మౌలికంగా రామాయణ కథలో నమ్మశక్యము కానిపించేకొన్ని ఘట్టాలను సత్య సమ్మతాలు చేయాలనే దృష్టితో మార్చినవి కొన్ని.

మొత్తానికి ప్రాకృత వాఙ్మయంలో ప్రసిద్ధ రామకథాకావ్యాలు పుట్టాకనే తెలుగుసాహిత్యంలో రామాయణరచన ప్రారంభమయింది. లభించినంతలో-పూర్వోత్తర రామకథలు రెండూ చెప్పిన రంగనాథ రామాయణమే తెలుగులో తొలి రామాయణం అవుతుంది.

తెలుగు ప్రజలు ప్రాకృతకావ్యాలు చదివేవారనీ, ప్రాకృత గ్రంథాల్లోని కథా శిల్పానికి మోజు పడేవారని, ప్రజాభిరుచిని పొల్తిపట్టి నాటి తెలుగు కవులు తమ

రచనల్లో ఆ గాథల్ని చేర్చుకునే వారనీ చెప్పడానికి రంగనాథ రామాయణం చక్కని ఉదాహరణం. రంగనాథ రామాయణంలో అవాల్మీకవృత్తాంతాలు లెక్కకు మిక్కిలి ఉన్నాయనీ, ఫక్కిటి పురాణాల్ని పెక్కింటిని బుద్ధారెడ్డి, కాచవిభుడు, విఠలనాథుడు – గాథలు తప్పే తెలుగు వారికోసం గ్రంథస్థం చేసారనే విషయం – ఆంధ్ర సాహితీ విద్యార్థులందరూ ఎరిగిన విషయమే.

ఈ సందర్భంలో పరిశీలించి చూసినట్లయితే ప్రాకృతరామాయణాల ప్రభావం తెలుగు రామాయణాల మీద ఎంత ప్రబలంగా ఉందో పరిస్ఫుటమవుతుంది.

రంగనాథ రామాయణం అరణ్యకాండలో జంబుకుమార వృత్తాంతం ఉంది. అది అవాల్మీకం. ఆ పట్టమంతా అక్షరం పొల్లుపోకుండా విమలసూరి పఉమచరియమ్‌ను, స్వయంభూ రచనలోనూ ఉంది. అయితే అక్కడ అతడు శంబుకూమారుడు. ఇక్కడ జంబు కుమారుడు అంతే తేడా.

ఒక పొద ప్రక్కనే పదునైన కత్తి వ్రేలాడుతూ ఉండడం – దాని పదును పరీక్షించడానికి లక్ష్మణుడు ఆ పొదని ఖండించడం, ఆ పొదలో తపస్సు చేసుకుంటున్న జంబు కుమారుని శిరస్సు తెగిపడడం – అతడు శూర్పణఖ కుమారుడు కావడం – పుత్రునికి ఆహారం తీసుకొని వచ్చిన శూర్పణఖ కొడుకు చావు చూసి పగ తీర్చుకోవాలని రామాదులున్న పర్ణశాల దగ్గరకు రావడం – రాముని సౌందర్యానికి ముగ్ధురాలై పగమరచి మరులుకొనడం అంతా యథాతథంగా ప్రాకృతంలోనుండి తెలుగులోకి దిగుమతి అయినదే. పఉమచరియమ్‌లో 43వ పర్వం – సంబుకవహణ పవ్వం అందులో –

"తావయ పరిహిండంతో సంపత్తో లక్ఖణో తముద్దేసం
పేచ్ఛఇయ సుజ్ఝపసం, ఖగ్గాం, బహు కిరణ పజ్జలియం
గణపాయ వ సంచ్ఛన్నం బహు పత్థర వేడియం కయాభోగం
మజ్ఝమ్మి ఘరణి వర్థం – సమాచ్ఛియం .. ...

| 43ప – 23 శ్లో – 26 శ్లో |

స్వయంభూ పఉమచరిఉలో – 36వ సంధి – మూడవ కడవకంలో 11 శ్లోకాలలో ఈ కథ వర్ణించబడింది.

రంగనాథ రామాయణంలో లాగే భాస్కర రామాయణంలో కూడా ఈ జంబు కుమార వధ ఉంది – కొంచెం మార్పుతో.

యుద్ధకాండలో — తనకు నీతి గఱపిన విభీషణుని రావణాసురుడు తన్నబో వడం, కత్తి ఎత్తడం–అనే విషయాలు — రంగనాథ, భాస్కర 'మొల్ల' గోపీనాథ– రామాయణాల్లో వర్ణింపబడి ఉన్నాయి. విమలసూరి రచనలో–విభీసణ సమాగమ పర్వంలో

" ఏవం పభాసయంతి, విభీషణం కోహపూరియం మరిసో
ఆయడ్ఢి ఊణఖగ్గం, దహనయణోహస్తుం — / వి.55–18 /
ఇంతేగాక – "రుట్టో భణ ఇ దహముహో నిక్ఖమఉ విహీసణో మహాపురి ఓ"
/ 55–21 /

అంటూ విభీషణుణ్ణి నా నగరం నుండి తరిమి వెయ్యండి అని కూడా అంటాడు.

స్వయంభూ రచనలో పరులను ప్రశంసిస్తున్న నిన్ను ఇప్పుడే నరుకుతానని కత్తి ఎత్తుతాడు రావణుడు.

"మరుపాద నిమహిమంధ లేసిరం — మమ, ణింద యరం, ప రపసంసిర"
/57 – 7 – శ్లో/

తాను చెప్పిన హితవు చెవినిబెట్టని సహోదరుని చల్లగా వదలి తన మంత్రులు నలుగురితో విభీషణుడు శరణాగతుడై రాముణ్ణి చేరవచ్చాడనే వాల్మీకి రచనానికి భిన్నంగా తెలుగు రామాయణాలలో చోటు చేసుకున్న ఈ పైరీతి కథనం ప్రాకృత రామాయణాల ప్రభావంతో వచ్చినట్లు కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది.

వాల్మీకి రామాయణంలో మండోదరి పాత్రకు అంతగా ప్రాధాన్యం కనబడదని చెప్తూ ఉండగా యుద్ధ విషయాలలో ఆమె జోక్యం లేదని వేరే చెప్పాల్సిన పని లేదు. ప్రాకృత రామాయణాల్లో మాత్రం మండోదరి ప్రమేయం ప్రపంచీకరింపబడి ఉంది. విశేషమేమంటే మండోదరినే రావణుడు సీత వద్దకు దూతగా పంపే ఉదంతం. సీత తనను వలచేలా చెయ్యమని అర్ధాంగిని అర్థించిన సందర్భంలో మండోదరి రావణునికి చాలాదూరం హితవు చెప్తూంది. సీతను రామునికిచ్చి, కులము మానము నిలుపుకోమంటుంది. రావణుడు వినిపించుకోడు. అప్పుడు ఆమె భర్త మాట కాదనలేక రాయబారమూ నడుపుతుంది. రాముడికి సీతనిచ్చి సుఖంగా ఉండమని వాల్మీకి మండోదరి చెప్పదు. కాని రంగనాథ రామాయణంలో మండోదరి ప్రహస్తుని మరణానంతరం కొలువుకూటానికి తానైవచ్చి — సీతనిచ్చి రామునితో సంధి చేసుకోమని శతవిధాల చెప్తుంది.

స్వయంభూ రచనలో మండోదరి — సీతను కోరుకోవడం ఎలాంటిదో చెప్తూ

జంసుహు కాలకూడు విసు, ఖంతహుం
జంసుహు పలయాణలు, పఇస న్తహుం
జంసుహు భవసంసార, భమంతహుం
జంసుహు ణారఇయహూ, ణివస న్తహుం
జంసుహు జమ సాసణం, పేచ్ఛ న్తహుం
జంసుహు అని పంజరం అచ్ఛ న్తహుం
జంసుహు పలయాణల కన్దరేం
జంసుహు పంచాణణ, దాఢంతంరేం
జంసుహు ఫణిమాణిక్కు, ఖుడ న్తహుం
తం సుహు; ఏహ, ణారి, భుంజంతేహుం | 41 — 7 — 1 — 6 |

కాలకూట విషం తినుటలోగల సుఖమెంతో, ప్రళయాగ్నిలో ప్రవేశించుటలోగల సుఖమెంతో, భవసాగరంలోగల సుఖమెంతో, ప్రళయానల ముఖము ప్రవేశించుటలోగల సుఖమెంతో, శేషనాగుని శిరోమణిని తీయుటలోగల సుఖమెంతో, ఈ స్త్రీతో భోగించుటలో అంతే సుఖమున్నది. కావున ఆ ఆలోచన విడుమని మండోదరి భర్తను వేడినది ఆ భర్త భార్య మాటను చెవిని పెట్టలేదు. భర్త కోరిక మేరకు ఆమె రాయబారము నడిపినది. మహారాజ్ఞి మండోదరి కుంటెనకత్తె అయినది.

ఆంధ్రకవులు మండోదరిని ఈ కార్యమునకు నియోగించలేదు. ఆమె చేసిన హితబోధను మాత్రము స్వీకరించి రావణుని హెచ్చరించారు.

యుద్ధం ఆరంభమైనది. లక్ష్మణుణ్ణి మూర్ఛిల్లజేసిన రావణుడు తనకింక తిరుగులేదని విఱ్ఱవీగే తరుణంలో లక్ష్మణుడు జీవించాడనే వార్త వచ్చింది. వెంటనే బహురూపి అనే విద్యను సాధించే తలంపుతో జిన మందిరమయిన— శాంతినాథాలయంలో తపోనిష్ఠలో కూర్చొన్నాడు. ఈ విషయం తెలిసిన వానరులు లంకలో ప్రవేశించి సర్వమూ నాశనం చేసారు. అంతఃపురంలో ప్రవేశించి అంగదుడు మండోదరి కొప్పుపట్టి రావణుడున్న ఆలయంలోకి ఈడ్చుకొని వచ్చాడు. మండోదరి రావణుడితో ఈ తపమేమిటి—నీ కట్టుకున్న భార్యనిలా అవమానిస్తూ

ఉంటే అని ఎలుగెత్తి పల్కింది. అయినా రావణుడు స్థిరచిత్తుడై బహురూపి విద్యను సాధించాడు.

ఈ ఘట్టంలో రావణుడు బహురూపి విద్యను సాధించిన విషయం తప్ప తక్కినదంతా రంగనాథ రామాయణంలోకి యథాక్షరంగా వచ్చి చేరింది అక్కడ రావణుడు చేసినది బహురూప విద్యకై ఇక్కడ చేసినది పాతాళహోమం. అయితే ఆ హోమం మాత్రం భగ్నమయింది జినాలయంలో జినభక్తుడు చేసిన సాధన భగ్నం కావడం– ఆ మత ప్రచారానికి అడ్డు వస్తుంది కనుక– అక్కడ రావణుని తపోనిష్ఠ సడలలేదు.

కొప్పుపట్టి తనను అంగదుడు ఈడ్చుకొని వచ్చే సందర్భంలో స్వయంభూ మండోదరి–

'రే రే జంబి ఉ మహుకేస– గాహు– అణ్ణవి మహా ఏవిహుం
హియయడాహు' / స్వ 72-11-8 /

అరె ! చూడుము– నా కేశమును పట్టుకొని లాగుచున్నారు. నీ మహాదేవి హృదయము– ఈ అవమానమును సహింపలేకున్నదని ఆక్రోశించినది. భాస్కర రామాయణంలో కూడా–

దనుజ శ్రీ దల మట్టి యూడ్చు కరిణం దన్వంగి కే[illegible]హం
బొనరం జేయుచు నంగదుం దసురకాంతోదీర్ణ సంక్రాంతరో
దన రావంబులు నింగి ముట్ట...... / యుద్ధ– 1873 /

అని వర్ణించాడు.

రంగనాథ రామాయణ భాస్కర రామాయణాలు ఇలా ప్రాకృత రామాయణాల ప్రభావంలో రచింపబడ్డాయి రంగనాథ రామాయణ విషయంలో తండ్రి బుద్ధారెడ్డి రచనంపోనేకాక, తనయులు– కాచవిభుడు, విఠలనాథుడు రచనలోకూడా ప్రాకృత రామాయణ ప్రభావంలో– రావణుడికి దశముఖములు ఎందుకున్నాయనే విషయాన్ని గురించి ఒక విశేషవృత్తాంతం కూర్చారు.

ప్రాకృత జైన రామాయణాల్లో రావణుడికి పది తలలుండడాన్ని ఒప్పుకోరు. దశానన నామాన్ని వాళ్ళు రెండు విధాలుగా సమర్థించారు. విమలసూరి మొదలయిన వాళ్ళు– రావణుని బాల్యంలో అతని తల్లి అతనికి నవరత్నమాలికను అలంకరించింది

దనీ- ఆ నవరత్నాలలో ప్రతిఫలించిన రావణుని ముఖాలను చూసి రావణుణ్ణి నాటినుండి దశముఖుడని పిలిచారనీ వివరించారు

సంఘదాసు- రావణుని పూర్వీకులు- సహస్రగ్రీవుడు, పంచదశగ్రీవుడు, వింశతిగ్రీవుడు- ఇత్యాది నామాలు కలిగి ఉండేవారనీ- ఆ కోవలో రావణుడు- దశగ్రీవుడయ్యాడేగాని- పదిముఖాల ప్రసక్తి లేదనీ చెప్పాడు పది తలలుండడం అసంభవమని ఆయా రామాయణ కర్తలన్న మాటలను, వారి రచనలనూ చూసిన జైనకవులు- రావణుడికి పదితలలు లేవని ఇప్పుడు ఉత్తర రామాయణంలో వ్రాయడానికి వీలులేదు గనుక- ఉన్నందుకు కారణాన్ని సృష్టించారు. ప్రాకృత రామాయణ కర్తలు దశానన విషయమై పదే పదే ప్రశ్నించడాన్ని దృష్టిలో పెట్టుకుని పీళ్ళి కథ కూర్చినట్లు తోస్తుంది ఆ కథ-

విశ్రవసుని ఆశ్రమంలో ఒక చెట్టుమీద పక్షి దంపతులు కాపురం ఉన్నారు. ఆడు పక్షి గుడ్లు పొదుగుతోంది మగ పక్షి ఆహారం తెచ్చిపెడుతోంది ఒక రాత్రి మగ పక్షి తామరపువ్వులో చిక్కుకుపోయి రాలేక ఉదయాన్నే వచ్చింది. ఆడు పక్షికి కోపం వచ్చింది రాత్రంతా ఎవరితోనో గడిపావంది మగపక్షి పాపం- నేనే పాపం ఎరుగను- నాలో నిజంగా తప్పే ఉంటే- ఈ విశ్రవసు పోయే నరకానికి పోతానంది. ఆ మాట విన్న ఆడుపక్షి, విశ్రవసు కూడా తెల్లబోయారు. అదేం మాట. వివరంగా చెప్పమంది ఆడుపక్షి. పది నెలలుగా ఋతుమతి యైన కైకసిని విశ్రవసు ఋతుకాలంలోనైనా పొందకపోవడం మహాపాతకమని చెప్పింది మగపక్షి. విషయం విన్న విశ్రవసు-

"తనయాత్మ ఋతువుల దశకంబు నిలిపి
గొనగొనియా యింతి గూడిఁ గూడుటయును
..........

ఇరువది చేతులు- పది తలలుగల పుత్రునొక్కని గాంచె"- నని రావణుని దశ శిరములకు కారణం పని గట్టుకొని చెప్పవలసి వచ్చింది. ఈ విషయం అవాల్మీకం మాత్రమే కాదు. ఆనందాధ్యాత్మ రామాయణాల్లో కూడా లేదు.

ఇక ప్రవరసేనుని సేతుబంధ కావ్యంలో- సేతునిర్మాణానికి వానరులు తెచ్చివేసిన శిలలనన్నిటిని తిమింగలాలు మింగేస్తున్నాయనీ- నలుని వర ప్రభావంతో చివరకు రాళ్లు తేలగా సేతునిర్మాణం పూర్తయిందనీ రచించాడు. భాస్కర మొల్ల రామాయణాలలో ఈ విషయం ప్రస్తావింపబడి ఉంది

| భాస్కర యుద్ధ - 242, మొల్ల యుద్ధ - 1ఆ - 42వ |

"సఉల మహివేఢవి అవోసిహరసహస్స రవి రహామగ్గో
అఇతుం గో వమహిూ రో తిమింగిలస్సవ అణో తణమ్ముదణట్టో"

| సే 7-3 |

సూర్యుని రథమార్గాన్ని అడ్డగలిగేటంత ఎత్తుగల పర్వత శిఖరాల్ని కూడా తిమింగలాలు గడ్డిపోచల్లా మింగేస్తున్నవి.

కుపితుడై తన మీదికి బాణాన్ని వదిలిన రాముని చెంతకు సముద్రుడు ఒక్కడే వచ్చినట్లు వాల్మీకి వర్ణన. గంగా సహితుడై వచ్చినట్లు ప్రవరసేనుడు వర్ణించిన ప్రసిద్ధ శ్లోకాన్ని బుద్ధారెడ్డి, భాస్కరుడు కూడా గ్రహించారు.

| భాస్కర రామా 224 |

"రహి రాయణారోమంచం, ఖలంత - గంగావలంబి అం వామభు అం

| 6 - 5 |

గంగావలంబిత వామభుజుడై వచ్చాడట

కావ్యకవుల మీదేకాక, జానపద కవుల మీదకూడా ప్రాకృత రామకథా ప్రభావం కనిపిస్తుంది.

సీత మండోదరి కూతురనీ, ఆమె జన్మ నక్షత్రం మంచిది కాదనీ, అందువల్ల పెట్టెలో పెట్టి మిథిలానగరంలో పాతిపెట్టారనీ, అదే భూమిని దున్నే తరుణంలో జనకునికి దొరికిందనీ సంఘదాసు గణి వసుదేవహిండీలో మొదటిసారి చెప్పబడింది. ఆనంద, అధ్యాత్మ రామాయణాలకంటె వసుదేవహిండి ప్రాచీనమయినదని విమర్శకుల అభిప్రాయం. కాగా ఈగాథ తెలుగు జానపద గేయాల్లో తరచుగా వినిపిస్తూ ఉంటుంది. జనశ్రుతిలోనూ బహుళంగా ఉంది.

వాల్మీకి రచన ప్రకారం- లవకుశులు సీతాగర్భ జనితులు, కవలలు. లవుడొక్కడే సీతా తనయుడనీ- వాల్మీకి ఒకానొక సందర్భంలో కుశను మంత్రించి చేసిన బాలుడే కుశుడుగా సీతా పుత్రుడయ్యాడనే విషయం- కుశలవులకుచ్చల కథలోను, కుశలవుల తొట్టి పాటలోనూ ఉన్నది. పైశాచీ ప్రాకృత బృహత్కథలో ఈ రీతి కథారీతి ఉంది. అలంకారవతి అనే తొమ్మిదో లంబకము- ఒకదో [illegible]గంలో ఈ కథ ఉంది.

రాముడు చేసే నరమేధానికి- లక్ష్మణుడు లవుణ్ణి మూర్ఛిల్లజేసి బలిపశువుగా తీసుకొని వెళ్ళడం, సీతదుఃఖాన్ని చూడలేక- వాల్మీకి కుశుణ్ణి అయోధ్యకు పంపడం- కుశుడు లవుణ్ణి రక్షించడం కూడా బృహత్కథలో నుండి కుశలవుల కుచ్చల కథలోకి జాలువారింది

జైన రామాయణాల్లో లవకుశుల పేర్లు లవణుడు_అంకుశుడు. వాల్మీకి రామాయణంలో లవకుశులు తండ్రితో యుద్ధం చెయ్యరు. రామాయణ గాయకులుగా అయోధ్యలో రాముణ్ణి కలుసుకుంటారు నిజం తెలిసిన రాముడు వాళ్ళని పుత్రులుగా స్వీకరిస్తాడు.

జైన రామాయణాల్లో నిర్దోషి అయిన తమ తల్లిని నిర్దాక్షిణ్యంగా అడవుల పాలు చేసినందుకు లవణాంకుశులు రామలక్ష్మణులతో యుద్ధంచేసి విజయులై- తండ్రిని చేరుకుంటారు. కుశలవుల యుద్ధం ఆంధ్రస్త్రీలు ఆప్యాయంగా పాడుకునే పాట. తండ్రీ కొడుకుల మధ్య ఈ యుద్ధానికి బీజం జైన రామాయణాలు వేసినదే. "పఉమచరియమ్"లో 99వ పర్వం- లవణాంకుశల యుద్ధ పర్వం. కుశలవుల కుచ్చలకథ, కుశలవుల తొట్టె, కుశలాయకము అనే రామాయణపు పాటలు- ప్రాకృత రామాయణాల ప్రభావంతో ప్రవర్తిల్లినవే అని నిస్సంకోచంగా చెప్ప వచ్చు.

ఇక ఆధునిక రామాయణ కర్తలలో కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు ప్రాకృత రామాయణాల పద్ధతిలో రావణాదుల జన్మ వృత్తాంతం బాలకాండలోనే- రామాదుల జననంకంటే ముందుగా చెప్పారు. అదిగాక వీరు రామునికి లక్ష్మణుని మరణంతో మతిచెడిన వృత్తాంతం ఆధారంగా తీసుకుని- వేదాద్రి మహాత్మ్యం వ్రాసి- రావణుణ్ణి సంహరించిన కారణంగా రామునికి పిచ్చెక్కిందనీ- ఆ పిచ్చి హరిభట్టు అనే బ్రాహ్మణుడికి ఇచ్చి- తాను వేదాద్రి దర్శనం చేయడంతో కుదుట పడ్డాడనీ వ్రాసారు జైన రామాయణాల్లో మతిచెడిన రాముని చేష్టల్ని బహుధా వర్ణించారు.

ప్రాకృత రామాయణాల్లో గర్భవతిఅయిన కైకసి తన గర్భంలోగల శిశువు క్రౌర్యాన్ని తన చేష్టలద్వారా వ్యక్తీకరించేదని వర్ణిస్తూ-

"జత్తో పభూయ జాయా, తత్తోచ్చియ నిఠురా జాణీ
అంగసే అఇ కఠిణం, సూరంధఅతత్తి నిఠ్భయం హియయం
దా ఉం సురాహి వస్సవి, ఇచ్ఛఇ అణా సమారంభం
సంతేవి దప్పణయలే, నియ్యద్భాయం పలోయఏసగ్గే"

8-88 |

గర్భవతి అయినప్పటినుండి ఆమె వాడి నిస్తేజంగా మారింది. ఆమె అంగాలు అత్యంత కఠోరాలయినవి. ఆమె హృదయం శూరులలో యుద్ధం చేయ గోరుతూ ఉంది. దేవేంద్రుడిదిరూడా ఆజ్ఞ ఇచ్చేలా వ్యవహరించేది. అద్దం ఎదురుగా ఉన్నా కత్తిలోనే తన ముఖ సౌందర్యాన్ని చూసుకునేది" అని

సాధారణంగా గర్భిణీ స్త్రీ ఆలోచనలు, ఆమె మానసిక స్థితి గర్భస్థ శిశువు మీద తమ ప్రభావాన్ని చూపుతాయని విజ్ఞానశాస్త్రజ్ఞుల మాట. ఇక్కడ గర్భస్థుడైన శివునుబట్టి మాతృదేవి నడవడిక మారినట్టు వర్ణన. విపరీతమే అయినా వినదగిన విషయం. ఈ విషయాన్ని - ఆధునిక నాటక కర్తలు గుర్తించారు. రావణుని జన్మ వృత్తాంతం కంటే రాముని జన్మ వృత్తాంతానికి అధిక ప్రాముఖ్యాన్ని యిచ్చే తెలుగు కవులు గర్భవతి అయిన కౌసల్యను వర్ణిస్తూ ఆ పద్ధతి ప్రవేశపెట్టారు.

చిలకమర్తి లక్ష్మీ నరసింహముగారు 1889లో శ్రీరామజననము అనే నాటకం వ్రాశారు. వారే స్వయంగా ఈ నాటకాన్ని గురించి స్వీయచరిత్రలో ఇలా వ్రాసుకొన్నారు.

"ఇందులో గర్భవతియైన కౌసల్య ఆవేశమ"నెడి భాగమొకటి గలదు. గర్భములోనున్న శ్రీరాముడు రావణుని దుర్నయమునకు రోసి తన యాగ్రహమును కౌసల్య నోటినుండి వెడలగ్రక్కును. అది కొంత భయంకరముగ నుండును. ప్రేక్షకు లా రంగమును కూడ మిక్కిలి మెచ్చుకొను చుండెడివారు."

/ స్వీ చ-పు 1-3 /

పానుగంటి లక్ష్మీ నరసింహారావుగారు కల్యాణ రాఘవములో గర్భవతి అయిన కౌసల్య- రామావేశితయై- ఏదీ ధనుస్సు- రావణాధము! కాచికో నీ మరణ మింక నిశ్చయము- అనిపించారు. ఈ పద్ధతి- నుసర్ల అనంతరావు, సోమరాజు రామానుజరావుగారలు కూడా తమ తమ నాటకాల్లో చూపించారు.

దరహం మీద ఆంధ్రంలో కావ్యకవులు, జానపద కవులు, అధునిక కవులు, నాటక కర్తలూ కూడా ప్రాకృత రామాయణాల్లోని వివిధ ఘట్టాలను పుచ్చి కూర్చి ఆంధ్ర రామాయణ రచించి రమ్యతరంచేసారు.

తన రామాయణ రచనాంతంలో విమలసూరి చెప్పిన మాటలతో, నేను గొంతు కలిపి ఈ వ్యాసం ముగిస్తున్నాను.

"జాణం అహ రత్తంవా, జంపేత్థకయం పమాయదోసేణం
తంమే పరిపూరేతుం- ఖమంతు- ఇహ పండియా సవ్వం"

/ 18 - 16 /

ప్రమాద దోష వశమున నేను వదలిన ఆయా విషయాలను పండితజనులు [illegible] నా దోషాలను క్షమింతురు గాక.

# 4

## అపభ్రంశ రామాయణము

## స్వయంభూకవి సాహిత్య సౌరభము

బహుభాషల బహువిధముల బహుదేశముల వెలసిన రామకథను అపభ్రంశ ప్రాకృతమున వ్రాసిన కవులలో స్వయం భూదేవుడు ఒకడు అని తెలిసికొని ఉన్నాము. "అపభ్రంశ భాషాకవి చక్రవర్తి" యని అతని బిరుదము. అపభ్రంశ భాషలో 'పఉమచరిఉ' అను పేర రామకథను, 'రిట్టనేమిచరిఉ' అనుపేర కృష్ణ గాథను మహాకావ్యములుగా తీర్చుటయేగాక ఆ భాషకు ఛందస్సును కూడ వ్రాసి 'ఛందశ్చూడామణి' యను బిరుదమును కూడ పొందినాడు స్వయంభు.

'వర్ణనానిపుణః కవిః' అని కదా! ఆలంకారికుల మాట. కవి తన నేర్పు మెఱయ వర్ణించిన వర్ణనలకు సహృదయులు కర్పూరనీరాజనమెత్తుదురు. 'ఎంత అద్భుతముగ వర్ణించెనండీ' అని ప్రశంసించుట అతి సామాన్య విషయము. కాగా వర్ణనలకు కావ్యమున గల స్థానము గౌరవనీయమైనదనుట స్పష్టము. వర్ణనలకు అలంకారములతోడి పొత్తు అవినాభావమయినది. అందును అలంకారరాజమగు ఉపమ అడుగడుగున ప్రత్యక్షమగు చుండును. ఉపమానమును సామాన్యముగా కవులు సర్వజనులకు పరిశీలనాసులభమైన, పరిచయసుందరమైన ప్రకృతినుండి గ్రహింతురు. కొందఱు ఉద్దండకవులు ఈ అలంకారములందు పెక్కు శాస్త్ర విషయములను జోడించుచుందురు.

పరిమితజన పరిజ్ఞానమునకు మాత్రము నోచి పుట్టిన అర్థశాస్త్రసంబంధి అలంకారముల ప్రధాన ప్రయోజనము ఆయా కవులకు గల వివిధశాస్త్ర పాండిత్యము ప్రదర్శితమగుచుండుట. జిజ్ఞాసువులగు పాఠకులు వివమర్చుకొనిన తరువాత ఆ ఉపమలవలన కలుగు ఆనందమ్ము అమందమ్మై యుండుట కాదనరానిది.

స్వయంభూదేవుని రచనమున అలంకారసంధానము వ్యాకరణశాస్త్రపరిజ్ఞానము ప్రతిధ్వనించుచుండును. స్వయంభూకవి రామాయణపఠనము పూరితగు

సరిచె ఒక మాదిరి భాషా సంస్కారము గలవానికి కూడ వ్యాకరణ పరిభాషతో పరిచయమేర్పడును. వ్యాకరణవేత్తలకు అవి వారి పరిజ్ఞానము నొకపరి నెమరుకు తెచ్చి 'ఓహో!' అనిపించును.

స్వయంభూకవి వ్యాకరణశాస్త్రపాండిత్యమును పట్టి యిచ్చునట్టిది 'పఉమచరిఉ.' అడుగడుగున వ్యాకరణ విషయములతోడి ఉపమానమును, అల వోకగ, అతిసుందరముగ కొనిరాగల నేర్పుగల కవి స్వయంభూకవి. ప్రబంధముల యందు పరంపరగా విధింపబడిన అష్టాదశ వర్ణనలలో పెక్కింటికి స్వయంభూ వ్యాకరణము తోడి ఉపమానమును కూర్చెను.

వ్యాకరణము నింతగ ఉపయోగించుకొనిన ఈ కవి తనకు వ్యాకరణజ్ఞానము సుంతయినను లేదని కావ్యావతారికలో చెప్పికొనెను

"బుహయణ సయంభు పఇం విణ్ణవఇ
మఇ సరి సఉ అణ్ణుణాహిం కుకఇ
వాయరణుక చావిణ జాణియ ఉ
ణఉ విత్తి-సుత్తువ క్ఖాణి యఉ
ణవు పంచహరహో త త్తకియ
ణఉ సంధిహె ఉప్పరి బుద్ధిది య
ణఉ జేసు అట సత్త విహత్తియ ఉ
ఛవ్విహ ఉసమాస- పఉత్తి చఉ
ఛక్కార య దసలకారణ సుయ
వీసోవసగ్గ పచ్చయ వహుయ
ణవలా వల ధాఉణి వాచగణు
ణఉలింగ, ఉణాఇ, వక్కు వయణు"

తెలుగులో వివరణ :—

"పండితలోకమునకు, స్వయంభూ చేయు నివేదనము —
నా కంటె కుకవి మరియొకడు లేడు.
నేను ఏ విధమగు వ్యాకరణమును ఎరుగను.
వృత్తి, సూత్రముల వ్యాఖ్యకూడ నేను ఎరుగను.
ఇక ప్రత్యాహారముల విషయము చెప్పనేల.
సంధివిషయమునకు నా బుద్ధి స్థిరముగ నెప్పుడు నిలువలేదు.

నేను సప్త విధములగు సమాసముల ప్రక్రియ కూడ ఎరుగను.
నేను ఆరుకారకములను దశవిధ లకారములను
ఇరువది ఉపసర్గలను ప్రత్యయములను వినియుండలేదు.
ధాతువుల బలాబలములు నిపాతములు
గణము, లింగము, ఉణాది. వక్రోక్తి
ఏకవచన, ద్వివచన, బహువచనములను నేను వినలేదు."

వ్యాకరణ జ్ఞానములేనివారు వృత్తి, సూత్రము...అనుచు ఈ రీతి విషయ సూచికను, వ్యాకరణ పరిభాషను ఎట్లు వివరింపగలరు? ఇప్పట్టున కవి వాక్యాన వ్యంగ్యవాసనావిలసనము పారము పుట్టినది.

ఏమియు ఎఱుగనసుచునే కవి వ్యాకరణవిషయములను ఉపమానముగ స్వీకరించెను. స్వయంభూకవి పదియవ శతాబ్దివాడు. వ్యాకరణపరిభాషను కావ్యరచనావ్యాసంగమున వాడిన సంస్కృతకవులలో హర్షుడు అగ్రగణ్యుడు. అతడు పన్నెండవ శతాబ్దివాడు. అగుట ఈ విషయమున హర్షునకు స్వయంభూకవి అగ్రసరుడగును.

విద్వదౌషధము కావలయునని హర్షుడు ప్రయత్నపూర్వకముగా పండితునిగ సంస్కృత భాషలో రచించిన నైషధములో సిద్ధ ప్రయోగములుంచుట సహజమే గాని విపరీతముకాదు.

కాని, వాడుక భాషయగు అపభ్రంశభాషలో సరళశైలిలో రామకథాగానము చేయుచు స్వయంభూకవి తన వ్యాకరణపాండిత్యమును అతివేలముగ ప్రదర్శించెను. అగుగాక. అతడు వ్యాకరణమును ఉపమానముగ స్వీకరించినను అది సులభబోధకమగు రీతిలో వివరించెనేగాని పాండిత్యప్రకర్షను చూపనెంచలేదు.

"ప ఉ మ చ రి ఉ" రచనము నందలి భాగములకు సంధులని పేరు. ఈ కావ్యమున మొత్తము తొంబది సంధులు. యుద్ధకాండము 77వ సంధితో ముగియుచున్నది. 78 వ సంధితో ఉత్తరకాండమారంభమగును. ఈ కాండను స్వయంభూతనయుడగు త్రిభువన స్వయం భూ రచించెను. తండ్రి రచనలో అడుగడుగున కానవచ్చు వ్యాకరణవిషయ విజ్ఞానము తనయుని రచనలో రేఖామాత్రముగ నయిన గానరాదు.

రెండవ సంధిలో ఋషభదేవుని వర్ణనలో స్వయంభూ మెంపటగా వ్యాకరణ ముతో సామ్యము చెప్పెను.

**పట్టాభిషేక ప్రభ — వ్యాకరణము :**

ఋషభదేవుని పట్టాభిషేకవర్ణనమది. పట్టాభిషేకము యథావిధిగ పూర్తి యైనది. అట్లు పట్టాభిషిక్తుడైన ఋషభదేవుడు—

"కాలే గలంత ఏణా హుణియ — దే ఇ —ర్ధి — పరిచడ్ఢ ఇ
వివరి జంత క ఈ హిం వాయరణు గంధు బిహవడ్ఢఇ"

"పండితులచే వ్యాఖ్యానింపబడిన తరువాత వ్యాకరణ గ్రంథము అర్థ ప్రకాశము పొందునట్లు పట్టాభిషేకానంతరము ఋషభదేవుని శరీరకాంతి వృద్ధికా జొచ్చినది."

వ్యాకరణగ్రంథము వ్యాఖ్యానాపేక్షము. సమర్థుడగు పండితునిచే వ్యాఖ్యా నింపబడినచో దానిలోని అర్థము ప్రకాశమగును. సులభగ్రాహ్యమగును. స్వయం భూదేవునకు పట్టాభిషిక్తుడైన రాజును చూడగనే వ్యాఖ్యానము గల వ్యాకరణ గ్రంథము గుర్తునకు వచ్చినది. ఈ సందర్భమున ఋషభదేవుని కాంతిని కవి సూర్యునితోడనో, చంద్రునితోడనో పోల్చవచ్చును. అసలు అట్లు పోల్చుటయే కవిసమయము. కాని స్వయంభూకవికి వ్యాఖ్యానముతో కూడిన వ్యాకరణము ఉపమానమైనది.

వ్యాఖ్యానము తోడి వ్యాకరణము అర్థప్రకాశవంత మగునను విషయము సర్వజనవిదితమే కదా ! మాఘుడు శిశుపాలవధలో పాణినీయవ్యాకరణమునకు వ్యాఖ్యానమగు పస్పశమున ఉపమానముగ గ్రహించినాడు.

"అనుత్సూత్ర పద న్యాసా, సద్వృత్తి సన్నిబంధనా
రాజవిద్యేవనో భాతి, రాజనీతిరపస్పశా" (2-112)

"పస్పశము" లేని పాణినీయము వలె చారులు లేని రాజవిద్య రాణింపదు అనెను. పాణినీయము పస్పశమువంటి వ్యాఖ్యానముతో మిగుల అర్థబోధకమైనదని యెఱుగుము కాగా స్వయంభూదేవుని ఉపమానమిట సర్వదా ప్రశంసనీయమైనది

## పురప్రవేశము - వ్యాకరణము :

పట్టాభిషేక ప్రభ ఇట్లు వ్యాకరణశాస్త్రముతో ప్రకాశింపగా — పురప్రవేశ విషయమునను వ్యాకరణమునే తోడు తెచ్చుకున్నది.

భరతుడను రాజు (ఈ భరతుడు రాముని తమ్మునికి భిన్నమైనవాడు) విజయయాత్రను పూర్తి చేసికొని అయోధ్యానగరమున ప్రవేశించెను. కాని అతని ప్రధానాయుధమగు చక్రాయుధము మాత్రము అయోధ్యానగరపు సరిహద్దులలో ఆగిపోయినది. అట్లు ఆగిన విధము—

"పఢమ విహత్తి హేం తప్పురిసు జేమ్" [4 సంధి] – ప్రథమావిభక్తిలోనికి తత్పురుషసమాసము రాని విధముగా నున్నదట. తత్పురుషసమాసము ద్వితీయావిభక్తి నుండి సప్తమీ విభక్తి వరకు గలదు. కాని ప్రథమావిభక్తిలో రాదు. ప్రథమావిభక్తిలో నున్నచో అది కర్మధారయసమాసమగును. ఆ సమాస విషయమునంతయు నిట్లు ఒక్క ఉపమానముగ చెప్పినాడు కవి.

## స్త్రీ వర్ణన - వ్యాకరణము :

కవులు వివిధములగు ఉపమ ఉత్ప్రేక్షాద్యలంకారములను విరివిగా ప్రయోగించి స్త్రీల అంగాంగవర్ణన చేయుట పరిపాటి. అట్టితావులంతయును స్వయంభూదేవునకు వ్యాకరణమే అచ్చివచ్చినది. కవికే కాదు రామాయణ కావ్యప్రభావముగ్ధులమై ఉన్న మనకునూ ఈ ఘట్టమున కవిరామాయణ పాత్రలను వ్యాకరణాలంకార భాజనులను చేయుట ప్రమోదమును కూర్చునదికాక మానదు.

రామునితో సీతయు వనవాసమునకేగ సమకట్టిన ఘట్టమది. రామగృహిణి తన అంతఃపురమును వీడి వచ్చుచున్నది. ఆ మహాఇల్లాలు గడపదాటివచ్చు సన్నివేశము –

"ణం ఛందో హోణిగ్గయ గాయత్తి
ణం సద్దహో ణి సరియవిహత్తి" (23 వ సంధి)

ఛందస్సునుండి గాయత్రి, శబ్దమునుండి విభక్తి విడివడి వచ్చినట్లున్నదట్టి ఉదాత్తమగు ఉపమానమిది.

లక్ష్మణునకు సీతాస్వరూపము సుకవికృత కథవలె కనిపించినది.

"సుకఇ కహవ్వ సుసంధి సున్ధియ
సుపయ సువయణ సుసద్ద సువిద్ధయ" (౩౪ వ సంధి)

సుకవికథ వలె సుసంధియుతము. అనగా చక్కని పరిచ్ఛేదముతో కూడిన అని కావ్యపరముగా సమన్వయము.

సుసంధి - అవయవములకూర్పు అని సీత పరముగా

సునన్థియ - సవర్ణదీర్ఘాది సంధులని కావ్యపరముగా

సుపయ- మంచి చరణములు కలిగిన అని సీతపరముగా

సుబంత, తిగంతపదములతో కూడిన అని కావ్యపరముగా

సువయణ—మంచివచనములు–మంచిమాటలు పలుకునట్టి అని సీతపరము గను,

ఏక, ద్వి, బహువచనములపొగసులతో కూడిన అని కావ్యరచనా పరముగను

సుసద్ద- మంచిశబ్దములనగా-చక్కని స్వరముతో అని సీతపరముగా, మంచి వర్ణములని కావ్యపరముగా—అర్థములు–

ఈవిధముగా సుసంధి, సుసన్ధియ, సుపయ, సువయణ, సుసద్దములతో కూడి సుకవి కృత కథవలె సీత లక్ష్మణునకు తోచినది.

సీత శీలమును గూర్చి చెప్పు సందర్భమది : విద్యాధరులు సీతాదేవి ధీరోదాత్తతను వివరించు సన్నివేశము. సీత రావణుని అంతఃపురమున నున్నది. కామియగు రావణుడు ఆమె నాకర్షించుటకు విశ్వప్రయత్నము చేయుచున్నాడు. అయ్యు సీతాదేవి శీలము ఇసుమంతయు చెదరలేదు. రామాసక్తయగు ఆరామ మనస్సును పరపురుషడు ఆకర్షింప జాలక పోయెను. అది ఎట్లున్నదనగా—

"పరపురి సేహిఁణ ఉచిత్త లఁజ్జఇ
వాలే హి జహి వాయరణఁణ భిజఇజ" [44 వ సంధి]

మూర్ఖుడు వ్యాకరణమును భేదింప లేనట్లే, పరపురుషడు సీతమానసమును భేదింపలేడు సీతాదేవి మానసము నిట్లు వ్యాకరణశాస్త్రముతో పోల్చినాడు స్వయంభూ. లోకమున శాస్త్రములందెల్ల వ్యాకరణము కష్టబహుళమైనది. ధీమన్తు లకే అది దీర్ఘశ్రమ నిచ్చునది. మూర్ఖులకది ముట్టరానిది. కనుకనే కామునకు

తక్క అన్వయులకు సీత మానసము మూర్ఖుని పాలిటి వ్యాకరణముగా కవి ఉప మించినాడు.

మరియొకటి— లక్ష్మణుడు సీతను తలచు కొనుట.

"సుమర ఇవ ఐయా కరణు విహత్తివ" [50 వ సంధి]

వైయాకరణుడు విభక్తులను జ్ఞప్తికి తెచ్చుకొనునట్లే లక్ష్మణుడు సీతను జ్ఞప్తికి తెచ్చుకొనెను. వైయాకరణునకు విభక్తులు చాల ప్రధానమైనవి. లక్ష్మణునకు సీతయు అట్టిదే. కాగా ఉపమానము సాభిప్రాయమైనది.

వేరొకటి— రావణుడు సీతను సమీపించు ఘట్టమది.

"ణావయి దీహ సమాసు విహత్తి హె" [50 వ సంధి]

దీర్ఘసమాసము విభక్తి చెంతకు వచ్చునట్లు రావణుడు సీతను సమీపించెను; విభక్తి చెంతకు వచ్చిన సమాసము విభక్తికే లోబడును. ఇట రావణుని స్థితియు అంతియే.

రావణుని స్థితి నిట్లు చిత్రించిన కవి రావణపత్నియగు మండోదరిని గూర్చి చెప్పు సందర్భమున ఆమెకుగల ఆధిక్యత గోచరించు రీతిలో వ్యాకరణము తోడి ఉపమానమును చెప్పినాడు. సవతులచే పరివేష్టింప బడిన మండోదరి

"పఢమ విహత్తివ సేస విహత్తిహి
ణేఉర హార-దోర-పాలన్మెహి" [49 వ సంధి]

ప్రథమావిభక్తి పేరీతిగా తక్కిన విభక్తులలో ప్రాధాన్యము గలిగియుండునో ఆరీతిగా సవతులలో మండోదరి ప్రకాశించినదట.

నాయక. ప్రతినాయకుల పత్నులగు సీత, మండోదరులే కాక, రామాయణ కథకు సూత్రధారిణి యనదగిన కైకయు వ్యాకరణము వలెనే కాన్పించినది కవి సృష్టికి, రాముని దృష్టికి.

వనవాసముమాని అయోధ్యకు మరలి రమ్మని రాముని అర్థించు ఘట్టమది. తనను చేరవచ్చు కైక రామునకు

"సుపయ, సుసంధి, సుణామ వయణ-విహత్తి, విహూసియ
కహ వాయరణు హో జేమ్ కొక్కయ ఏంతి పదీసియ."

[24 వ సంధి]

మంచిపదము, చక్కని అవయవముల పొందిక, చక్కని నామము కలిగి, మంచిమాటలతో, విభిన్నమగు భక్తిగలిగి వ్యాకరణము వలె కనిపించినది కైక. తనకు గల వ్యాకరణదృష్టిని కవి రామునకును ఆపాదించినాడు—

**భోజనక్రియ - వ్యాకరణము -**

స్త్రీలే కాదు. స్వయంభూదేవుని భోజనమును వ్యాకరణ మయమే. భోజన సమయమందయిన వ్యాకరణమును మరువజాలని వాడీ రామాయణకర్త.

"వాయరణన సహాఇ — సవిజ్జణ ఉ— [26 వ సంధి] — ఆ భోజనము వ్యాకరణము వలె వ్యంజనయుక్తమై శోభిల్లుచున్నది. వ్యంజనమనగా పక్వాన్నము. వ్యంజనములనగా హల్లులు.

**వస్త్ర వర్ణన - వ్యాకరణము :**

భుజించు పదార్థములే కాదు. ధరించు వస్త్రములు కూడ వ్యాకరణము వలెనే తోచినవి కవికి.

"భిణ్ణ విలేవణ్ణ దిణ్ణ ఇదేవంగ ఇవద్ధయి
సాలంకార ఇణం సుకఇ కియఇ సుఇసత్థయి
అహ— సంమత్త ఇవాయరణ ఇవ." [26 వ సంధి]

దేవాంగములను పేప గల ఆవస్త్రములు సుకవి క్రియవలె సాలంకారములు. వ్యాకరణము వలె పరిపూర్ణములు.

**మాలాకారులు - వ్యాకరణము :**

మాలాకారులు వసించువీధిలోనికి వచ్చిన స్వయంభూకవికి నానాసూనవితాన వాసనలు సోకలేదు. వ్యాకరణమే గోచరించినది.

"కత్థ ఇవన్మాలా హార—సన్ద ఉ
ణం వాయరణ—కహ ఉ సుత్తత్థఉ." [45 వ సంధి]

మాలాకారులు గల ఆవీధి కథవలె, వ్యాకరణమువలె "ససూత్రితమై" యున్నదట. సూత్రముతో కూడి ఉన్నదని భావము.

కథలో కథాసూత్రము. సూత్రకథ— అను వ్యవహారము.
వ్యాకరణము—లో—సూత్రములు.
మాలను పూలకట్టుటకు సూత్రము కావలయును,

ఈ సూత్రశబ్ద ప్రయోగము శబ్దార్థములపై కవికి గల విద్వత్తును వ్యక్తము చేయుచున్నది.

## గృహప్రవేశము - వ్యాకరణము :

అంగ, అంగదులను పీఠులు రావణునింట ప్రవేశించు విధము—

"తం దహవయణ ధరుతే కుమార మణితోరణ దారేలహి
వర వాయరణు జిహ అవుహప ఇష్టా పచ్చాహారహి" [72 వ సంధి]

ప్రత్యాహారముల ద్వారా వర్ణములు ఉత్తమవ్యాకరణములోనికి ప్రవేశించినట్లు అంగ, అంగదులు మణితోరణద్వారము గుండా రావణుని గృహములోనికి ప్రవేశించిరట.

## లక్ష్మణుని మూర్ఛ - వ్యాకరణము :

రామాయణమున లక్ష్మణుడు మూర్ఛిల్లినఘట్టము రామునికి కాళ్ళాడనిస్థితి యైనట్టిది కవికి మాత్రము వ్యాకరణమే తోడై నిలచినది. రావణుడు "శక్తి" అను ఆయుధముతో లక్ష్మణుని కొట్టగా – ఆశక్తి "సద్దో ఇవ సవ్వ ఏవిహత్తి ఏ" [67 వ సంధి] విభక్తులు శబ్దముల నన్నిటిని తమ ప్రభావమునకు లోనగునట్లు చేయువిధముగా ఆశక్తి లక్ష్మణుని తన ప్రభావమునకు లోనగునట్లు చేసెను.

## రాజ్యవర్ణన - వ్యాకరణము :

విరాధితుడు తన రాజ్యమును గూర్చి వివరించు సందర్భమున– రాజ్యము వ్యాకరణము నెన్నియో విధముల పోలియున్నదని కవి వర్ణించెను.

"వాయరణు జేమ జంపుజ్జణీఉ
వాయరణు జేమ స– విసర్గణీఉ
వాయరణు జేమ ఆయమణిహాణు
వాయరణు జేమ ఆఏసథాణు
వాయరణు జేమ అథ్యవ్యహంతు
వాయరణు జేమ గుణవృద్ధిదేత్తు
వాయరణు జేమ విగహసమాణు
వాయరణు జేమ సంధిజ్జమ-ణు

వాయరణు చేమ అవ్వయణివాఉ
వాయరణు జేమ కిరియా–సహాఉ
వాయరణు జేమ పరలోపకరణు
వాయరణు జేమ గణ–లింగ–సరణు" [9 వ సంధి]

| **వ్యాకరణమున** | | **రాజ్యమున** |
|---|---|---|
| వర్ణాగమము | – | ద్రవ్యాగమము, రాజ్యాగమము |
| వర్ణా దేశము | – | రాజ్యశాసనమున కార్యములు నాదేశించుట |
| | – | ఆజ్ఞాపించుట |
| అర్థధారణ | – | ధనవిషయమున జాగ్రత్త |
| గుణవృద్ధి | – | మంచిగుణములు, అభివృద్ధికలిగియుంట |
| సంధులు | – | యుద్ధ సంధులు |
| క్రియలు | – | క్రియా సహాయులగుట |
| వర్ణ లోప | – | పరులు (శత్రువులను లోపింపచేయుట) |

ఈరీతిగా వ్యాకరణపరిభాషతో రాజ్యతంత్రము నందలి వివిధవిషయములకు సామ్యమును కూర్చి కవి వ్యాకరణము నందు తనకుగల మక్కువను నిరూపించు కొనెను.

### యుద్ధవర్ణనము - వ్యాకరణము :

స్త్రీవర్ణనము నందు వలెనే యుద్ధవర్ణనమునను ఈకవి పెక్కు తావుల వ్యాకరణముతో పోల్చి చెప్పెను. మచ్చునకు రెండు : విద్యాధరుల లంకేశ్వరుల యుద్ధమున వీరులు–

"ఛిందంతి మహారహ ఛత్తధయఇ
వఇయా గరణవ వాయరణపయఇ" (14 వ సంధి)

వైయాకరణుడు వ్యాకరణమున పదములను భేదించునట్లు వీరుడుయుద్ధరంగమున రథ,ఛత్ర, ధ్వజాదులను ఛదించు చున్నాడనెను. అట్లే–

లంకాసుందరి, హనుమానుల యుద్ధమున, లంకాసుందరి
"సద్దసలా ఛక్కనపతమావిహ త్తి ' వ సంధి)

ప్రథమావిభక్తి శబ్దము మీదికి వచ్చునట్లు హనుమానుని మీదికి వచ్చినదట ఏశబ్దము మీదికైనను ప్రథమావిభక్తి నిర్భయముగా వచ్చి చేరుటను కవి ఇట సూచించినాడు.

## పాత్రల వ్యాకరణ పాండిత్యము :

స్వయంభూదేవుడే కాక అతని పాత్రలును వ్యాకరణజ్ఞాన సంపన్నులు కాగా ఆయా పాత్రలు విషయవివరణము చేయు పట్టుల తమవ్యాకరణపాండితిని ప్రదర్శించు చుందురు. లక్ష్మణుడు, అంగదుడు అట్టివారిలో ముఖ్యులు.

**లక్ష్మణుడు :** రావణునితో సంధిప్రయత్నములు సాగించు రామునితో లక్ష్మణుడు – అన్నా! సంధివలదు. శరసంధానము చేయుము. యుద్ధమునకు వెను కాడుచు సంధిచేయ గోరునట్టి ఓ! విహీనములగు మాటలకు నేను బహుదూర వర్తిని ఎట్లందురా.

"వాయరణు సుణంత హుం సంధి కరంతుహుమ్
ఊదంతాయి – ణి కా ఉ జిహ" (2 వ సంధి)

వ్యాకరణము నేర్చి సంధి చేయబోవు వానినుండి ఊదంతాది నిపాతము లెట్లు దూరముగా బోవునో – అట్లు – అనును.

ఊదంతాది నిపాతము లనగా అవ్యయములలో ఆద్రవ్యవాచకము లయిన ప్రాదులకు చాదులకు నిపాతములనిపేరు. అందు ఓకారాంతములకు ప్రగృహ్య సంజ్ఞ కలదు వానికి అచ్చు పరమగునపుడు సంధి రాదు. ఈ వ్యాకరణవిషయమును లక్ష్మణుడు తనకు ఉపమానముగా గ్రహించినాడు.

అన్నయగు రాముని తోడనే గాక రావణునకు పంపిన సందేశముననులక్ష్మణుని పాండిత్యము పరిమళించినది.

ఓ, రావణా! నీవు ఘీంకరించు ఏనుగవయిన

"నేను మృగేంద్రుడ నయిన సింహమును .." ఇత్యాదిగా కొన్ని ఉపమానములు చెప్పుచు చివరకు ఇషాంతు హుం చ – సద్ధు, తహిం సోసమాసు" (4వ

ంధి) – నీవు ‘చ’ శబ్దమైనచో నేను నీపాలిట సమానమునగుదును – అనును – మానము చేయునెడ ‘చ’ కారము లోపించును–

అట్లే నీవు నశించుటయు తథ్యమని హెచ్చరిక ఇది.

**అంగదుడు :** రాముని రాయబారిగా అంగదుడు సంధికై రావణుని యొద్దకు వెళ్ళెను. రావణుడు సంధికి అంగీకరించలేదు. ఆ విషయమును అంగదుడు రామాదులకు వివరించు సన్నివేశమున

"సో రావణు సిద్ధణ కర ఇ దేవ
సహుం సరేణ అమీ- ఈయూరు జేమ్బు." (సంధి – 15)

‘అమీ’ శబ్దము సందలి ఈకారము సంధికి అంగీకరింపని విధమున రావణుడు సంధికి సుముఖుడు కాలేదని అంగదుడు రామునితో చెప్పెను. ఇచట అమీ[2] శబ్దము వంటివాడు రావణుడు. తన వ్యాకరణ పాండిత్యమును పాత్రల ముఖమునను ప్రకటించుట స్వయంభూకవికి ముచ్చట.

వ్యాకరణ విషయముల నింతగా ఉపమానములుగా గ్రహించి నేర్పు వెల యించిన ఈ కవి ప్రకృతినుండియు పరమరమణీయములగు ఉపమానములను కూడ నెన్నిటినో తనకవితలో కూర్చియుండెను. అట్టి ఉపమానములలో నొకటి విశేషము ఆంధ్రుల మనము నలరించునట్టిదిగా నున్నది. ఆ ఉపమానము ‘రిట్ఠ ణేమి చరి ఉ’ నందలిది.

పంచపాండవులు, ద్రౌపది, కుంతి– హస్తినాపురికి పయనించుచున్నారు. ఆ దృశ్యము ఈ కవికి- ఏడుపాయలై సాగరమున కలియబోవు గోదావరిని జ్ఞప్తికి తెచ్చినది.

సంచల్లై సట్టయి పురవరహో
గొయావరి ముహ ఇమ్ వసాయరహో" (సంధి 21)

ఈ ఉపమ కవికి గోదావరి ప్రాంతముతో గల పరిచితిని సూచించుచున్నది. ఈ కవి కర్ణాటకుడని చరిత్రకారుల మాట. కన్నడసీమను, తెలుగునేలను రాష్ట్రకూట రాజవంశీయులు పరిపాలించు యుగమునకు చెందినవా డీకవి. ఆ నాళ్ళలో అక్కడ [illegible] జైనమతము ప్రబలియుండినది. కన్నడీయుడైన ఆ ప్రాకృతకవికి ఆంధ్ర [illegible] గోదావరి తెలియుటకు నదీ సంబంధమైన ఈ ఉపమ సాక్షము.

కావ్యములో నదుల ప్రస్తావన భారతీయకవితా సంప్రదాయము. నది ప్రావిత్ర్యానికి ప్రతీక. కాగా కావ్యమును పవిత్రమైన నదితో పోల్చుట మన వారికి పరిపాటి. రామాయణమును గంగాది మహానదులతో పోల్చుట, ఆ కావ్యము నదుల వలనే భువనమునకు పుణ్యము కూర్చునదిగా చెప్పుట జరిగినది కవి సృష్టిలో. స్వయంభూకవియు ఈ గోత్రమునకు చెందినవాడే.

తన రామకథా కావ్యపు ఎత్తుగడలో స్వయంభు ఆ కావ్యమును కమలముతో పోల్చినాడు. ఇది జైనమత ప్రభావము. పద్మమే ఈ సృష్టికి మూల కారణమని జైనుల నమ్మిక. సృష్టికి మూలమైన అవతార పురుషుడు కాబట్టి రాముణ్ణి వారు పద్ముడు అంటారు. కాగా రామాయణానికి పద్మచరిత్రమని పర్యాయ నామం. అపభ్రంశ ప్రాకృతంలో పద్మచరిత్ర 'పఉమచరిఉ' అయింది.

తన 'పఉమచరిఉ' కావ్యానికి అతడు కమలం సాటువ తెచ్చాడు. దీర్ఘ సమాసాలు తన కావ్యరూపి కమలానికి నాళము, శబ్దములే దళములు అనగా రెకులు. అర్థమనే పరాగముతో సువాసితమై, విద్వాంసులనే భ్రమరములు తన కావ్యకమల రసపానం చేస్తారన్నాడు.

> "దీహర సమాసణాలం సద్దదళం కే సరుగ్ధవియం
> వుహమహుయర పీయురసం సయమ్భుకవ్వుప్పలంజయ ఉ"
>
> 1—7

తన కావ్యాన్ని కమలంగా భావించిన ఈ కవికి కమలానికి జనిస్థానమైన జలం గుర్తుకు వచ్చింది. జలమును పట్టి దానికి ఆకరమైన 'నది'. భావవ్యాపన. అందుతో అతనికి తన రామ కథా కావ్యము నదిగా భాసించింది. ఆ సందర్భమున ఆ సారస్వత పట్టభద్రుని జతనమున పరిఢవిల్లిన ఉపమ పూర్ణోపమ స్థాయి అందినది.

రామకథారూపినదితో—

అక్షరముల విన్యాసమే – సుందరజలసమూహము
అలంకారములు, ఛందస్సు – దేపలు
దీర్ఘ సమాసములు – ప్రవాహములు
సంస్కృత ప్రాకృత భాషలు – ఉభయతటములు.

ఈ తటములను ఒరసుకొని దేశభాష అనే జలప్రవాహము ప్రవహించు చున్నది.

అర్థబహుళత — తరంగములు
ఆశ్వాసములు — తీర్థస్థానములుగా
రామకథ — నదీ గౌరవమును సంతరించుకున్నది.
"రామకహా జ ఇ ఏహ కమాగయ
అక్ఖర వాస జలోహ మణోహర
సు అలఙ్కార ఛందమచ్ఛోహర
దీహసమాస - పవాహ వఙ్కియ
సక్కయపాయయ పులిణాలంకియ
దేసీభాసా ఉభయ తడుజ్జల
కవిదుక్కర ఘణసద్దసిలాయల
అర్థవహల కల్లోలాణిట్ఠియ
ఆసాసయ పమతూహ పరిట్ఠియ
ఏహ రామకహ సరి సోహంతి. (1-2-1-6)

రామకథను నదితో పోల్చడమే కాక స్వయంభూతన కావ్యంలో నదుల వర్ణన ప్రత్యేకంగా చేశాడు. నదుల ప్రస్తావన ఈ కవి మెచ్చిన ఘట్టాల్లో ఒకటి అనుకోవచ్చు.

నదులు, సముద్రాలు, వాటికి సంబంధించిన కవి సమయాలు స్వయంభు తన రచనలో అనేక పర్యాయాలు ఉపయోగించాడు.

కైక స్వయం వరానికి వివిధ దేశాధీశులు వచ్చారని వర్ణించే సందర్భంలో 21వ సంధిలో—

థత్తా। తాహే సయంవరె మిలియవర
పరివాహణ హేమప్పహపముహ
ణా ఇంసముద్ద - మహాసిరి హేంధియ
జలవాహిణి - పవాహ సమూహ

అంటూ వర్ణించాడు.

సముద్ర మహాశ్రీ సమ్ముఖానికి నానా ప్రవాహ రూపులగు నదులన్నీ వచ్చునట్లు ఆమె స్వయం వరానికి హరివాహన, హేమప్రభాది ప్రముఖులనేకులు వచ్చిరి. సముద్రాన్ని పురుషునితో నదులను స్త్రీలతో పోల్చడం పరిపాటి. కాని ఇక్కడ కైకేయిని సముద్రంతోను, స్వయంవరానికి వచ్చిన రాజులను నదులతోను పోల్చినట్లయింది, ఇదొక ప్రత్యేకత.

ఉపమానములుగా నదులను స్వీకరించు ఘట్టములు కొన్ని. శూర్పణఖను ఖరదూషణాదులు దొంగిలించుకొని పోయిరను వార్త విని రావణుడు కోపారుణ నేత్రుడైనాడు. సంరంభముతో ఖరదూషణులను పట్ట బోయినాడు. ఆ సందర్భమున మందోదరి వచ్చి అతనిని ఆపినది. అది ఎట్లున్నదనగా యమునానది గంగానదీ ప్రవాహమునకు అడ్డు నిలిచినట్లున్నదన్నాడు.

"కరేధరి ఏతామమందోవరి ఏ
ణంగంగావాహు జఉణసరి ఏ" 12వ సంధి—

గంగయమునలు కలిసి ప్రవహించు మనోహర దృశ్యమును కూడ మరొక ఘట్టమున ఉపయోగించుకున్నాడీకవివరుడు. నీలవర్ణుడగు రాముడు, బంగారువన్నె వాడగు లక్ష్మణుడు కలిసి ప్రయాణించుట—గంగాయమునలు కలిసి ప్రవహించుచున్నట్లున్నదట.

లక్షణరామహుం ధవలుజ్జల కసణసరీరఇం
ఏక్కహింమలియ ఇం
ణంగంగాజఉణహింణేర ఇం. 28వ సంధి.

వివాహాది శుభసమయాలలో చదివే చూర్ణికలో నదులను పర్వతాలను పేర్కొను ఆచారము నేటికినీ కలదు. స్వయంభు రామాయణంలో వనమాల అను కన్య లక్ష్మణుని వరించినది. కాని అతడు లభింపలేదని ఆత్మహత్యకు తలపడినది. ఆ సందర్భమున ఆమె విలపించుచు వనదేవతలను, దశ దిశలను, సంబోధించుచు, గంగ, యమున, సరస్వతులను కూడ పేర్కొన్నది.

'గంగాణఇ, జఉణ,-సరస్సఇహో' —29వ సంధి

ఉపమానంగా నదులను గ్రహించడంతో పాటు స్వయంభు గంభీర, నర్మద, గోదావరి, తపతి, కృష్ణ, తుంగభద్ర, కావేరి, కామసారము, క్రౌంచ, రేవానదుల

స్వరూప స్వభావములను మనోహరముగ వర్ణించినాడు. ఈ వర్ణన సీతారామ లక్ష్మణుల సంచారమును పురస్కరించుకొని.

**గంభీర :-** గంభీర అనునదిని ఆతడు ఏనుగుతో పోల్చినాడు. రాముడు పాదయాత్ర ప్రారంభించికొలది దూరమేగు సరికి గంభీరానది తగిలినది.

"ఆ నది అతివేగముగా తిరుగాడు మత్స్యములతో నిండి యున్నది. ఫేనధారతో కూడిన జలకణ హిమకణములు ఎగిరిపడుచున్నవి. గజశిశువులతో తరంగములు ఆందోళితములగు చున్నవి. జలప్రవాహము కమల సమూహముతో నిండియున్నది. తెల్లని హంసలు రెక్కలు విప్పుకొని వానిపై ఆడుచున్నవి. కెరటముల తీవ్రతచే సుడిగుండము లేర్పడుచున్నవి. వనగజముల సమూహముతో ఆ నది శోభితమైయున్నది. అధికమగు ఫేనము రమ్యముగ కానవచ్చుచున్నది. ఆ నది మహాగజమువలె క్రీడించుచున్నది తూలుచూ, పడుతూ, లేస్తూ, మునుగుతూ. పరిగిడుతూ ప్రవహిస్తున్నది. మొసళ్లతో, పాములతో భయంకరమై దుష్ప్రవేశ మయిన ఆ నదిని రాముడు చూచెను.

ఆనదిని చూచి రాముడు తనసేనను వెనుకకు పంపి వేసెను. సమరమున సమర్థుడగు రాముడు ఆ తరువాత ఆ భయంకర మహానదిలో ప్రవేశించెను. అతని చేతిలో సముద్రావర్త వజ్రావర్త ధనస్సులున్నవి. సీత అతని వామకరమున నున్నది. ఆస్థితిలో ఆమె కమలస్థిత లక్ష్మీవలె ప్రకాశించినది. రాముడామెనట్టే పట్టు కొని నది అవలి ఒడ్డునకు చేర్చెను.

"అణ్ణు విధోవంతరు జాఇజామ్
గంభీర మహాణఇ దిట్టతామ్
పరిహచ్ఛ – మచ్ఛ – పుచ్ఛచ్ఛలంతి
ఫేణావళి తోయ తుసార దేంతి
కారండ డింభ డుంభియ సరోహ
వరకమల కరంబియ జలపవహ
హంసావలి పక్ఖసముల్లసంతి
కల్లోలవేల ఆవత్తదింతి
సోష ఇ బహు వణగయ జూహాఓహియ
గంభీర పింత దరి సంతి అహియ

ఉచ్ఛలఇ వలఇ పడిక్ఖ లఇధాఇ
మల్హంతి మహాగయ – కీలణాఇం॥
ఆహార – పయర – రఉద్ధసా సంణయణ కడక్ఖియ
దుత్తర – దుప్పఇ సార ణందుగ్గ ఇదుప్పేచ్ఛియ"

23 సంధి – 13.

## నర్మద

గంభీరానది దాటిన తరువాత రాముడు దర్శించిన నది నర్మద. ఆనదిని చూచుట తోడనే మనస్సుకు, నేత్రములకు ఆనందమును కలిగించినది.

ఏనుగులతో మొసళ్లతో కూడిన దాని రెండుతటములు తడతడమను శబ్దము తో తరంగములు విరిగిపడుచు ఉభయ తటములను తీవ్రముగా వచ్చి తాకుచున్నవి. ఆధ్వని అతి భయంకరముగ వినవచ్చు చున్నది. ఆధ్వనిని విని చకోరములు అచ్చట నుండి ఎగిరిపోవుచున్నవి. అశ్వములు ఇకిలించుచున్నవి. గజములు ఘీంకరించుచున్నవి. ఉత్తమగజముల మదజలముచే ఆ నీరు నిండియున్నది కస్తూరీ మిశ్రిత మధుజలములు ప్రవహించు చున్నవి. గంధర్వులు, దేవతలు, పదుగిడు మందిరి సంతుష్ట మనస్కులు ఆనదికి అంజలి ఘటించు చున్నారు వృషభములు మనోహరముగా రంకెవేయు చున్నవి. వాటికొమ్ములతో కమలములు తగులుకొని మనోహరముగ నున్నవి. భ్రమరములా కమలముల కేసరములతో ఉదా[illegible] యున్నవి ఆకేసరములు జినేశ్వరుని వర్ణముతో సమానమై శోభిల్లుచున్నవి.

సీతాలక్ష్మణులతో రాముడా నీటి యందు దిగెను. ఉపకారపరురాలగు శాసన దేవి వలె ఆ నది వారిని దాటించినది. (శాసనదేవి జైనుల దేవత).

ఈ నర్మదానదీ వర్ణనమున స్వయంభూదేవుడు ముక్తపదగ్రస్తమును గ్రహించి రమణీయముగా వర్ణించినాడు.

"తాణంతరే ణమ్మయ దిలుసరి
సరిజణ మణ ణయణాణందకరి
కరి మకర కరాహయ ఉహయతడ
తడ యడ పడంతి ణం వణ్ణపుడ . .

ఒడ ఫేమ ణిణా ఎం గాథ భయ
ఫస ఫయ సముట్టియ చక్కవాయ
హంస హింసియ గజ్జియ మత్తగయ
గసపర అణపరయ విసట్టపయ
పయ పుక్కార కంపియ వహ ణ మహు
మహు యర రుణ్ణంతి మిలంతి తహు
తహో దాఇయ గంధవ పవహ గణ
గణ భరియ కరంజలి తుట్టమణ
మణ హర ఢేక్కారము అంతి బల
బల కమల రంబియ సంగదల
దలే భమర పరిట్ఠియ కేసరహో
కేసరణిఉ ణవరజిణే సరహో

ఘత్త

తో సీరాఉహ సారంగధర
సహంగియ ఏసలిలేప ఇటణక
ఉవయారు కరేప్పిణు రేవయేవ
ణంతాపియ సాసణ దేవయవ ॥ 27 వ సం.

**తపతి - తృప్తి**

నర్మదను దాటి రాముడు, సీత, లక్ష్మణులు తపతీ తీరమును చేరిరి – దాహ సంతప్తులైనవారు ఆ నదీ జలములను త్రాగిరి. సూర్యునిచే సంతప్తమయిన ఆ నీరు దుష్టునిచే పీడితుడయిన కుటుంబివలె ఉష్ణముగ నున్నది. సూర్యకిరణములతో మిశ్రిత మయినప్పటికిని రామాదులా జలములు చేతులతో తీసికొని త్రాగిరి. కాని వారికా నీరు రుచింపలేదు ప్రీతికరములు కాలేదు. అజ్ఞానికి జినవరుని వచనము ప్రీతి కలుగని విధముగా ఆ నీరు రామాదులకు ప్రీతికరములు కాలేక పోయినవి.

"విణుఘవే తావిపరా ఇయఖం
నిరసలిలు పియేంతి తిసా ఇయఖం
ణవరుణ హఉ రవియర – తావియఉ
కుడుమ్బువ ఖల సంతా వియఉ

ఘత్తా

విణయర – వర – కెరణ – కరమ్బియడ
జాలులేవి ఘవిహిం పరిచుం వియడ
పఇసంతుణ భావఇ ముహహో కెహ
అణ్ణాణహో జణవర – వయణుజహ 27 సంధి.

**గోదావరి :–** తపతినిదాటి వనములను సంరక్షించి వచ్చుదారిలో రామ లక్ష్మణులకు గోదావరినది తారసపడినది.

ఆ నదిలో చేపలు అధికముగా తెర్లియాడుచున్నవి. 'శిశుమారు' అనే చేపలు ఘురఘురమను ధ్వని చేయుచున్నవి. ఏనుగులు, మొసళ్ళు మునుగునప్పుడు శబ్దము పుట్టుచున్నది ఫేన సమూహము మండలముగు చేయుచున్నది కప్పల ధ్వనితో ప్రతి ధ్వనించుచున్నది తరంగములు ఉద్వేగముతో లేచిపడుచున్నవి. ఉద్ఘోషించుచున్నవి. ఆ నది చంద్రుడు, శంఖము, కుందకుసుమముల వలె ధవళవర్ణయగుచున్నది. కారండవములు ఎగురుచు ఆడంబరముగా ధ్వని చేయుచున్నవి. జలప్రపాతము, స్ఖలనము – ఖల ఖల ధ్వని చేయుచు రాళ్ళపై సర సర మనుచు నది ప్రవహించుచున్నది. వలయములనే కంకణములతో కుల పుత్రియు ధాత్రీ రూపసన వధువు వలె ఆ నది ప్రియుడగు సముద్రుని ఎదుట ముక్తాహారమునకై తన దక్షిణ హస్తమును చాపినదా అనునట్లున్నది.

ధోవంతరిఁ మచ్ఛు త్తల్లదేంతి
గోలాణ ఇ దిట్ఠ సముప్వహంతి
సుంసు అర ఘోరఘురఘురహురంతి
కరిమయరడ్డోహియ డుహుడుహుంతి
డిండీర సండ మండలి ఉదేంతి
దద్దుర యరడియ దురు దురు దురంతి
కల్లోలుల్లోలహిం ఉవ్వహంతి
ఉగ్ఘోసఘోస – ఘవ ఘవ ఘవంతి
పడిఖలణ వలణ ఖల ఖల ఖలంతి
ఖల ఖలియ ఖలక్క ఢక్క దేంతి
ససిసంఖ కుంద ధవలోజ్ఝ రేణ
కా రండుడ్డావియడంబ రేణ

ఫేణావలి వంకియ వలయా లంకెయ
ణంసవిహ కులవహా అహే తణియ
జలజీహి భత్తారవహో మోత్తియహారవహో
వాహపసారియ దాహిణియ॥ 31వ సంధి.

కృష్ణవేణి :- గోదావరిని దాటిన పిమ్మట వారు కృష్ణానదిని దాటిరని వక్కాణము. కృష్ణవేణి స్మరణ నామ మాత్రము.

'తం కణ్హవణ్ణ — ణఇపుపివిగయ' ౩౨వ సంధి

క్రౌంచనది :- కృష్ణనుదాటి వారు క్రౌంచనదిని చేరవచ్చిరి. ఆ నది సుందరి కామిని మంద గమనముతో వెడలు రీతి ప్రవహించుచున్నది —

తహో దండయ వణహో అగ్గ పదీసఇ జలవాహిణి
ణామేంకోంచణఇ ధిరగమణ ణాఇంవరకామిణి॥ ౩౨వ సంధి

6 కామసారము :- క్రౌంచనదిని దాటి రామ లక్ష్మణులు ఒక భీషణ వనమును ప్రవేశించిరి. ఆ వనములో వారికొక విశాలమయిన నది కనిపించినది. దాని పేరు కామసారము. ఆ నది తన వక్రగతితో, సుడిగుండముల విభ్రమముతో, విలాసినీ స్త్రీవలె ప్రకాశించుచున్నదని కవి వర్ణన.

తహితేహణ వణే కామసర
జలవాహిణి వి ఉ ల విహావఇ
వంకవలయ విబ్భమ గుణోహి
సరిపోధ — విలాసిణీ ణావఇ॥ ౩౨వ సంధి

తుంగభద్ర :- ఆ తరువాత రామ లక్ష్మణులు చూసినది తుంగభద్ర అను పేరు గల మహానదిని. అది ఏనుగులతో, మత్స్యములతో భయానకమై యున్నది. సంధ్యాకాలమున సూర్యకిరణములను సహింపలేక దాహముతో తన నాలుకలను సముద్రుని వైపువకు చాపుచున్నట్లున్నదట.

పుణదిట్ట మహాణఇ తుంగభద్ద
కరిమయర — మచ్ఛ ఓ హరర ఉద్ధ
అసహంతే వణదవ పవణఝుడ

దూసహ కిరణ ది వాయరహో
ణం సగ్గ్హో సుట్టు తిసాఇఏణ
జీహప సారియ సాయరహో॥"

**కావేరి :-** లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు విశల్యను (సంజీవిని) తెచ్చుటకేగిన హనుమానుడు భామండలుడు మున్నగు వారిచె మలయపర్వతము దాటిన తరువాత కావేరీ నది తగిలినది, వారానదిని మహాకవి ఈ కథను రెండు భాగములు చేసినట్లుగా రెండు భాగములుగా చేసి దాటిరట.

తంమేల్ల విరహ సుచ్చరియ గత్త
ణ వి సద్దే అ సరి కావేరి పత్త
వాలఇయ దిహంజేవిణ రవరేహి
మహాకవ్వే - కహాఇవక ఇవరేహి. '-' 69వ సంధి

కావేరీ నది రెండు పాయలుగా ప్రవహించడాన్ని కవి ఇలా చమత్కరించాడు.

ఇన్ని నదులను ఇన్ని తీరుల వర్ణించిన స్వయంభూ దేవుడు రేవా నదిని వర్ణించే సందర్భంలో వసంతకాలంలో ఆ నది "నదీరూప బాలిక" వలె ఉన్నదని సావయవరూప కాన్ని కూర్చాడు. నర్మద అనే పేరుతో ఒకసారి రేవా అనే పేరుతో ఒకసారి నర్మదను కవి వర్ణించడం విశేషం.

కల కల మనే జల ధారలు ఆమె నూపురఝుంకారము.
కాంతిమతి అయిన ఒడ్డు ఆమె కప్పుకొనే వస్త్రము (ఓఢనీ).
లేచి పడే కెరటాల చప్పుడు ఆమె కంకణ ధ్వని.
నీటిలో ఏర్పడే ఆవర్తములు ఆమె త్రివళి.
ఆ నీటిలోని ఏనుగు కుంభస్థలము లామె స్తనములు.
ఒడ్డున కొట్టుకుని ఏకమయ్యే ఫేనము హారములు.
జలచరముల యుద్ధములతో రక్తవర్ణసిక్తమైన నీరు ఆమె తాంబూలము.
మద మాతంగముల మదజలములు గలిసి నల్లని నీరు ఆమె కాటుక.
పై నుండి క్రిందికి దుమికే తరంగములలోని రంగులు ఆమె బాహు మూల రుచులు.

ఆ నీటిని ఆశ్రయించిన భ్రమర సమూహము ఆమె కేశ కలాపము.

ఈ విధమగు అలంకారములతో తన ముఖాన్ని చూపి వెళ్ళిపోతున్న రేవా నదిని చూచి మహేశ్వరునకు, లంకా పతికి కూడా మోహము జనించినది

నదిని కన్యామణిగా మహేంద్రునికి కూడ మోహము జనించు రీతిగా వర్ణించిన నేమ్ప స్వయంభూ కవిది.

ణమ్మయా ఏమయ రహ రహో ణ త్తిఏ
ణాయింప సాహణుల ఇడ ఉరస్తి ఏ
ధవ ధవంతి జేజల పబ్భారా
తేజిణాఇం ణేఉర ఝుంకారా
పులిణ ఇం జాఇం వేరి సబ్బాయఇం
తాఇంజే ఉద్దాంగా ఇంణం జాయఇం
జంజలు ఖలఖ వలఇ ఉల్లోలఇ
రసణా దాముతం జిణం ర ఖు
జే ఆవత్త సభుట్టియ చంగా
తే జిణాఇం తణు తివలి తరంగా
జేజల హస్థి కుంభసోహిల్ల
తేజిణా ఇం థణ అదే దుమ్మిల్లా
జోడిండీర ణియరు ఆందోలఇ
ణావఇసోజే హారు రఖోలఇ
జంజలతుర రణ ఇంగి ఉపాణిఉ
తంజిణాఆం తాంబోలు సమణిఉ
మత్తహాస్థి మయ వహ లిఉ జంజలు
తజిణా ఇం కిఉ అఖిహి కజ్జలు
జాఉత రంగిణి ఉ అవర జోహఉ
లాఉజి భంగరా ఉణం భ ఉహఇ
జావుధమర — పంతిఉ అల్లిణఉ
కేసవాలి ఉ షా ఉణం దిణ్ణఉ

14వ సంధి — 3వ ధత్తా

ఘత్తా

మజ్ఝె జాంతి ఏ మహుందర సంతి ఏ మాహే సరలం రేప ఈవహు
మోహుప్పా ఇఊ ణంజరు లాఇఉ తహుం సహస కెరణ దహగీ పహుం

స్వయంభు వర్ణించిన నదులలో పెక్కునదులు దక్షిణాదికి చెందినవి ఉత్తర దక్షిణ దేశములకు మధ్యగ వింధ్యాచలమును హద్దుగ భావించుట ఆ నాటికే వ్యవహారములో ఉండినట్లు ఈ కవి వచనము ఉన్నది. నదులను ఉపమానములుగా స్వీకరించుట నదులను వర్ణించుట ఈ కవి మనస్సు కెక్కిన విషయములు

నదులనే కాక పర్వతములను కూడ కథా భాగమున ఉపమానములుగ స్వీకరించుటలో ఈతనికీతడే సాటియనవచ్చును. ఒక్క ఉదాహరణము.

మండోదరి సీతతో సంభాషించునెడ ఇరువురి అభిప్రాయములు భిన్నమ్ములగుటలో వాగ్యుద్ధ మేర్పడి తీవ్రతర మయినది అప్పటున హనుమానుడు వచ్చి వారి నడుమని నిలిచినాడు. ఆ సన్నివేశములో ఆతడు ఉత్తర దక్షిణ దేశముల మధ్య నిలచిన వింధ్యాచలము వలె ఉండెనట

"మందోయరి — సీయా ఏవిహిం
కలహేపవద్ధి ఏ భువణసిరి
ణం ఉత్తర దాహిణ — భూమిహిం
మజ్ఝం పరిట్ఠిఉ — విఝ్ఝయిరి. — 49వ సంధి

నదులు, పర్వతములు మున్నగు ప్రకృతిని వర్ణించుటలోను, కథాకథనమున ఉపమాలంకారములు వినివేశితము చేయుటలోను ఈ కవి రామాయణ పాత్రలకు ఇచ్చిన చిత్రము కథను ఊకొట్టి చూరించునదిగా చేసినది.

# 5

## చంద్రావతిరామాయణములో 'కుకుయు'

వంగ సాహిత్యరంగము నందలి రామాయణకావ్యకర్తలలో ప్రసిద్ధికెక్కినది కృత్తివాసుడు. కృత్తివాసుడు క్రీ.శ. 1400 ప్రాంతమువాడు. ఈ కవి కృతి తదనంతర కాలమున తులసీదాసునకు మార్గదర్శకమైనదని రావు సాహెబ్ దినేశ్ చంద్రసేన్ వచనము.'

కృత్తివాసుని తరువాత కృత్తివాసుని యంతటి కీర్తినార్జించి ప్రజల నోటి పాటగా రామాయణమును రచించి ఖ్యాతిగాంచినది చంద్రావతి. ఈమె వంగకవయిత్రులలో మున్నెన్న దగినది. కాని మొన్న మొన్నటి వరకు పండితలోకమునకు ఈమెరచన పరిచయము కాలేదు. జానపదులు మాత్రము ఈ చంద్రావతి రామాయణగేయములను అతి శ్రద్ధతో గానము చేయుచునేయున్నారు. మైమ్ సింగ్ జిల్లాలోని ప్రతి గ్రామమునందు పండుగ జరుపుకొను పల్లెపడుచు నోట, పడవన పుడుకొను పడుచు వాని నోట చంద్రావతి పాటలు చవులూరించు రీతిని నేటికిని వినబడుచునే యున్నవి.

వివాహసమయము లందు ప్రత్యేకముగా చంద్రావతి రామాయణము గానము చేయుదురు. ముఖ్యముగ వధూవరులకు మంగళ స్నానములు జరుపునపుడు, వధూవరులు నూతన వస్త్రములను ధరించునపుడు, వరుడు వధువుతో జూదమాడునపుడు చంద్రావతి రామాయణము విధిగా గానము చేయుదురు.

వివాహ మంత్రముల కెంతప్రాముఖ్యమున్నదో ఈ సమయమున చంద్రావతి రామాయణగేయములకు కూడా నంతటి ప్రాముఖ్యమున్నది. డా॥ చంద్రకుమార్ దే" — మైమ్ సింగ్ జిల్లాలో చంద్రావతి గేయములు ఇంటింట ప్రతిధ్వనించుచుండునని వ్రాయుచున్నారు.

మానసాదేవి భక్తుడు, మానసమంగళ" రచయిత అగు వంశీదాసు పుత్రిక చంద్రావతి. తండ్రితోకలిసి కవితా గాన మొనర్చిన తనయగా వివిధ భాషాసారస్వతములందు ఘనత గాంచిన ఇరువురు మహిళలలో వంగ సాహిత్యమునకు చెందిన

చంద్రావతి యొకతె. ఆమె తండ్రితో కలసి మానసాదేవిపై స్తుతి పరముగా కొన్ని కీర్తనలను రచించినది.

చంద్రావతి జీవితము విషాదాంతము. ఆమె జీవితమునకు, రచనకు గల సంబంధమును బట్టి ఆమె జీవిత విశేషముల నెఱుంగుట సమంజసము. చంద్రావతి సహ విద్యార్థియైన జయచంద్రుని ప్రేమించినది జయచంద్రుడును ఆమెను వలచి యున్నాడు. వివాహము నిశ్చయమైనది కలలు పండెనని మురిసిపోవు ఆనందసమయములో జయచంద్రుడు మహమ్మదీయ కన్యను వివాహమాడెనని తెలిసికొని చంద్రావతి హతాశురాలైనది. వైవాహిక జీవితమును గూర్చి ఆమె కనిన కలలు కల్లలైనవి ఆమె యిక ఈ జన్మమున వివాహమాడనని ప్రతిన బట్టినది ఆమె తండ్రి. పూలేశ్వరి అనునది ఒడ్డున శివాలయమునొక దానిని నిర్మించెను. ఆమె తన కాలమును శివారాధనలో గడిపెడిది. అట్టిస్థితిలో ఆమె రామాయణరచనకు పూనుకొనినది. ప్రియా వియోగమున చిత్తవ్యథ ననుభవించిన ఆమె మనోవేదన సీతారాముల వియోగఘట్టమున (సీతాపహరణానంతరము) ప్రతిబింబించి ఆమె ఆత్మవేదన కవితారూపమును దాల్చినది తొలుతనే కరుణరస ఘట్టము దానికి ఆత్మానుభూతితోడై ఆ రచనము కరుణరసప్లావితమై యొప్పినది

ఈరీతి రామాయణరచన సాగుచున్నది కొంతకాలమునకు జయచంద్రుడు పశ్చాత్తప్తుడై క్షమింపుమని కోరుచు ఆమెకొక లేఖను వ్రాసెను. పితృపరాధీనగువున ఆమె లేఖను తండ్రికి చూపినది. అతడు మర్యాదకు ప్రత్యుత్తరము మాత్రమే వ్రాయుము. నిన్ను చూచుటకు మాత్రమంగీకరింపకుమని చెప్పెను. తండ్రి ఆదేశము మేరకు చంద్రావతి ఆ తీరుగనే జాబు వ్రాసెను. ఆ లేఖనందుకొని జయచంద్రుడు పిచ్చివాడయ్యెను. చంద్రావతిని గాంచవలెనను కోరిక యధికముకాగ నాతడు వారి యూరికి వచ్చెను. అయినప్పటికిని ఆమెను చూచుటకు అతనికి అనుజ్ఞ లేకపోయినది చంద్రావతి శివాలయములోనికేగి ద్వారములను మూసెను జయచంద్రుడు కరుణాత్మకముగ తలుపు తీయుమని ఎంతగానో వేడుకొనెను. కానీ దృఢచిత్తయగు చంద్రావతి తలుపు తీయలేదు. జయచంద్రుడు ఆలయమున పూచియున్న సంధ్యామాలతి పుష్పరసముతో ఆలయద్వారముపై కొన్ని పద్యములను వ్రాసి పూలేశ్వరీనదిలో బడి ఆత్మహత్య గావించుకొనెను. ఆ శివాలయము, ఆ నది నేటికిని ఆ ప్రేమగాథకు ప్రతీకలుగా నిలిచియున్నవి.

ఈ విషాదసంఘటన జరిగిన వెనుక చంద్రావతి యిక కలము పట్టలేక పోయినది. అప్పటికి ఆమె రామాయణ రచన సీతా పరిత్యాగము వరకు వచ్చినది. ఆ రచన అంతటితో నాగిపోయినది. కొలది కాలమునకే యేవ్యాధియు లేకయే చంద్రావతి శ్వాసయు ఆగిపోయినది.

పండితపామరజనరంజకముగ రామాయణరచన గావించిన చంద్రావతి తెలుగున మొల్లకు సాటిరాగలది. ఆంధ్ర దేశమున మొల్లరామాయణము వంగదేశమున చంద్రావతి రామాయణము - అబాల గోపాలమున కందుబాటులో నున్న రచనలు.

చంద్రావతి రామాయణములో 'కుకుయ' పాత్ర నూతనసృష్టి. ఈ కుకుయకైకేయి తనయ. ఈర్ష్యాసూయల ప్రతిరూపమయిన మంథరచేతిలో పెరిగినది కుకుయ. దుష్టస్వభావమామెకు ఉగ్గుపాలతో వంటబట్టుకుండునా? తల్లికైక సీతారాములను జంటగా నడవి పాలు చేసి కొంతకు కొంత నయమనిపించినది. కుకుయ పూర్ణగర్భిణియగు వదినగారిని ఒంటిగా అపవాదుతో అడవిపాలు చేసి పుణ్యము గట్టుకొనినది. ఈ కుకుయ సీతా పరిత్యాగమునకు మరింత దోహదకారిగ నిలచినది.

రచ్చబండల యొద్ద ప్రజలు సీతను గూర్చి పలికిన పలుకులను వినిన రాముడు కింకర్తవ్యతా మూఢుడై అయోనిక, ప్రాణ ప్రియయగు సీతనేమి చేయుటకు తోచక, అయోధ్యా సింహాసన పవిత్రతకు రఘువంశ ప్రతిష్ఠకు భంగము రాకుండ వలెనన్న నామెను నింట నుంచలేక సతమత మగుచున్న సమయమున ఈ కుకుయ చిత్రమయిన సంఘటనము కల్పించి రాముని మనసు రాయిగా చేసినది. కుకుయపాత్ర పోషణమున చంద్రావతి ఆడుబిడ్డల అమానుషత్వములను అద్దములో వలె చూపినది. ఆ సంఘటన కథావిధాన మిట్టిది.

తన అంతఃపురమున పూలు పరచిన హంసతూలికా తల్పమున సీత శయనించి యున్నది. స్వచ్ఛమయిన సరయూ జలములతో నిండిన పూర్ణకుంభములు పద్మములతో గూడినవి నాలుగు మూలల యందు అలంకరింపబడి యున్నవి. వివిధ ఫలజాతులతో గూడిన పళ్లెరములతో చెలికత్తెలు సన్నిధిని నిలచి యుండిరి. సీతకు ఇష్టురాలై, కథాకథనమున నేర్పరి యైన యొకచెలి చక్కని కథలను వినిపించుచు వినోదింప చేయుచున్నది. అట్టి సమయమున కుకుయ వదిన సీతాదేవి దర్శన

మునకు వచ్చినది. వచ్చుచునే ఓ మహారాణీ! మీరు లంకలో రావణుని యింట జీవిత మెట్టుల గడిపిరో చెప్పుడు వినకుతూహలముగ నున్నది పదితలలు గల రాక్షసుడెట్లుండును. అతనికి యిరువది చేతులటగదా! వాడి బొమ్మను గీచి చూప గలరా? అని ప్రశ్నించెను.

ఈ కోరిక విని సీత నొచ్చుకొన్నది నొచ్చుకొనుటయే కాదు మూర్ఛిల్లినది రావణుని పేరు వినుటతోడనే సీతాసాధ్వి మూర్ఛపోవుటలో వింత లేదుగదా! దాసీ జనము పన్నీరు జల్లి వింజామరలు వీచి ఆమెను సేదతీర్చిరి వారు కుకుయతో అమ్మా మీరట్టి కోరికను కోరుట సమంజసముకాదు. సీతకెట్టి బాధ కలుగకుండ చూచుచుండ వలయునని ప్రభువులు మాకు ఆజ్ఞయిచ్చిరి ఆమె మనస్సు నొచ్చు కొను రీతిని మాటాడ రాదు. ఆమె యిప్పుడు గర్భవతి కూడా! అని బహు ధా చెప్పి చూచిరి. కాని కుకుయ ఆడపడుచుకదా! ఆమెకు వదినమీద ఆదరణ కంటె అధికారము అధిక మగుటచే సీతను రావణుని బొమ్మ గీయుమని బలవంతము చేయసాగినది. సీత వెంటనే నేను రావణుని చూడనే లేదే అతని చిత్రము నెట్లు గీయుదునని సమాధానమిచ్చి కుకుయ కోరికను త్రుంచుటకు ప్రయత్నించినది. కాని కుకుయ చిరునవ్వు మోముతో మాటిమాటికి బ్రతిమాలునటు లభినయించుచు నా యీ కోర్కెను తీర్చవా! యని ప్రేమగా నడిగినది. సీత కరగిపోయినది. కుకుయా! నిజముగ నేను రావణుని చూడనే లేదు నన్ను సముద్రముపై నుండి లంకకు కొనిపోవు నపుడాతని ఛాయను నీటిలో చూచితిని అప్పుడు అతని పది తలలను ఇరువది చేతులను చూచి నటుల లీలగ గుర్తులో నున్నది' అని సమాధా నమొసగినది సీత. వెంటనే కుకుయ ప్రక్కనే యున్న వీవనను తీసి దానిపై రావణు ని బొమ్మను గీయవలసినదిగా బలవంతము చేసినది. ఆడుబిడ్డ ఆరడి నుండి తప్పించుకొన లేక సీత ఆ విసనకఱ్ఱపై రావణుని చిత్రమును వ్రదియు గీసినది. ఆడుబిడ్డ తోడి సుదీర్ఘ వివాదముతో సీత అలసి నిద్రించినది. కుకుయ ఆ వింజా మరను నిద్రించుచున్న సీతయెదపై నుంచి వేగమ రాముని యొద్ద కేగినది.

"అన్నా! నీవు సీతను ప్రాణాధికముగ ప్రేమించుచున్నావు ఆమెను పట్ట మహిషిని చేసినావు. ఆమె మాత్రము రావణుని మరువలేదు. రావణుని బొమ్మను వింజామరపై గీసి దానిని యెదపై నిడుకొని తన్మయతతో నాతనిపై మరులతో మైమరచి యున్నది అని తెలిపినది. అదే సమయమునకు దుర్ముఖుడు ప్రణాల ఘాటలను మోసుకొని వచ్చెను.

ఇట్టి విపరీత స్థితిలో రాముని మనఃసంక్షోభము రామునికే యవగతము కావలె.

కుకుయ రాముని వెంటనిడుకొనివచ్చి యేపాపము నెఱుంగక సహాయకముగా నిద్రించుచున్న సీతను చూపినది వింజామరయు కంటబడినది. వేదనకు పిలుపులేని ప్రత్యక్ష సత్యము. రాజు మనసు రాయియైనది సీతబ్రతుకు అడవిపాలైనది

కైకకు కుకుయవంటి కుమార్తె కలుగుటలో వింతలేదు. కుకుయ సీతపైనట్టి నేరమును మోపుటయు వింతగాదు. పరిస్థితుల ప్రభావమునుబట్టి రాముడు సీతను పరిత్యజించుటయు వింతగా దోపదు. కాని అను పూర్వకముగ అంతర్యము పరికింపనది వింతయే యగునుగదా!

అగ్నిప్రవేశము చేసి పూతచరితయని నిరూపించుకొనిన సీతను గూర్చి చెడ్డమాటలు విసిన శ్రీరాముడు ఆమె శీలమును శంకించుటయే వింతలో కెల్ల వింత- యది సీత శీలమునకు గాదు రాముని శీలమునకే మాయని మచ్చ. నిజమునకు సీతకు రావణునిపై మనసుండిన రాముని యొద్దకు తిరిగివచ్చెడిదిగాదు. రామునకు భయపడి సీత తనకోర్కె నణచుకొనెననినచో, అగ్నిప్రవేశమునాడే యామె దుశ్శీలముని తేలెడిది రాముడు అరణ్యవాసము చేయుచు, కందమూల ఫలముల భుజించుచు జటాధారియై సంచరించిననాడే సీతకు రావణునిపై మనసుపోలేదు-సర్వభోగముల ననుభవించుచు గర్భవతియై ఆనందడోలికల తూగియాడునాడు, రావణునిపై మనసు కలిగినదనుట అనరాని మాట.

రచయిత్రి యగుటచేతనే కుకుయవంటి పాత్రను సృజించినది చంద్రావతి. పాత్రచిత్రణము సొగసుగనే సాగినది. పాత్రపోషణయు ఉచితరీతిని సాగినకాని యీ నూతన పాత్ర కల్పనతో నాయకపాత్రకు వన్నెతరిగినది.

వాల్మీకి రామాయణమున "శాంత" రాముని సోదరి సీతకు ఆడపడుచు. ఈ కుకుయ కైకకూతురుగా చంద్రావతి లేఖినినుండి ఉద్భవించిన నూతన జీవి.

# 6

## స్త్రీలరామాయణపు పాటలలో "శ్రుతకీర్తి"

సీతామహాదేవి చిన్నారి చెల్లెలు, కుశధ్వజుని ముద్దులకూతురు, దశరథుని నాలుగో కోడలు, శత్రుఘ్నుని భార్య శ్రుతకీర్తి. వాల్మీకి రామాయణము వలన శ్రుతకీర్తిని గురించి తెలియవచ్చెడు సమాచారమింత మాత్రమే.

స్త్రీలు పాడుకొను రామాయణపు పాటలలో ఆమెను గురించిన అనేక విషయములు వివరణమునందినవి. లక్ష్మణదేవర నవ్వు, కుశలకువచ్చుల కథ మున్నగు పాటలలో ఆమె ప్రస్తావన విపులముగ గలదు.

"లక్ష్మణదేవరనవ్వు" అనుపాట రాముడు వనవాసము నుండి వచ్చి పట్టాభిషిక్తుడయిన క్రొత్తలలో జరిగిన బంధు సమాగమమును ప్రస్తరించునట్టిది.

మరదళ్ళను తెలియకుండ, వారికంటబడకుండ మాటుగానుండి రాముడు వారిని చూచును. అట్లుచూచుటకు కారణము—

> "వివాహములయ్యేటినాడు వీరు చిన్నలు వారు బాలలె సుమ్మి
> ఈపనుక పదునాలుగేండ్లు అడవులలో తిరిగెవ్వరోమరిగుర్తెరుగరైరి
> వీరికిని వారికిని తగునోలేదో చూడవలెనని తనకు అభిలాషపుట్టె"

అట్టియెడ శత్రుఘ్నుడు వివరములు చెప్పుచుండ రాముడు గవాక్షమునుండి మరదళ్ళను చూచుచుండెను. ఊర్మిళ, మాండవి అటు వెళ్ళిన వెనుక శ్రుతకీర్తి వచ్చెను. అప్పుడు రాముడు నిజమునకు ఆ మూడవ వనిత యెవరని అడుగ నక్కరలేదు. కాని తమ్ముని మేలమాడు తలపుతో.

"నల్లని మేనుదీనగుమోము గలది ఆ దేవియెవ్వరు శత్రుఘ్న" అనెను. తనదేవిని చెప్పక శత్రుఘ్నుడు ఊరకుండెను. సిగ్గుపడినిలుచున్న తమ్ముని చూచి శ్రీరాముడు చిరునవ్వునవ్వెను.

ఆ తరువాత మరదులు ఒకొక్కరే సీతాదేవి చెంతకు వచ్చెదరు. భరతుని, లక్ష్మణుని దీవించిన పిమ్మట సీత శత్రుఘ్నుని దీవించును. దీవించుచు తన చెల్లెలగు శ్రుతకీర్తి పసిదని, నేరక నేరము చేసిన కోపింపకుమని హితవు చెప్పును.

శత్రుఘ్నుడు: నీవెంత బుద్ధిశాలివి
తమ్ములు అయినను మీ రెను మేము
మరదులు అయినను మీరెనుమే తమకు
సహోదరులు లేక తాము ఇప్పుడును
అభ్రాతృకన్యకలము అయి వుంటిమనిరి
ముగ్గురు వెనుకను అబలనుమ్మి అన్న
మూడు మాటలుమీరు తప్పలెన్నకుమి
ఒకమారు తాంబూల మియ్యవచ్చినను
వద్దని శ్రుతకీర్తి మారకేయున్న
గర్వియని తోచకుమి నీ మనసులోన
రెండవమాటికే పలికినగాని
గండ్రని తోచకుమి మీమనసులోను"

అర్థములగు మాటలతో నాతోవిను, ఊర్మిళను. అప్పగించి ఇప్పుడు ఆ మరదులు సీతకు మారుపలకలేదు. ఇప్పుడు శత్రుఘ్నుడు మాత్రమే ఇట్లనినాడు.

"ముద్దులుగారెడి ఓయి జానకి!
మీవెనుక చెల్లెళ్ళు ముద్దులేగావ?
కురులు కూడనిముందు కూకట్లుకురచ
పతితోను అడవులకు ఏగినదానవు
మాయామృగమునుబట్టి తెమ్మన్నదానవు
ముద్దులుగారెడి ఓయిజానకి!
మీవెనుక చెల్లెళ్ళు ముద్దులేగార?

మీరు ఎంతటి ముద్దరో మీ చెల్లెళ్ళును అంతటిముద్దులు అని శత్రుఘ్నుడనినాడు. గతవిషయప్రస్తావనతో సీత సిగ్గరి తలవంచుకొన్నది.

తలవంచుకొన్న కోడలినిచూచి కొడుకు దిక్కుమొగమై కౌసల్య—

ముగ్గురి వెనుకను నుండెడివీడు
మూడుమాటలు ఆరు తప్పలెరుగడు
గాండ్రపు పలుకులు పలుకనేటికి
అవి ముద్దు కోపమని అనవేటికి.

అని ముదలకించినది తల్లి ఇట్లు అనగా శత్రుఘ్నుడు తన అభినయమును మదిలో భావించి సీతకు మ్రొక్కినాడు. ఈలోగ కౌసల్య సీతతో —

ఎందుకూ? జానకీ వప్పగిస్తావు
చెల్లెళ్ళ నిన్నేమియుద్ధరిస్తారు!

అని ప్రశ్నించును. అయినను ఆపిమ్మట సీత చెల్లెళ్ళను వయస్క్రమమున ఒప్పించును. ఆసందర్భమున సీత శ్రుతకీర్తితో ప్రత్యేకమగ పలికిన పలుకులు—

"నీకేమి చెపుదును నేను శ్రుతకీర్తి
నీవు యెరుగవటమ్మ? బుద్ధిశాలివి
పుణ్యమనక చందనము పుయ్యబోకుమి
పుయ్యమందే నీవు పూయకోకుమి
ఒకమారు తాంబూల మియ్యవచ్చినను
వద్దని శ్రుతకీర్తి పు చేయుండు
రెండో మాటైన పిలచినగాని
పలుకదు శ్రుతకీర్తి పద్మాయతాక్షి."

మాండవి, ఊర్మిళ వారి వారి పడకగదులకు వెళ్ళినారు శ్రుతకీర్తి మాత్రము పోలేదు. ఆ సంగతి శత్రుఘ్నుడు కౌసల్య చెవిని వేసినాడు.

"చెలికత్తెలతో ఆడుకొనుచున్నది ఎత్తుకొని పొమ్మని చెప్పుచునే" కౌసల్య ఆమెను తోడుకొనివచ్చి లోనప్రవేశపెట్టెను

"శ్రుతకీర్తి వచ్చేటి తేజమ్ముచూచి
కంచుస్తంభాలు కాంతులను మణగె
మాణిక్యదీపాలుమరి వెలగవాయె."

ఇంతలో అడపడుచు శాంతమ్మ పూనుకొని సతిపతులను గదిలో ఉంచి బయట "మాణిక్యాలఘడియ" పెట్టినది.

అక్షతలు వేసి ఆశీర్వదించి కౌసల్య, శాంత మున్నగు వారు వారికి ఏకాంతము కల్పించినారు. అయినను జానపద కవిమాత్రము వారి ఏకాంతగోష్ఠి ఎల్లరకు చాటినాడు.

ఒకమారు తాంబూలమియ్యవచ్చిన వదిని శ్రుతకీర్తి యమారకికె యుండెనట శత్రుఘ్నుడు బలవంతము చేయగా ఆమె మూర్ఛపడినది ఆమెను పర్యంకముపై నుంచుకొని ఆమె కర్ణములలో కర్పూర రజముచల్లి, ఆమె కన్నులు అచ్చ పన్నీటితో కడిగినాడు అంతేకాదు లాలించినాడు.

"శత్రుఘ్న కోపదారి యనుమ
ఎవరినోటానైనవిని ఉడికితివెమొ
ఎవరికైన కోపదారినే గాని
నీకు శాంతుడనుమ్మి నిజముమాట"

ఈ పాటలో శ్రుతకీర్తి క్రొత్తదిగా శత్రుఘ్నుడు కోపదారిగా చిత్రిము లయినారు.

శ్రుతకీర్తి ప్రస్తావన తిరిగి కుశలవకుచ్ఛల కథలో వచ్చును.

కుశలవుల కుచ్ఛలకథలో శూర్పణఖ రావణుని పటము వ్రాయించుట ప్రధా నాంశము. సీతారాములు అయోధ్యలో ఆనందముగ జీవించుటను చూచి శూర్పణఖ సహించలేకపోయినది. తన అన్న రావణుడు నిశ్శేషవశేషుడైనాడు. రాముడు పట్టాభి షిక్తుడై రాజ్యమేలుచున్నాడు. సీత గర్భవతి. పుత్రవతి కానున్నది. శూర్పణఖకు సీతారాముల నెడబాపవలయునను తలంపు పుట్టినది. ఆమె యతివేషము ధరించి అయోధ్యకు బయలుదేరినది. రాముడు లక్ష్మణాదులతో వేటకేగినాడు. ఆ అడవికే వెళ్ళినది. తాను

"ఉసిరికాయ బొంతల్లు పెట్టంగ నేర్తు
ఇసుకతో పొయిపెట్టి వండంగనేర్తు
పారెడి పిట్టలను పట్టంగనేర్తు
జల్లెడతో ఉదకంబు తేవంగ నేర్తు
ఆలుమగల నెడబాపగ నేర్తు— అనుచు—

వివిధ విద్యలు కరతలామలకమనినది. అంగడుని తోడిచ్చి రాముడా యతిని అంతఃపురమున కంపినాడు. లక్ష్మణుడు అంతఃపురమునకు యతి యేల అని అడ్డు పడినాడు. ఆడుదే కదా! అని రాముడు అత్యంతరమును తోసిపుచ్చినాడు.

ఆ యతి అంతఃపురమునకు వచ్చినది. రాముడంపగా వచ్చిన యతికావున సకల మర్యాదలతో ఆమెను ఆహ్వానించిరి పరిజనులు. ఆ యతి సీతను పిలువ నంపినది యతి వచ్చుటేమి? నన్ను పిలుచుటేమి? శాంతను పిలువ్వమనినది సీత. శాంత వచ్చినది తన విద్యల పెంపు వర్ణించిన శూర్పణఖ (యతి)తో గారడీ వారికి విద్యలు గాని యతులకు విద్యలేమి అని శాంత ప్రశ్నించినది. వెంటనే అంతఃపుర మును వీడి పొమ్మన్నది.

నీవెవతెవు అడుగుటకు? నాకు రావణు పటము గీసి యిచ్చినగాని కదల నన్నది సీత తాను పటము గీయుటేమి? ఆ పాపకర్ము నిముఖము నే చూడలేదని నది. ఇంతలో రాముడు వేటనుండి తిరిగివచ్చు భేరి వినిపించినది. శాంత అది విని—

'రాఘువుని చిత్తమే రీతి యున్నదో
వ్రాయవె శాసవె పటమని పలికెనది '

సీత అనుమానముతో నేను పదినెలలు చెరయుంటిని గాని ఆ పాపకర్ముని కన్నుల జూడలేదనియు, అంగుష్ఠమొక్కటే చూచుచుండనియు పలికెనది. అంత మాత్రమే చాలునని యతి దానిని వ్రాయించినది. తక్కిన రూపమును తానే పూర్తి చేసి ఆ పటమును బ్రహ్మపద్దకు కొనిపోయినది. తాతగారగు బ్రహ్మతో—

'అన్న వచ్చి ఆరునెలలాయె
నాటనుండి అన్నము తా గానము
అన్న మారుగ చూచుకొందును
పటమున కాయువు పోయుమనియెను
పటమునకు నాయుస్సు బ్రహ్మతాపోసె'

ఆయువుపోయించి ఆ పటమును తిరిగి అయోధ్యకు తెచ్చి సీతను పిలచి ఆయతి 'నీ పటము నీ నెత్తిని పొమ్మనుకో' అనుచు ఆ పటమును అక్కడ పడవైచి ఆకాశవీధుల ఎగిరిపోయినది.

ఆ పటము ఇప్పుడు జీవము గలది. లేచి నటించుచు రావే సీతా! లంకకు పోదామనుచు సీత వెంటబడినది. సీత చేయిపట్టి లాగబోదగినది. ఆ విపరీత పరి ణామమునకు అంతఃపుర స్త్రీలెల్లను కళవళపడిరి. ఆ పటమును నీళ్ళలోవైచి, నిప్పున

వైచి నాశనం చేయజూచిరి. కాని అది చెక్కు చెదరలేదు. ఇంతలో రాముడు అంతఃపురమునకు వచ్చుచున్న జాడను గని ఆ పటమును సీతారాములు పవళించు పదుపుపెంప జారిరి. ఆ పటము సీతారాములు పాన్పుపై నుండగ ఎత్తిపడవేసినది. 'రావే సీతా లంకకు పోదామనినది. రాముడు నిశ్చేష్టుడైనాడు. కోపపరీత నేత్రుడైనాడు. సీతకు రావణునకు అన్యోన్యానురాగమున్నటులుగా ఆ పటము ప్రత్యక్ష సాక్షిగ నున్నది. సీతను సంహరింప నిశ్చయించినాడు.

ఈ విషయము అంతఃపురమున ప్రాకినది అంతఃపురములోని స్త్రీలందరూ తల్లడిల్లిరి. విషయమును రామునకు వివరించి చెప్పి జానకిని కావుమని వేడుటకు ఉద్యుక్తులైరి. తల్లులు మువ్వురు, అక్క శాంతమ్మ రామునకు బహువిధముల చెప్పి చూచిరి. రాముని ఆలోచనలో మార్పు రాలేదు ఆతని మనస్సు నిదానించు స్థితిని కోల్పోయినది.

అట్టిస్థితిలో సీతాదేవి చెల్లెండ్రు రాముని కొలువు కేగుటకు నిశ్చయించుకొనిరి. దానికి ప్రోత్సహించి ముందడుగు వేసినది శ్రుతకీర్తి. ఆ అక్క చెల్లెండ్రలో శ్రుతకీర్తి వయసున చిన్నది. కాని ఆమెలోని ఆవేశము న్యాయమునకై ఆమె పడిన ఆవేదన గొప్పవి. అక్క తప్పు లేదని బావగారితో ఆమె వాదించిన తీరు- స్త్రీల మనోభావములకు అద్దము పట్టునట్టివి.

మాండవిని ఊర్మిళను తీసికొని ఆమె చదురుకు పోవుటకు బయలుదేరినది. అంతలో ఆ అక్కలిద్దరు చదురుకు పోవుట తగదేమో అని సందేహము వెలిబుచ్చిరి. శ్రుతకీర్తి వెంటనే 'అక్క చావగ అణకువ లేటికి' అనుచు ముందుకు అడుగువేసినది. అక్కలిద్దరూ ఆమెను అనుసరించిరి.

వారిరాక అల్లంత దూరాన చూచి రాముడు చదురులో తలవంచుకొనినాడు. బావగారిని చూచి అక్కలు అడుగు ముందుకు వేయుటకు మరల సందేహించుటను గమనించిన శ్రుతకీర్తి అక్కలతో

'ఇదే సమయము చదురుకుపోవగ
పదరే చదురుకు పోదాము వేగ
అక్క చావగ అణకువ లేటికి?
మీరంతా యిక్కడ యుండ
నేనైనా చదురుకు పోయెదను'

అన్నది శ్రుతకీర్తి మాటలు వారికి ముఱుకు పుట్టించినవి. చదువులోనికి వెళ్ళి పోయెవి, ఆ పిమ్మట బంగారు పసిడి స్తంభము చాటున నిలిచి, మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, భార్గవ, రామావతారములను పేర్కొని అక్కను కావుడని కోరి తప్పుకొనెరి.

శ్రుతకీర్తి తరుణము వచ్చినది. ఆమె అందుకొనినది. అక్కలవలె ఆమె కంబము చాటున నిలబడలేదు. కొంత వెనుక నిలిచి పాడినది. 'గొప్ప గళమునా బల్కి గ్రక్కునా కోకిల స్వరమునకు' ఇట్లనియెనని కవి వర్ణన. కోపవేగమున ముందు గొంతుక పెద్దదిగ వచ్చినది. ఇంతలో చదువు సంగతి జ్ఞప్తికి రాగా స్వర స్థాయి తగ్గించిన దా ఉచితజ్ఞురాలు

'తాటకాంతకా! ధర్మపాలనా
శివచాపభంజనా! లోకేశా!
అహల్యాపావనా! అంబుధిబంధనా!
ఒక్కయింటను పుట్టినవారము
ఒక్క యింటనె చొచ్చినవారము
రావణుని పయి మోహమనిప్పుడు
అక్కమాత్రమె కాదు చూడండి
మాకందరికి కలిగియున్నది సుమా!
యంచనని తెగనాడ్చెడి యనెను.
సీత చేసిన నేరము చెప్పక
చెండనీయము నమ్మని పలికె
యత్యంతపకస్యాలమై యుండగను
చెల్లెగదా మీకి లాగును'

'లక్ష్మణదేవరనవ్వు' నాటికి అనగా రాముని పునరాగమనము నాటికి బిడియముగా నుండు శ్రుతకీర్తి కుశలవుల దుప్పల' కథ నాటికి అనగా 'సీత గర్భవతి యయిన నాటికి ఎంతటి ఖండితగ అయినదో!

ఒక ప్రక్క అక్క ప్రాణములు పోవుచున్నవి. ఆమె నిర్దోషి. ఆ విషయము అంతఃపురాంగనలందరకును తెలియును. సీత చేసిన నేరమేమియు లేదు. రావణునిపై ఆమెకు మోహమని రాముని భావన. ఆ భావనకే సీతకు మరణదండన. ఆ దండన

తప్పించుటకు లక్ష్మణుని తమ అక్కకు వలె రావణునిపై మోహముగలదని చెప్పుటకును శ్రుతకీర్తి జంకలేదు.

అక్కల వలె ఆమె అవతారముల ఊసు ఎత్తలేదు. ధర్మపాలనా! అన్నది ప్రకరణోచితమైన సంబుద్ధి అది. పటము మూలముగ పుట్టిన ఈ గొడవలో సీత ఎంతటి దోషరాలో మేమును అంతటి దోషులమే యని ఆమె మాటలు. మేము రాణి వాసస్త్రీలమై యుండుట చేత మీపెది చెల్లుచున్నదని యొక్క సొరిగ తిరగ బడినది. అక్క మీది ప్రేమచే, ధర్మము పట్ల అభిరతిచే ఆమె ఇట్లనినది.

రాముడు తలయెత్తి చూచినాడు తలవంచ వలసిన స్థితియది. ప్రక్కనున్న మహామునులతో

జనక చక్రవర్తి కూతుళ్ల మహిమలు
తెలిసెకదా మీ కందరకు అనెను
యేమి యెఱుగని అబలల మనుచు
యెటుల చెప్పెదరో తమరైతేను?'

మునులు దీనికి సమాధానము చెప్పునంతలోనె శ్రుతకీర్తి మబల అందు కొనినది. అకారణ నిందల కామెలో ఆవేశము కట్టలు త్రెంచుకొని ప్రవహించినది. నిర్దోషి యగుటతో నిలదీసి యడుగు చున్నది.

"అడవులలోపల కసుర వచ్చితే
మన్ననతోడుత మాట్లాడ నేల ?
యంగదు సాహాయ్యమిచ్చి పంపగనేల ?
యసురుని లోపలి కంపినవారు
యేమాయె నని యడుగగ రాదా ?
యంతఃపుర కన్యలమయి యుండగ
చెల్లెగదా మీకి లాగును
మరి యెవ్వరికి చెల్లదు యనెను."

దీన్నికి రాముడు సమాధానము చెప్పలేదు. చెప్పలేకపోయి నాడన వచ్చును. శ్రుతకీర్తి వాక్కులు తీర్చిన న్యాయవాదిని వలె మాట్లాడినది.

మీరరాని రాజాజ్ఞకు శ్రుతకీర్తి లొంగక తప్పినదికాదు ఆమె వాక్నైపుణ్యము అస్థాన పతితమయినది. పాటలలో ఆమె ప్రత్యేకత ఇట్లు ప్రస్ఫుటమయినది.

'చెల్లెళ్ల నిన్నేమి యుద్ధరిస్తారు?'

అని కౌసల్య 'లక్ష్మణ దేవరనవ్వు'లో సీతతోననినది కుశలవకుచ్చల కథలో ఆ చెల్లెళ్ల చేసిన ఉద్ధరణ కార్యము ఇట్లైనది

సీతను వెడలగొట్టుటకు నిశ్చయించినప్పుడు గాని, సీతా పరిత్యాగ సందర్భమునగాని రాజాంతఃపురములోని స్త్రీల మనస్సులెట్లున్నవి వారీ విషయము కలుగజేసికొననే లేదా? వారికీ విషయము తెలిదయా? తెలిసిన ఆ స్త్రీల ప్రతిక్రియ ఎట్లుండును అను ప్రశ్నలకు సమాధానమే శ్రుతకీర్తి ప్రవర్తనము.

చెల్లెళ్లందరిలో సీత తరువున నూటిగ, ఘాటుగ మాట్లాడినది శ్రుతకీర్తి. వయస్సున పిన్నదయ్యు వాదనలో నైపుణ్యము చూపినది శ్రుతకీర్తి. శ్రుతకీర్తి ప్రవర్తించిన తీరు స్త్రీల మనస్తత్వమును వెలువరించినది. సమయమును బట్టి అవసరమగుచో స్త్రీలు చూపగల తెగువ ఇందు వర్ణింప బడినది.

శ్రుతకీర్తిలోని ఈ దిట్టరితనము మొదటి నుండియు శత్రుఘ్నునకు తెలిసి యుండవలయును. సీతతో నాతడు

'ముగ్ధలుగారటో మీరు జానకి
మీ వెనుక చెల్లెళ్ల ముగ్ధలుగార'

అన్న పలుకులు వ్యంగ్యవాసనా విలసితములు.

ఈ మాటలాతడు కోపముతో అనినవికావనియు, తన కోమలి నైజమెఱి పలికినవియే అనియు మనమను కొన వచ్చును.

స్త్రీలపాటలలో శ్రుతకీర్తి విశ్రుతకీర్తి.
ఆమె నానా విధ వచన రచనా చణ.

# 7

## విశ్వనాథ దర్శించిన సీత

"సీతాయాశ్చరితమ్ మహత్" అంటూ సీత చరిత్రను రామాయణంగా రూపొందించాడు వాల్మీకి. సర్వభారతీయ సంస్కృతి సంపన్నమయిన దివ్యస్రోతస్విని సీతామహాదేవి.

ఆధునిక కవులలో తనదైన యనుభూతి తనదిగా భావించుకొని కవితారూప తపస్సు చేసి, సద్యోనిర్గతమైన సర్వ కవితా సంభారములు రామచంద్రునికి నైవేద్యంగా "రామాయణ కల్పవృక్షా"న్ని రచించారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు. వారి కల్పవృక్షంలో దర్శనమిచ్చిన సీతాసాధ్విని దర్శించడానికి చేసిన ప్రయత్నమే ఈ చిన్ని వ్యాసం.

విశ్వనాథవారి రామాయణంలో ప్రప్రథమంగా సీతాదర్శనం శ్రీరామచంద్రునితో పాటుగా శివ ధనుర్భంగ వేళలో పాఠకులకు కూడా కలుగుతుంది. బాహిరమయిన అంగాంగ సౌందర్యం కాకుండా ఆంతరమయిన భావనామూర్తిగా సీత రామునికి 'తోచింది.'

శివధనస్సును ఎత్తబోయే తరుణంలో తలఎత్తిన రామునికి అంతఃపురంలో—

'ఇదమిత్థమని నిర్ణయింపఁగా రానిదే
కోర్కియోరూపుఁ గైకొన్నయట్లు
జన్మ జన్మాంతర సంగతమ్మైన యా
శాబలం బవధికి సాగినట్లు
ప్రాణముల్ బయటికి వచ్చి ముగ్ధాకార
మొనయించి దర్శన మిచ్చినట్లు
తన సృష్టిలోని యుత్తమ భావమానంద
మునఁ బొంగి బింబమై పొడిచినట్లు

లలయరుంధతియును నహల్యయును గోస
ల్యాత్మ వారలకు కన్నవారి యాననముల
కన్నను బవిత్రమగుచు శృంగార భావ
మొలిచి పర్విన ముఖచంద్రుడొకడు తోచె."

/ బాల–ధనుస్సు–27 /

తన సృష్టిలోని ఉత్తమభావం ఆనందంగా పొంగి బింబమై పొడిచినట్లుగా కనిపించడంతోపాటు– శ్రీరాముడు ఆనాటికి దర్శించిన పూజ్యులైన స్త్రీలు– అరుంధతి, అహల్య, కౌసల్యల ఆననముల కన్న పవిత్రమవడమే కాకుండా, శృంగారభావం ఒడిసిపట్టిన ముఖచంద్రుడు కదా, రామచంద్రునికి కనిపించాడు అని విశ్వనాథవారి వర్ణన. ఈ పద్యంలో ప్రతిపాదంలోని భావనా అనుభవైకవేద్యమైనట్టిది.

శివధనుస్సు తాళప్రమాణమై ఉంది. అది జానకి దృష్టికి అడ్డమ్ముగా వచ్చి తనను చూడనీయదేమో అని ఎంచి రాముడు ధనుస్సు ప్రిదలాగినాడు– లాగగానే

అతని దృష్టికి జానకి యాగలేదు
అతని కృష్టికి శివధనుస్సాగ లేదు
సీత పూజిత వెన్నుగా శిరసువంచె
విఱుకు గడవోలె నడిమికి విఱిగె ధనువు"

/ బాల–ధనుస్సు–300 /

శౌర్యోపేతుడైన రాముని దృష్టి తనను చేరగానే సీత పూజిత వెన్నుగా శిరసు వంచినదట.

సీత శ్రీరామునికి భార్య కాబోతున్నదన్న విషయం తెలియగానే కుశధ్వజుడు సీతను లాలిస్తూ–

'ఈ యమ్మయచె సిరులెత్తినట్టి పతాక
యిక్ష్వాకు వంశ కీర్తిందిరకును' / బాల–ధనుస్సు 324 /

అంటూ మురిసిపోతాడు. కుశధ్వజుని పలుకులు ప్రతిపద సార్థకమైనట్టివి. ఇక్ష్వాకువంశ కీర్తిందిరకు సీతాసాధ్వి చరిత్రయే కదా సిరులెత్తిన పతాక.

సీతారాముల ఐక్యతను వివరించడమే విశ్వనాథవారి ప్రధానమయిన దృష్టి.

ప్రకృతి పురుషులు అయిన ఆ దంపతులు ఒకరిలో ఒకరుగా, ఏకమూర్తులుగా, అవినాభావసంబంధ బంధురులై ప్రకాశించినట్లుగా భావించిన విశ్వనాథభావన అడుగడుగునా వారి రచనలో ప్రస్ఫుటమవుతూనే ఉంటుంది.

వివాహమైన క్రొత్తదిలో రాముని గురించి చెప్తూ—

'రాముని మేనిలోని ప్రతిరక్తపు బిందువు జానకీ మనో
జ్ఞామృత భావనా సుమధురాంచిత కోమల పారిజాత పూ
లామధువాసనా భర విలాసముగా నయిదింద్రియంబులన్
బ్రాకినదౌ ననాచ్య మధురం బనుభూతి యొకండు పొల్చుచున్"
/ బాల-కల్యాణ—157 /

పారిజాతాల్లా అత్యంత సౌకుమార్యమూ, సువాసనాభరితమూ అయిన జానకి భావన రాముని ప్రతి రక్తబిందువుకు, పంచేంద్రియాలకూ మధురాతి మధురమయిన- ఇది యని విప్పి చెప్పలేని అనుభూతిని కలిగించినదట. అంతటి అత్యంత పవిత్ర ప్రేమ భావనా సంకలితుడయిన స్వామి సీతను, వైదేహీ, మైథిలీ, జానకీ అటంచు నోరారా పిలుచు పిలుపు అమ్మవారికి 'ప్రాణమూలమ్ములందు హత్తుకొన్నది.

'సీత శ్రీరామచంద్రుని చిత్తపదము
రామచంద్రుడు జానకీ ప్రాణపదము
రామ సర్వఫణామణి రమణి సీత
ధరణిజాజీవితాతప తరణిస్వామి' / బాల-కల్యాణ—291 /

అని సీతారాముల దాంపత్య మాధ్మికతను వర్ణించారు విశ్వనాథ. లౌకికమయిన శారీరిక సౌందర్యంతోపాటు ఆధ్యాత్మిక సంపదతో కూడిన సౌందర్యం సీతది. ఈ భావనను వారి రామాయణంలో అకంపనుడు, హనుమంతుడు పాత్రల ద్వారా వ్యక్తం చేయబడింది.

"సకలసృష్టిలోని సర్వసౌందర్యంబు
మూట కట్టినట్లు ముగుద పొలుచు." / మారీచ-అరణ్య-25 /

అంటూ అకంపనుడు సీతాసౌందర్యం నిగమమహార్థముల నెలాఖయించిందో కూడా చెప్పే సందర్భం విశ్వనాథ ఊహకు అద్దం పడుతూ ఉంది.

'నిగమమహార్థముల్ జగము నిండెను దన్నిగమాంత వైఖరుల్
నిగమచయంబు కన్న హవణించెను దన్నిగమాంతచూడమై
వగిచెను బ్రహ్మనాఁడు పదార్థము బ్రహ్మము మౌళి సీత క్రాం
తిగనుచ పదంబు గోరి రుచి చే రుచిమంత మదెంత చిత్రమో."

| మారీచ—అరణ్య—78 |

అశోకవనిలో సీతను వెదుకుచున్న హనుమన్నకు సీతాముఖాంభోజాన్ని దర్శించగానే మెదలిన భావన-

రూయము నిశ్చయమున నే
వాయధ్యాత్మిక మహస్సు లుదిత శ్లోకాన్ల
ప్రాయముగ నుదిచె వచ్చెడు
నీయమ వాసనయె సంశయేతరఫణితిన్."

| సుందర-పరరాత్రి-50 |

ఆధ్యాత్మిక నేపథ్యంతో సీతాదేవిని చూపించడానికె ప్రయత్నించారు విశ్వనాథ. 'కృశీభూతయై యున్న సీత- 'ధీశితదృష్టిలేక అనువదింపగ బడ్డ మహాగమోక్తినాన్' ఉన్నదట.

అసలు మైథిలుల కన్నులలో వేదాంతార్థము లుండునంటూ రాముడు సౌమిత్రితో పలికినట్లు విశ్వనాథవారి అభివర్ణన.

'అన్నా మైథిలులాడబిడ్డలకు వేదాంతార్థ సంభార భా
వౌన్నత్యంబు జింతించి రక్తమున నేత్రాబ్జంబు లట్లుండునా
యెన్నండైనఁ దద్మౌరిశా నయన సాహిత్యంబు లోలోతులం
గన్నానా యొకి యుర్వీజాత కనులే కంపె ప్రభావంబులా,

|సుందర-సంధ్య-228 |

ఆధ్యాత్మిక సాహిత్య ప్రపంచమున కాటపట్టయిన విదేహరాజు గృహంలో పెరిగిన మిథిలానరేశ్వరుల ఆడబిడ్డల కన్నులలో వేదాంతార్థ సంభారాలుంటాయనే కల్పన విశ్వనాథ వారిదే ప్రియురాలి నయన సాహిత్యంబు లోలోతులంకనగలిగిన సమర్థుడా రామచంద్రుడొకడే.

సీతారాములు భిన్నంగా కనిపించినా వారిద్దరూ ఒకటే. ఒకరు అర్థం కాగా అంతే మరొకరు వాగా అర్థం కావలసివుంటుంది. వాక్కు అర్థ్వైతమూర్తులు అనే విష

యాన్ని ప్రతిపాదించడానికి ఆంజనేయుని ముఖత కవి అనిపించిన పలుకులే పరమ నిదర్శనాలు.

అశోకవనంలో సీతను చూడగా చూడగా హనుమకు కలిగిన భావన.

'చేతము నందుఁ బూర్వమున శ్రీరఘురాముని నెఱింగి నట్లుగా
నేతలపోసినాడ నిపుడీయమ గాంచిన యంత సర్వము
జ్ఞాతముగ నుండెనను సంగతి నాకెఱుగంగ నయ్యెఁ బూ
సీత నెఱుంగ కుండ రఘు శేఖరు దర్శను కాదు పూర్తిగా.

సుందర — నరరాత్రి — 68

సీతను తెలుసుకోలేకపోతే రాముణ్ణి పూర్తిగా తెలుసుకున్నట్లు కాదని పరమ విజ్ఞాని ఆంజనేయుని మాటగా అనిపించి ఆ భావన కొక ఔన్నత్యాన్ని కల్పించారు విశ్వనాథ.

అశోక శాఖాగ్రంలో కూర్చున్న హనుమ —'మానసము వ్యాగ్రముగ సమాధానపరచి జనకరాట్సుతా భావ నిశ్చలను రామచంద్ర హృదయంబువోలె నచ్చటను నిలిచె'-

అలా సావధానుడైయున్న సమయంలో రావణుడు సీతను దర్శించడానికి వచ్చాడు. ఆ పరిస్థితిలో సీత ఏవిధంగా హనుమకు దర్శనమిచ్చినదీ వర్ణించే విశ్వనాథవారి ఉపమలు వారి ఉపజ్ఞకు దీపికలు.

సోమకాసురుడు దొంగిలింపరాగా కళవళంపడు త్రయీకాంతవలెనూ
హిరణ్యాక్షుని దౌష్ట్యానికి పాలిపోయి క్రిందు మీదైన ధారుణీ సుందరివలెనూ
తానె సర్వేశ్వరుడనను అహంకారియై వర్తించు హిరణ్యకశిపుని సభలో
సర్వప్రళయ భీతిని చూచు విష్ణుభక్తివలెను
బలి చక్రవర్తి చేతిలో తన సుస్థితిని కోల్పోయి కృశీభూతయైన స్వర్గలక్ష్మి వలెను
కార్తవీర్యుని పరాక్రమమునకు అంబాయిని అరచి దిగులు పడిపోవు ఆతిథ్య దేవత వలె కానిపించినది సీత.

కళవళపడే త్రయీకాంత
క్రిందు మీదగు ధారుణీ సుందరి
[illegible] వెంతిన విష్ణుశక్తి

కృశీభూత అయిన స్వర్గలక్ష్మి
దిగులు పడిపోవు ఆతిథ్య దేవతల-

సమాహారరూపంగా సీతా సాధ్వీ స్థితిని అమలోదాత్తము లయిన ఉపమలతో సాక్షాత్కరింప చేసిన ప్రతిభ విశ్వనాథ వారిది.

సీతలో రాముణ్ణి, రామునిలో సీతను దర్శించిన ప్రతిభాశాలి హనుమ. కిష్కింధలో రామునితో పరిచయం కలిగింది హనుమకు రాముని విరహ తీవ్రతను, రాముని ప్రతిజ్ఞను ప్రత్యక్షంగా దర్శించి ఉన్నాడు. బాహిరంగా కనిపించే కోదండ, రాముని దివ్యమంగళ రూపాన్ని కనుల నిండా కాంచి ఉన్నాడు. ఆ అనుభూతితో ఆ సంస్కారంతో సీతాదేవిని దర్శించాడు సీతా మాతలో రామమూర్తిని ప్రతిష్ఠించుకోగలిగాడు, సీతను రామ మయంగా భావించాడు.

"శ్రీకృతి రామచంద్ర విరహాకృతి, కన్బొమ తీరుస్వామిచా
పాకృతి కన్నులన్ ప్రభు కృపాకృతి కైశికమందు రాముదే
హాకృతి సర్వ దేహమున యందున రాఘవ వంశమౌళి ధ
ర్మాకృతి యొప్పుచున్న విధమంతయు స్వామి ప్రతిజ్ఞ మూర్తియై"

సుందర — పరరాత్రి 139

రాఘవ వంశమౌళి ధర్మాకృతి సీత. దాంపత్య ధర్మానికి, రాజధర్మానికి కూడా రామునితోపాటు సర్వదా సర్వథా సహకరించినది. రాముని ధర్మమే సీత.

సీతతో సంభాషణ నెరపిన సందర్భంలో హనుమ సీతారాములిరువురు ఒకరిలో ఒకరున్నారు అనే విషయాన్ని

'పరగ మీరు మీరు భద్రమ్ముగా నుంటి
రొకరి యాత్మ లందు నొక్కరొకరు
వట్టి పిచ్చి జగము పట్టి పాలార్చకు
డంబ! కొండి మీపదాంబుజములు' - అంటాడు.

సుందర - ఉష 218

ఈ పిచ్చి జగము మీరు వేరు వేరు ఉన్నారనుకుంటున్నది మీరు ఒకరిలో ఒకరు భద్రమూర్తులై ఉన్నారు కదా! ఈ లోకాన్ని బాధించకండి. నీవు అంబవు. జగన్మాతవు. అంటూ చిన్న హెచ్చరిక చేస్తాడు.

"సీతారాముల ఈ అవినాస్థితిని గురించి సీతారాములచేతనే చెప్పించిన నేర్పు విశ్వనాథ [illegible]

రావణునితో మాట్లాడుతూ సీత -

'పతియు జలంబు నేనను ప్రవాహము రాముఁడు దాక సంయునే
నత మృదుగీతి నిం|్రుడగు నాయన నేను హవిస్సు వేద సం
తతి యతడే స్వరంబు వసుధాపతి తారసమూర్తి స్థాయినే
నతనికి నాకు నైన యవినాస్థితిదుస్థితి పొందదెప్పుడున్.

సుందర – పరరాత్రి - 202

'సృష్టిలోని పంచభూతములు స్థితిగతులు తప్పినా రాముడు పతి నేను భార్యను-అనే విషయాన్ని అసుర కాంతలకు వివరిస్తుంది సీత తన అవినాస్థితి స్థిరమని ఆమె ప్రగాఢ విశ్వాసం అట్టి ధైర్యభావో పేత విశ్వనాథ సీత

'జలధు లేడు నింకెన, జలజ బంధు
డొక్క మసి బొగ్గగు గానైన నుర్వి యెల్ల
చిల్ల పెంకులుగా నగు స్థితియు నైన
నతడు పతి, నేను భార్యనే యసురలార!
వాయువు స్పర్శ గుణమును బాసియున్న
నగ్ని యందునఁ దేజమ్ము సమరకున్న
జలము నందున శైత్యమ్ము సమసియున్న
నతడు పతి నేను భార్యనే యసురలార!

సుందర – పరరాత్రి – 307 –308

ఇంతగా వివరించినా ఆ అసురులు సీతా తత్త్వాన్ని అర్థం చేసుకోక ఆమెను చంప బోయారు. తనను చంపబోయిన రాక్షసస్త్రీలతో సీత-చంపండి.'నాయీ శరీరము నశించినను నేను రఘూద్వహుని యందన పాయినిని "– పరరాత్రి 316–అంటుంది.

సీత రామునకు అన పాయిని అనే విషయం కిష్కింధలో లక్ష్మణుని చేత రామునకే చెపింపారు

'చంద్రునకు వెన్నెలంబోలె జనకదుహిత
నీకు ననపాయిని మహావనీ మహేశ"

కిష్కింధ-నియమపాలన- 214

భాగవతంలో రుక్మిణిని గురించి చెప్పే సందర్భంలో పోతన "అనపాయిని" అనే విశేషణాన్ని పదే పదే చెప్పినట్లు విశ్వనాథ వారు కూడా ఈ విషయాన్ని [illegible]

అరణ్యంకాండలో అకంపనుడు—"అతడు ప్రాణి ఆమె ప్రాణంఅనడం—

సుందర కాండలో రాముడు—

"ఇది నాకెప్పుడు దెలియును
మదవతి నా ప్రాణపయఃపు మద్దేహమునా
యొదమేధ బుద్ధి సర్వంబు" —సుందర—సంధ్యా-231

అనడం ... అవినాభావ ఐక్యతకు ఉదాహరణమే సీతాసతిపై రాముసకుగల ప్రేమయొక్క ఎట్టిదో సీతకే తెలుసు అందుకే ఆమె-"రాముడు-నేను న్నచో ఒక్క దనుజసంహారమే చేయును నేను లేనిచో సతండు త్రిజగత్సంహారంబు చేయును" అంటుంది. ఇంతగా చెప్పిన ఆమెదే—రాముని తత్త్వము అంది అందక యున్నదట.

"ఇంటి పద్వనుండొని పెయు గండ్లదప్పు
వెదకికొని పచ్చినసు దాని వెదుక నగుట
ప్రభుని రామునుయొక్క తత్త్వం బందకు
నంటి యందక నాకపు యటమయించి" బాల-222

తన స్వామి తత్త్వం ఇలా అంది అందక ఉన్నా, తన తత్త్వాన్ని గురించి మాత్రం రాక్షసాంగనలతో విపరంగా చెప్పింది. తానెవరో ఏమి చేస్తున్నదో వివరించింది. "నేను తొల్లి నాపిత్రద్ధ యమునకు ధర్మసూక్ష్మంబుపదేశించితిని... నేనిపుడు సీతనైయను స్వ్యాతఃముగా వచ్చు పాతి వ్రత్యంబునకు పరమ ప్రామాణంబు కల్పించు చుంటి" అంటుంది.

అనసూయా దేవి నీ పాతివ్రత్యము కొనియాడదగినదని అన్నప్పుడు సీత ఆమెచ్చుకోలు తనకు తగదనీ దానికి తగినది రాముడే ననీ సమాధానం చెప్తుంది.

"రఘుస్వామిగౌర్యమేమందు తల్లి
యామహా స్వామి సంపూర్ణ దతని యందు
నను పతి వ్రత యగుట గుణంబుగాదు
సద్వ్రతయ కాకపోవుటసంభవంబు.

అయోధ్య—అనసూయ—158

ఆగౌరవ మంతా ఆ మహాస్వామికే దక్కాలనే మహోన్నత భావమే ఆమె పాతి వ్రత్యానికి ఉదాహరణం కాదా?

తామిద్దరము ఒకటే అనే రహస్యాన్ని తానే చెప్ప బూను కుంటుంది విశ్వ నాథ వారి సీత-అగ్ని పరీక్ష కన్నీ అమృతమై ఉన్నవి. ఆ సందర్భంలో సీత-

"విపులోష్మద్ధ చండమూర్తివి నై పెద్దంబు కాబోవు నేనొక రహస్యంబు చెప్పెదనంటుంది. సీతారాములు అంటే ఏమిటో ఆ రహస్య మేమిటో తానై చెప్పా లను కుంటోంది సీత. అయితే చెప్తున్నది రామునికే రామునికి కూడా తెలియని రహస్య సంపత్తి సీతకే తెలిసినది లోకానికి కూడా వివరిస్తున్నదామె.

నేను నీవు దీపము, నేవత్తిని నీవు వహ్నివని నా భావము, అంటుంది. దీపము-వత్తి, అగ్ని మాత్రమే కాదు అసలు-

"ఇరువురము నొక వెలుగున
చెలి సగమును దీసి వెలుగువు ఠక్కురుండే

అంటూ-ఒకానొక దివ్యమైన వెలుగులో తామిరువురు చెలి సగమనీ, ఆ రహస్యం సర్వజ్ఞుడయిన శివునకు మాత్రమే తెలుసుననీ చెప్తుంది" ఒక వెలుగున చెలి సగము అన్న భావన అపూర్వమైనట్టిది. వత్తిని, అగ్నిని వేరుచేసి చూడవచ్చు. కాని ఒక వెలుగును రెండు చేసి చూడడం సాధ్యమా? అది వేరు చేయడం అసంభవమో ఆ ఉపమానం సీతారాముల ఐక్యతకు స్వీకరింప బడింది దాంపత్య ధర్మ మనే ఆ వెలుగు భారత జాతిని మహత్తరమయిన మార్గంలో ముందుకు నడిపించే శక్తిగా అనాదిగా గుర్తింపబడుతున్నది.

ఆ వెలుగు పరాశక్తి రూపమయినట్టిది. అందుకే విశ్వనాథవారు సీతను పరాశక్తిగా అభివర్ణించారు. రావణుడు సీతను పట్టబోయిన పట్టున-

"అంతస్థితి హేతు భూతయైన వైష్ణవి, పరాశక్తి, పాంచజన్య ముఖి, సుదర్శన స్ఫాలిత-యిట్లను కొనియె అంటారు. రచనల ఆయాతావుల్లో కవి వాడిన విశేషణాల్లో సీత పరమేశ్వరి అనే భావాన్ని వ్యక్తం చేశారు.

కాముకుడైన రావణుడు సీతను-"ఉక్తి స్వాదురసావతార పరిణామోల్లా సరూపా!" అంటూ సంబోధిస్తూ

"నేను తృణమనైన సీతకోక
చిలుక వౌచునెగురు మలకహరిత
యేటవాలుగాగ నెగురవే మద్భుజా

ఈ చివరి పాదం "ఓంకార పంజరశుకీమ్" అనే మాటను స్ఫురింప జేస్తున్నది.

లక్ష్మివి, జగదంబవు, సమస్తాండ చక్ర నిభృత పాలన కళానేత్ర, చైతన్య స్వరూప, ఆత్మేశ్వరి, యోగమూర్తిని, విచిత్ర లోకేశ్వరి, మాయ-మున్నగు సంబోధనలతో పాటు అయోధ్యాకాండలో సుమంత్రా నీత రథస్థయైన సీత వర్ణన ఈ భావనను ప్రస్ఫుటీకరిస్తున్నది

సీ. సింహాసనా సంసేవ్యమానోభయ
పార్శ్వహిమాలయ ప్రథమకుమారి
యాకొంద సత్సనాథాసీన సుస్థిత
ప్రథమోస చిత్కళా ప్రథమరేఖ
మర్త్యలోకము మధురాస సేవాస్వీకృ
త ప్రాభకళా రతిరూప మూర్తి
పిత ప్రదరసహాంకార మోదాఢ్య
చిరసుభాగస్థిరము శ్వాస శిరీష
స్వర్గ ఓంకార యుగళోత్త మధ్యభాగ
మధ్యతారస త్రితయంబులైన యట్లు తెలిపి
రాజిల్లు సుమంత్రానీతరథము మీద
జానకీదేవి సర్వభూషణము బోలిచె. / అయోధ్యా-ప్రస్థాన—281 /

ఇక పాతివ్రత్య విషయము అగస్త్యుడు అభివర్ణించిన విధమే ఆమెకు ప్రత్యేకమైన ముచ్చికోలు.

'రమణి రమణీయత్వమునకె యారాధనీయ
రమణి భారాత్వమునకు నారాధనీయ
రమణి సీత పతివ్రతోత్తమ జగచ్చి
రస్థమణి దానమిగుల నారాధనీయ' / అరణ్య—దశవర్ష-364 /

సీత అత్యంత ఆరాధనీయ అనే భావం మహర్షి అగస్త్యునకే కాదు, ఆంజనేయునకు, అంగదునకు కూడ అధికంగానే ఉన్నది. అసలు విశ్వనాథవారికి సీతాదేవి ఎడలగల పూజ్యభావము ఆరాధన ఆయాపాత్రల ముఖత పలికించినారన వచ్చును.

సీతను దర్శించి వచ్చిన హనుమతో అంగదుడు తక్కిన విషయాలన్నీ తరవాత చూసుకుందాం. సీతా మాహాత్మ్యం గురించి చెప్పు అని అడుగుతాడు. వెంటనే ఆంజనేయులు ఆమెను మనసులో భావించుకొని

"కన్నులు కల్గినం దడవి కన్గొన [illegible]
మన్నన [illegible]

విన్న ధరాకుమారికను పీనుఁగపండువుగా వినన్ వలెన్
మన్నన రాముభార్య పదమంజుల సన్నిధినే మనన్ వలెన్."

/ సుందర-సంధ్యా-52 /

పుట్టువు కృతార్థత పొందాలంటే హనుమ వాక్యాలు అక్షరాలా పాటింప వలసినదే మరి ఆనాడు హనుమ, ఈనాడు విశ్వనాథ, సీతా మాహాత్మ్యాన్ని దర్శించగలిగిన పుణ్యమూర్తులు

విశ్వనాథవారి దృష్టిలో సీత పరమపాతివ్రత్య భవ్యచరిత, అని ఖ్యాతముగ వచ్చు పాతివ్రత్యంబునకు పరమప్రామాణ్యంబు కల్పించునట్టి పుణ్యవనిత, రామునకు అనపాయిని, ధర్మగేహిని, పరదేవతా స్వరూపిణి సీతారాములు దాంపత్య ధర్మ ప్రతిపాదకులు. ఆయా పాత్రలమాటున తానే సీతను దర్శించిన అనుభూతి పొందా రాయన అశోకవనములో సీతకు తన్ను తాను ఎఱిగించుకోవడానికి హనుమంతుడు రామకథను చెట్టుమీద నుండి చెప్తాడు. అయితే ఆ చెప్పడంలో సీతను తాను చూడ డాన్ని ఒక మహాద్భాగ్యంగా, అదొక అందరాని దివ్యానుభూతిగా ప్రదర్శించడం విశ్వనాథవారి నొత్తయింది

అవాల్మీకమయిన ఈ అద్భుతకల్పన విశ్వనాథవారి ఆత్మీయతను అద్దం పడుతున్నది.

సీ. మాతృదేవీ సమాజ్ఞా తీర్థ సుస్నాత
వినతా తనూజాంస వేల్లదుర్వ
కనుగొన్న యట్టులుగా గనుగొంటి జానకీ
దేవి గవేషణా తీర్థఫలము
పరమయాజ్ఞికులు నిర్భరమహాచ్ఛందోఽవ
తారంబు గాయత్రి ద్రష్టృమూర్తి
గనుగొన్న యట్టుగా గనుగొంటి జానకీ
దేవి శ్రీరఘురామధీ పదంబు
కవిమహర్షి తపోఽగ్నిచే క్రాగి క్రాగి
సర్వతేజః ఫలంబు రసంబు తుదకు
చూచినట్లుగ జూచితి క్షోణి జాతఁ
జారితార్థ్యంబు జన్మకు సంఘటింప. / సుందర-ఉష-52 /

జన్మకు చారితార్థ్యంబు సంఘటింప సీతాదర్శనం చేయడానికి అవకాశం కల్పించిన విశ్వనాథ రామాయణ కల్పవృక్ష సదస్సు నిర్వాహకులకు కృతజ్ఞత అర్పిస్తూ సీతారాములకు శిరసువంచి నమస్కరిస్తూ ముగిస్తున్నాను.

# 8

## రామాయణము - గోదావరి

వాల్మీకిరామాయణము – గోదావరి
ఉత్తరరామచరిత్ర - గోదావరి
గోదావరీ శతకము
భోజరాజీయము - గోదావరి
ఆంధ్రరామాయణ కవులు – గోదావరి
సీతా తీర్థము – గోదావరి
పద్మపురాణము – గోదావరి
పింగళిసూరన కవితలో – గోదావరి
జనమంచి శేషాద్రిశర్మ కవితలో – గోదావరి
దాశరథి శతకములో గోదావరి

రామాయణమును సామాన్యనది విశేషముతో పోల్చుచు

'వాల్మీకిగిరి సంభూతా
రామసాగర గామినీ
పునాతి భువనంపుణ్యా
రామాయణ మహానదీ।

అను నాయి శ్లోక మొకటి కలదు. ఈ కావ్యమును ప్రత్యేకము గంగతో పోల్చుచు ఈ శ్లోకమునకు పాఠాంతర మొకటి యున్నది. దానిని కూడ వినుడు.

'వాల్మీకిగిరి సంభూతా
రామాంభోనిధి సంగతా
శ్రీమద్రామాయణీ గంగా
పునాతు భువన త్రయమ్:'

**పుణ్యనదితో పుడించునట్లు కవులచే కొనియాడబడు ఈ కావ్యమున నదుల ప్రస్తావన పలుతావుల యందు కలదు.**

(౧)

ఈ రామ గాథకు కార్యక్షేత్రమైన అయోధ్యయునకె సరయూనదీ తీరమున. ఈ నదీతీరమున . సీత దశరథేశ్వరుని కోడలిగా అత్తింటికాపురమునకు వచ్చినది.

గం . . పై రాముడు సీతా లక్ష్మణసహితుడై గంగానదిని దాటెను. గర్భవతి . . . యయిన సీతవనవాసము గంగాతీరమున గడపుచు ఇప్పట్టున గంగాతీరమున . . . యునికె యొంటరిగ- భర్తను వీడి

గోదావరీతీరమున నట్లుకాదు కొన్ని సంవత్సరములకాలము సీతారాములు కలిసిమెలిసి యీ నదీతీరముననుండినారు. గోదావరినుండి సీతాదేవి స్వయముగా పర్ణశాలలకు నీరు కొనితెచ్చినట్లు వాల్మీకి వర్ణన గలదు

నాటి జనపదములోని నేటి తెనుగు దేశభాగములోని పెద్దనదులలో గోదావరి గొప్పది బమ్మెరపోతన భాగవతములో దండకారణ్యమును "గౌతమీ వాఃకణ పర్యటన ప్రభూత సాద్గుణ్యము" అనుచున్నాడు. అష్టోత్తర శతనామములలో పద్మపురాణమున శ్రీరామునకు వాడబడిన పేళ్లలో 'దండకారణ్య పుణ్యకృత్' అను నది యొకటి.

'గోదావర్యాస్సమీపేచ' అని అగస్త్యుడు పంచవటిని నిర్దేశించుటతో అరణ్య కాండమున సీతారామలక్ష్మణులకు గోదావరితో ప్రథమ పరిచయము.

వారు ఆదిలో సరయూనదీ తీరవాసులు. ఆమీద గుహుని నావమీద గంగావ తరణము చేసినవారు. తరువాత యమునా నదిని తరించినారు. అటుపిమ్మట చిత్ర కూటాద్రి సమీపమున నుండిన మాల్యవతీనది, మందాకినీ నదీతీరమున బహు వారములుండి వానిజలములను స్నానపానములకు, విహారాది వినోదములకు విని యోగించుకున్నవారు. ఆ మందాకినీ నదినే సరయూనది యనుకొనుమని రాముడు సీతతో చెప్పినాడు. ఆమీద గోదావరి చేరులోపల వారు మఱికొన్ని నదుల పావన సలిలప్రయోజనమును పూర్తిగ పొందినవారు. వారిప్పుడు గోదావరి తీరవాసులయి నారు.

ఆ సుగ్గమను పంచవటికి వచ్చిన తరువాతి గోదావరి ప్రస్తావన మున్ముందు రాముడు తెచ్చును.

'ఇయం గోదావరీ రమ్యా
పుష్పితైస్తరుభిర్వృతా'

అనినాడు రాముడు లక్ష్మణునితో, పర్ణశాల నిర్మించుటకు పూర్వము.

...... .........

పర్ణశాల నిర్మాణము పూర్తియైన వెంటనే లక్ష్మణుడు గోదావరిలో స్నానము చేసి గృహప్రవేశ సందర్భమున జరుపవలసిన పుష్పబలినిమిత్తము పుష్పసంగ్రహణ మొనర్చెను. తరువాత సీతారామలక్ష్మణులు 'రమ్యాం గోదావరీం నదీం'- జలములతో కృతాభిషేకులయినారు

కాకుత్స్థుడు సానుజ, సహసీతగా ఆ నదిలో పితృదేవతలకు, దేవతలకు తర్పణము విడిచినాడు.

లక్ష్మణుని దుర్భాషలాడు సందర్భమున సీత–

'వినా రామేణ, లక్ష్మణ :

'గోదావరీం ప్రవేక్ష్యామి' అనును 'రాముడులేనిచో నేను గోదావరిలో పడుదును' అని.

రావణాసురుడు తన్నపహరించుకొని పోవునపుడు సీత గోదావరిని స్వయముగ ప్రార్థించును

'వందే గోదావరీంనదీం
సీతాం హరతిరావణః
క్షిప్రం రామాయశంసత్వం'

రావణుడు సీతను కొనిపోవుచున్నాడు ఈ విషయము నీవు రామునితో చెప్పు :"

రామలక్ష్మణులు మాయలేడితో మరలివచ్చి పర్ణశాలలో సీతలేకపోగా గోదావరికి నీటికై వెళ్లియుండునని భావించిరి. తొలుత లక్ష్మణుడు వెదకి చూచును. ఆమీద రాముడు స్వయముగా వెళ్లి చూచును. సీత కనుపింపకపోగా 'సీత ఏది?' అని రాముడు గోదావరిని ప్రశ్నించును. గోదావరి చెప్పలేదు. చెప్పవలసినదిగా వనదేవతలు కూడ గోదావరిని ప్రోత్సహించును. దురాత్ముడు క్రూరకర్ముడుఅయిన రావణునకు భయపడి గోదావరి 'పెంచిన్నప్రతిభాషిత.'

మారుమాటపలకని గోదావరిలో జటాయువుకు తర్పణము విడిచి రామలక్ష్మణులు వెడలిపోదురు.

'ఏషాగోదావరీరమ్యా
ప్రసన్నసలిలాశివా
అగస్త్యస్యాశ్రమో హ్యేష
దృశ్యతే పశ్యమైథిలి :

'గోదావరి రమ్యమై, ప్రసన్నసలిలమై యున్నది.' పుష్పకారూఢుడై రాముడు గోదావరిని సీతకు చూపుచు చెప్పిన మాటలివి. వాల్మీకి రామాయణమును పట్టి ఇదియే రాముడు గోదావరిని చూచుట కడసారి ఇది.

కాని భవభూతి ఉత్తర రామచరిత్ర కవాయిట్టమున కూడ తిరిగి గోదావరీ తీరమునకు వచ్చినాడు.

ఇది భవభూతి ఆంధ్రుడగుటచే ఆంధ్రాభిమానముతో చేసిన పనియని యను కొనుటకు అవకాశము లేకపోలేదు

రామాయణమును వాడుకభాషలోనికి వచనకావ్యముగ వెలిగించిన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి అరణ్యకాండ పీఠికలో వ్రాసిన వాక్యములు ఈ సందర్భమున స్మరింపతగియ ఉండును.

"మన గోదావరీ మధురజలాలు సీతారామలక్ష్మణ స్నానపుణ్యాలు. రాము డనేకనదులు చూశాడు, స్వయంగా వొకనది వొడ్డునే పుట్టిపెరిగి వ్యవహరించాడు కూడా; కాని మన గోదావరి వంటిది మాత్రం మరొకటి కనపడలేదతనికి."

రామాయణానువాదకులైన పెక్కురు ఆంధ్రకవులు ఇట్టి ఆంధ్రాభిమానము తోడనే వ్యవహరించినారనవలసియున్నది. గోదావరీతీరమున నన్నయభట్టు మూలములో లేకున్నను అర్జునుని తీర్థయాత్రలలో 'దక్షిణగంగనాతనరయి నొప్పు' గోదావరిని ప్రవేశపెట్టినాడు. ఇతని వరవడి అందుకొని చేమకూర వెంకట కవి తన విజయవిలాసములో నాయకుని 'గౌతమీతటినీతీర్థయస్నాతు'ను చేసినాడు.

భారతాంతర్గతరామాయణ రచన నన్నయ చేసియుండినచో గోదావరి ప్రస్తావన ఎంత మహనీయముగ చేసియుండునో? ఎఱ్ఱాప్రెగడ 'రాముడు దండ కారణ్యంబు సొచ్చియందు గోదావరీ తీరంబున ననుజ వధూసహితంబుగా గృత నివాసండై యున్నంత' అనిమాత్రము అనినాడు. ఈ ఘట్టమున శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి తన భారతమున గోదావరీతీరంబున రాముడు సహాయానుజంబుగ నివసించియుండి' అనినాడు. ఇక్కడ రామకథ ఉపాఖ్యానముగ మాత్రమే చెప్ప బడుటచే గోదావరి ప్రస్తావనలతో తృప్తికలదో అనునట్లు ప్రెగ్గడపల్లి పోతయ్య గోద్భవతీశతకమునే రచియించెను. దానిని అతడు ఎంతటి విశాలదృష్టితో పొగడెనో చూడుడు.

'స్థిరపుణ్యోదయ మేదినీందు వదనా
సీమంత వీథీలస
ద్గురు ముక్తాఫలసూత్రమో; సురుచిర
క్షోణీ పురంధ్రీయశో

ధరధమ్మిల్లలతాంత మాలికయొ! భూ
తస్వే కుచశ్రీమనో
హర సంవ్యానము నాగ నీదగు ప్రవాహం
బొప్పు గోదావరీ.

ఈ పద్యములో మేదినీందువదనా, జ్యోదీపురంధ్రీ, భూతస్వీ అను పదము లకు పూర్వము ఆంధ్రశబ్దము చేర్చిన గాని అతివ్యాప్తి దోషము తొలగకుండ నుండదు. ఆంధ్రాభిమానముతో కవి ఈ విషయమును విస్మరించినాడు.

స్వామి హాస మద్దిపనులు చేయింమను బాసి రచించిన భోజరాజీయములో ప్రసక్తి కల్పించుకొని అనంతామాత్యుడు

క. ఈ గౌతమి మునుపుట్టెను
భాగీరథి పిదపఁబుట్టె ఫలమొసఁగెడిచో
నీ గౌతమి యే యెక్కుడు
భాగీరథిరంబె సంగ్రహ ప్రాజ్ఞులుపుత్రా!

ప్రసక్తి కల్పించుకొని యిట్లు గోదావరి గొప్పచెప్పు ధోరణిగల ఆంధ్రకవుల కులము వాడు ప్రసక్తి లభించినచో యుండుచో ప్రస్తరింపకవిడుతురా?

రామాయణము నాంధ్రీకరించిన బుద్దారెడ్డి, భాస్కర, గోపీనాథము వెంకట కవివంటి కవులేకాక, సంస్కృత నాటకకర్త భవభూతి, ద్వ్యర్థికావ్యరచయిత పింగళి సూరన్న, ఆంధ్రనాటకకర్త జనమంచి శేషాద్రిశర్మ మున్నగువారు కూడ అవ కాశమును పురస్కరించుకొని రామాయణముతో గోదావరికిగల సంబంధమును విశేషముగ విస్తరించిరి.

ముందు గోపీనాథము వెంకటకవి గోదావరి ప్రస్తావన విషయము.

"గోదావరి తీరంబున ఫలమూలఫలోదకంబైన పంచవటి ప్రాజ్యమూల ఫలంబై"

చ. మునిపతి చెప్పినట్లు బహుపుష్పితభూమిరుహ ప్రకాండయై
యనుపమ చక్రవాకబకహంసమరాళ విరాజమానయై
ప్రణుత నవాంబుసంభవతరంగ కణద్రవ గంధవాహయై
గననగు చున్నదల్లదిగో గౌతమి కంటివె యమ్మహానదిన్.

ఇది యథావాల్మీకము.

గోదావరి విషయమై అవాల్మీకమగు కల్పనకు భవభూతి ఉత్తరరామచరిత్ర ఉత్కృష్టనిదర్శనము.

అనాదికాలమున భాగీరథీనది ప్రసన్నపుణ్యసలిల, పవిత్ర నిర్మలశిశిరసలిల తమసానది భగవతి-గోదావరియు భగవతి.

రాముని మాటలు— భగవతీ! గోదావరీ! నీకు నమస్కారము.

మఱియొకచోట భగవతీ! గోదావరీ పూజ్యురాలవగు నీవు సావధానముగ సీత వివిధవిప్రలంభసాక్షులయిన గోదావరీకాసిన ప్రదేశములను గుఱించి తల పోయును.

రాముడు— "ఎచటి మృగములు, చెట్లు నాకిష్టబంధు
లెందుఁ దడవువసించితి సీంతిఁగూడి
యివ్వియే యవి, పలుసెలయేళ్లగుహల
బరగు గోదావరీ ప్రాంత గిరితటములు"

అనుకొనును. అనుకొనుటయే కాదు— "తలఁతె? గోదావరీతీరములను నీవు నేను నడపిన చర్యల నీరజాక్షి!"

అని సీతను ప్రశ్నించును. "దండకారణ్యావాసప్రియసఖి" యైన సీత పేరిట గోదావరిలో ఒక రేవుకు రాముడు సీతాతీర్థము అను పేరు పెలయించినట్లు అతనివాక్యములు నిరూపించుచున్నవి. ఎండలో గౌతమీతీర్థవర్ణన తిరుగనుడు.

"కొమ్మలను జేరి పిట్టలుకూయఁ దీర
భూరుహంబులు గౌతమిఁ బూజసేయు
నెండ వేడిమి సడలి లేదండగండ
పింఛ కషణంబుననె రాలుచుండు పూలు
దక్షిణమహీధరములు గద్గదలదత్ప్రి
భూత గోదావరీజలంబులు పరప్ప
రోప ఘాతలుతత్తురంగోల్బణములు
మహిత పుణ్యనదీ సంగమములు ననియె."

[వెంకటరామకృష్ణకవుల అనువాదము]

ఇంకొకవిశేషము నదులు ఈ నాటకమున పాత్రలుగ ప్రవేశమునందుట. 'అగస్త్యపత్ని లోపాముద్రాదేవి గోదావరీ దేవికి మురళ యను నదీదేవత ముఖమున రాముడు సీతావిప్రలంభసాక్షులయిన పంచవటీ ప్రదేశములను చూచుటకు పోక మానడని ఆదర్శనముచే ఆయనకు ప్రమాదము కలుగుననియు, శ్రీరాముడు మూర్ఛిల్లినప్పుడెల్ల కమలకింజల్క పరిమళబంధురములగు శీకరముల చల్లని పిల్ల తెమ్మెరలచే తీర్చుచుండుమని హెచ్చరిక పంపినది.

[redacted] [శ్రీయుత వెంకటరామకృష్ణగారి అనువాదము]

[redacted]

కాని ఉత్తరరామచరిత్రలో సీత గోదావరినుండి లేచివచ్చినతీరు అపూర్వ కల్పన. కావుననే శ్రీమల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు "వాల్మీకి తిప్పని దక్షిణారణ్య మార్గముల నిందరి రాముడు తిరుగుట.. ... అతడు చూపని గోదావరీతీర గిరి కాననాది విశేషములెన్నో చూచుట.. ..., ప్రస్రవణాద్రిమీది తమయునికి వాపకరించేయుచు రాముడు సీతతో సన్నమాటలు.. ..." అనుచు వ్రాసినారు

గౌతమీ నదిలోని సరసోదకము దానిచెంత పులినములు ఉత్తరరామచరితలో ప్రస్తావితములైనవి. ఇట్లే కాళిదాసు రఘువంశములో ఏకాదశ ద్వాదశ సర్గలలో, సంస్కృతవాఙ్మయములలోని రామసంబంధ కావ్యములలో గోదావరి ప్రస్తావన గొప్పగ గలదు పద్మపురాణమున దీనికి అపవాదు వచ్చినది.

ఆ నదిని వాల్మీకి రామాయణములోని రాముడు అనంతముగా గౌరవించును. పద్మపురాణములోని రాముడు శపించును.

వాల్మీకిరామాయణములో రాముడు సీతాన్వేషణములో 'సీతకు గోదావరి యనిన చాల ఇష్టము' ఆమె ఆనదికి పోయినదేమో' అని లక్ష్మణునితో ననును. పద్మపురాణము లోని రాముడు కబంధవధానంతరము లక్ష్మణునితో గోదావరి దర్శనము చేయును. చేసి రాముడు 'ఓ గోదావరీ గంగా ! నా ప్రియురాలైన సీతను చూచితివా ? అని అడుగును. గోదావరి ఆ మాటవినియు విననిదానివలె ఊరకున్నది. అందుమీద రామునికి కోపము వచ్చినది. 'జనులు నీయందు సుస్నాతులు కాకుండ అపవిత్రవగు, మని గోదావరిని శపించును అప్పుడు గోదావరి భయపడినది. మునులను ముందుపెట్టుకొని రాముని దర్శనము చేసినది. గోదావరి తరపున మునులు రామునితో నిట్లు పలికిరి. 'ఓ ! రామా ! గోదావరి మున్నగు గంగలు శ్రీపాదకమలమున పుట్టినవి. అవి లోక పావనము చేయునవి. అట్టివానిలో నొకటైన ఈ పుణ్యనదికి శాపవిమోచనము చెప్పి లోకోపకారము చేయుము,

శరణాగతవత్సలుడైన రాముడు మునులు చెప్పినది విని
'శబరి యాడిన పావనజలము నీవగ్రి
[illegible]
[illegible]

అనినాడు. ఇట్లని చనే రాముడు తన చేతి శార్ఙకోటిచే శబరీస్నానోదకమును తెచ్చి గోదావరి గంగలో కలిపి గోదావరికి పవిత్రతను కూర్చినాడు.

వాల్మీకి రామాయణము, భవభూతి ఉత్తరరామ చరిత్ర, వ్యాసుని పద్మపురాణము రామకథతో గోదావరికి గల సంబంధబాంధవ్యముల నిట్లు ప్రకటీకరించినవి. ఆసంస్కృత గ్రంథముల ఆంధ్రానువాదముల వివరించితిని

ద్వ్యర్థికావ్యకర్త పింగళిసూరన రామాయణపరముగ 'మహాగోదావరీతీర సద్రక్షోపాయపథంబు' ను పేర్కొనినాడు.

ఆంధ్రశ్రీమద్రామాయణకర్త కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మ తాము రచించిన శ్రీరామ వనవాసమున గోదావరి ప్రస్తావన తెచ్చిన తీరెంతో విలక్షణముగ నున్నది.

లక్ష్మణుడు పొదలో నున్న శూర్పణఖ కుమారుని ఖండించుట తపస్సు చేయుచున్న కొడుకుకు అన్నము తెచ్చి ఆతడు ఖండితుడగుట చూచి

'గోదావరీ మహాహ్రదినీ పినంబు
లను వండి తెచ్చితి దనయవర్య !

అని విలపించును.

లక్ష్మణుడు కట్టిన పర్ణశాల పరీక్షించుచు అక్కడ ఒక అరుగున చూపి ఇది యెందులకని సీత రాముని అడుగును. రాముని జవాబు

చ. ఇరువుర మీయరంగుపయి నింపుగ కొక్కట నాడుచుండి, సా
గరపతిగాను బోవు కుతుకంబుననుచ్చి, తరంగహస్తమున్
వరుసగ గాలి గౌతమిని సల్లనఁజూచుటకంచుఁ దోఁచెడిన్.

రాఘవపాండవీయము ఆ. 3, ప. 36.

దాశరథీ శతకములో రామభక్తుడు గోపన్న గోదావరికెంతయో గౌరవమిచ్చినాడు.

ఉ. శ్రీరమసీతగాఁగ నిజసేవక బృందము వీరవైష్ణవా
చారజనంబుగాఁగ విరజానది గౌతమిగా వికుంఠము
న్నారయ భద్రశైలశిఖరాగ్రముగాఁగ వసించి చేతనో
ద్ధారకుఁడైన విష్ణుడవు దాశరథీ కరుణాపయోనిధీ !

రామసంబంధమున గోదావరికి సారస్వతపట్టభద్రులు ఇట్టిమహనీయత కూర్చినారు.

'గోదావరీయం సరితాం వరిష్ఠా'

# 9

# రామాయణము - ఆంధ్ర విశ్వదాభిరామము

ఆంధ్రుల ఇష్టదైవం శ్రీరాముడు

ఆంధ్రదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో గోదావరీతీరానగల భద్రాచలం ఒకటి. సర్కారు సొమ్మును స్వామివారి కైంకర్యం కోసం వెచ్చించి కటకటాలపడి కటకటపడిన కంచెర్లగోపన్న రామదాసుగా ప్రసిద్ధిపొందాడు. అంతా రామమయం జగమంతా రామమయంగా తాను దర్శించి ఆంధ్రులను దర్శింప చేసిన మహాభక్తు డాతడు. రామునితో "ఎవడబ్బ సొమ్మని కులికేవు" అని ప్రశ్నించిన పరమ భాగవతోత్తము డతడు.

రామునితో, రామాయణముతో ఆంధ్రులకున్న సంబంధం రక్తసంబంధం కంటే అత్యంత సన్నిహితమైనది. అది రక్తసంబంధంతో రాజితమైనది.

"శ్రీరామ" ముందుగనే ఏవిషయాన్ని వ్రాయడానికి ఆరంభించరు ఆంధ్రులు. చివరకు ఉత్తరం వ్రాయడానికి మొదలుపెట్టేటప్పుడు, క్రొత్తకలం బాగా వ్రాస్తున్నదో లేదో అని పరీక్షించేటప్పుడు కూడా "శ్రీరామ" అని వ్రాసుకోవడం ఆంధ్రులకు అలవాటు.

ఉదయం నిద్రమేల్కొనగానే అరచేతిలో "శ్రీరామ" వ్రాసుకొని కళ్ళకద్దుకుని మరీ లేచే ఆచారం ఆంధ్రులది.

తెలుగుతల్లులు తమబిడ్డలకు స్నానమాడించి "శ్రీరామరక్ష సీతమ్మరక్ష" పెట్టనిదే స్నాన కార్యక్రమం పూర్తయినట్లు భావించరు.

పూజాసమయంలో పద్మం పెట్టుకునే చోట "శ్రీరామ" అనిగాని, "శ్రీరామజయము" అనిగాని వ్రాసి పద్మం పెట్టుకుంటారు ఆంధ్రస్త్రీలు.

ఆంధ్రుల వివాహాహ్వాన పత్రికల్లో సాధారణంగా కనిపించే శ్లోకం శ్రీరామ వైవాహికా ఘట్టంలోని తలంబ్రాల ముచ్చట. "జానక్యాః కమలామలాంజలిపుటేః"

అనేది. ఆనంద మానందమాయెనే మనసీతమ్మ పెళ్ళికూతురాయెనే రామయ్య పెళ్ళి కొడుకాయెనే" అనే సన్నాయి పాటతోగాని తెలుగునాట మంగళసూత్రధారణ పూర్తికాదు.

"శ్రీరామ" అని కావ్యారంభమున, రచనారంభమున వ్రాయడమే కాదు, రామకోటిని వ్రాయడం, రామనామాన్ని స్మరించడం వీరిపద్ధతి

రామనామ జపమూ, రామభజనా- "రాంభజన"- ప్రత్యేకంగా ఆంధ్రుల కిష్టమయిన పూజా విధానం పలుకులురాని పసిపాపల చేతకూడా "రాంభజన" చేయించడం తెలుగునాట సంప్రదాయం. రామకీర్తనలు తన్మయతలో రలపూపుచు పాడేటి గాయకులస్థితి ఆంధ్రులలో ఎక్కువ

వ్యక్తుల నామాల్లో రామసంబంధపు పేర్లకు ఆంధ్రదేశంలో అతివ్యాప్తి.

రాముడు సర్వదేవతామయుడని బ్రహ్మాండపురాణం చెప్తున్నది. అందు వల్లనే "రాముడు" ఏదేవునితోనయినా పొత్తుగలిగి ఉంటాడు.

రామకృష్ణ, రామహరి, హరిరామయ్య, రామబ్రహ్మం, శివరాం, రామవేంద్రరావు, రామసత్యనారాయణ, రామశంకర్, రామనారాయణ, రామాంజనేయులు, రామేశ్వరరావు, రామశేషయ్య, రామసూరి, రామచంద్రుడు, రామ జోగయ్య, రఘురాముడు, భాస్కరరామయ్య, మొదలయిన పేర్లలో హరి, కృష్ణుడు, బ్రహ్మ, శివుడు, ఇంద్రుడు, చంద్రుడు, సూర్యుడు, శేషుడు, నారాయణుడు- ఆంజనేయులు- మొదలైనవి రామనామంతో కలిసిపోయినవి.

రాముని పేరే వివిధ తీర్లల్లో వినివిస్తుంది కోదండరాముడు, పట్టాభి రాముడు, తారకరాముడు, అయోధ్యరాముడు, సీతారాముడు, జానకిరాముడు; దశరథరాముడు-కౌసల్యరాముడు, మొదలయినవి

రాముని పేరేగాక దశరథుని పేరు, లక్ష్మణ భరతులపేర్లు-శత్రుఘ్నుగా, శత్రుఘ్నుని పేరు ఆంధ్రదేశంలో పెట్టుకుంటారు. కౌసల్య, సుమిత్ర అనే పేర్లు [illegible] పేర్లు వేదిక [illegible] కలిగి వ్యాప్తిలో

హనుమంతుడు, హనుమంతరావు. ఆంజనేయులు, జానకిరామాంజనేయులు, అంజయ్య, హనుమంతప్ప హనుమన్న అనేవి సర్వసాధారణమయిన పేర్లు తెలుగునాట,

సీతారాముల నామములను పేర్లుగా గ్రహించడంలో ఆంధ్రులు లింగ భేదాన్ని కూడా అతిక్రమించినారు. ఆ నామములను ధరించుటయందును ఎక్కువ పెక్కువసార్లవారు వాడు "రాముడు" పురుషుడయినను స్త్రీలకు కూడా రాముడు అనే పేరు పెడతారు. ఒక రామమ్మ, రామపమ్మ, రామి, రామక్క, రాములమ్మ, రామలు, రామరాజ్యం, శ్రీరాములు, రామరత్నం— అనే పేర్లు విరివిగా వినిపిస్తున్నవి. అందులో రామరత్నం, శ్రీరాములు, రాములు అనేవి ఉభయులకు చెందురాయి.

మరి సీత, జానకితో కలసి-సీతారామమ్మ, జానకిరామమ్మ, రామలక్ష్మి, రామసీత, సీతాలు అనేవి. అలాగే "సీత" అనే పేరు పురుషులు కూడా పెట్టు కుంటారు. సీతప్ప, సీతయ్య, జానకయ్య, జానకప్ప, ఆంజనేయుని పేను స్త్రీలు ధరిస్తారు అంజమ్మ, అంజనీ, హనుమాయమ్మ మొదలయినవి.

రామావతారం, రామకోటి, రామకోటయ్య, మొదలైనవి మరికొన్ని రామ సంబంధి పేర్లు

ఆంధ్రుల పేర్లలో రామాయణ పాత్రలనామాలు ఇంతగా వినిపించడమే కాదు, ఆంధ్రుల ఇంటిపేర్లు కూడా రామాయణ సంబంధించినవి రెండుపదుల వరకూ వ్యాప్తిలోకి రావడం ఆంధ్రులకు రామాయణం పైగల భక్తి, ఆదరణకూ తార్కాణమని భావించవలసి ఉంది.

ఆంధ్రులలో గృహనామాలు :

శ్రీరాం, రామా, రామముని, రామచంద్రుని, శ్రీరామకవచము, శ్రీరాముల, రామబ్రహ్మగల, రాంభట్ల, రామమూర్తుల, రామాజోస్యుల, రామావఝ్ఝల, రామవరపు, రామేశ్వరపు రఘుపతి, దాశరథి, రామదాసు, సీతా, జానకి అనేవేకాక ప్రత్యేకంగా "రామాయణము" అనే యింటిపేరుగల వారున్నారు.

పేటినన్నిటిని మించినది- విభక్తి ప్రత్యయంతో రామశబ్దం గృహనామంగా వినిపించడం విశేషవిషయం అది "రామేణ" అనేది.

ఆంధ్రుల పేర్లు, ఇంటిపేర్లే కాక వారినిత్య వ్యవహారంలో- కొన్ని వృక్షాలు, పువ్వులూ, పండ్లూ, కాయలూ, పక్షులూ, పురుగులూ, ధాన్యాలూ, రంగులూ కూడా రామాయణ ప్రభావాన్ని కలిగి వ్యవహరించబడుతున్నాయి.

తులసిమొక్కలలో ఒకరకపు తులసికి "రామతులసి" అని పేరు. టమాటాకు తెలుగుపేరు రామమ లగకాయ. తీగగాపాకే ఒక అడవి తీగకు సీతమ్మ నారచీరలని పేరు. రామాఫలము, సీతాఫలము-అందరు ఎరిగినట్టివె, లక్ష్మణఫలము కూడా ఆంధ్రదేశంలో ఉంది.

పువ్వుల్లో సీతమ్మవారి జడకుచ్చులూ. రామబాణాలూ (గుత్తులుగా పూసే ఎఱ్ఱగుత్తులకు మన్మథబాణాలనీ, తెల్లగుత్తులకు రామబాణాలనీ పేరు.) హనుమంతుని తోక. ఇది ఎఱ్ఱగా వ్రేలాడుతూ పొడుగ్గా తోకలా ఉంటుంది.

సీతాభోగాలు, రామభోగాలు అనే ధాన్య విశేషాలు ఆంధ్రదేశంలో ఉన్నాయి. రాగుల్ని రాఘవధాన్యం అంటారు.

ఒకరీతిరెల్లుకి "రామశర"మని పేరు సముద్రపుటొడ్డున మొలిచే ఒకరకపు రెల్లుకి రావణాసురుని మీసాలనిపేరు.

రామచిలకలూ, సీతాకోకచిలుకలూ ఆంధ్రదేశమంతటా ఉంటాయి.

పుస్తకాలుకొట్టివేసే తెల్లని చిన్నపురుగుకు రామబాణం పురుగని పేరు. ఈ పురుగు పుస్తకం మొదటి పేజీనుండి చివరిపేజీ వరకు రామబాణంవలె దూసుకు పోయి ఒకే సైజు కన్నం చేస్తుంది. ఆ నేర్పును గుర్తించే ఆ పురుగుకి ఆపేరు పెట్టి ఉంటారు.

ఆజానుబాహువు సంతతి గ్రద్దలు తెలుగువారికి రామబంధువులు-రాంబందులు. [illegible] కాంతిగల లవణములలాగే ఒకరకపు లవణానికి రామ [illegible]

[illegible] ఒకరకపు [illegible] [illegible]ని పేరు.

ఆంధ్రదేశంలోని వివిధ వీణా విశేషాల్లో రావణహస్తమొకటి, రామవీణ ఒకటి.

రామగుండములు, సీతాగుండములు, రామపాదములు — ఆంధ్రదేశమున అడుగడుగునను ఎదురుపడు పుణ్యస్థల విశేషములు.

సీతానగరములు, రామనగరములు-రాంపురాలు, శ్రీరాంపురాలు, సీతారాంపురాలు, రామభద్రపురాలు, రామచంద్రపురాలు ఆంధ్రదేశంలో కోకొల్లలు.

విసుగొచ్చిన సమయం వచ్చినప్పుడు—అసంకల్పితంగా "రామరామ"—అనుకోవడం ఆంధ్రుల అలవాటు

రామాయణం చేతపట్టుకుని, శిరసుపై ధరించి న్యాయస్థానంలో నిజం చెప్పడం—సాక్ష్యం పలకడం నిన్నమొన్నటి వరకూ ఆచరణలో ఉన్న విషయం

రామాయణాన్ని ప్రతి వ్రాసి ఇస్తే పిల్లనిచ్చి పెళ్ళిచేసే పద్ధతిగలవారు ఆంధ్రగృహస్థులు

దేవతా విగ్రహాన్ని పూజించినట్లే రామాయణాన్ని పూజామందిరంలో పెట్టి పూజించేజాతి ఆంధ్రజాతి.

రామాయణ పారాయణం పరంపరగా వచ్చిన సంపద.

పండితలోకమే కాదు, పామరులూ, స్త్రీలూ, బాలురూ, వృద్ధులూ, సర్వులూ రామాయణంలోని ఘట్టాలను తమ నిత్యజీవితంలో ఆయా సందర్భాలలో అవసరాన్నిబట్టి అలవోకగా స్మరించి ఆ విషయాన్ని ప్రయోగించే తత్త్వాన్ని ఉగ్గుపాలతో నేర్పినజాతి ఈ జాతి. చదువను వ్రాయను నేర్వనివారు కూడా రామాయణ పరమైన నానుడులు తమ సంభాషణల్లో మంచినీళ్ళప్రాయంగా ధారాళంగా వాడటం నేటికీ వింటూఉంటాం.

"ఇంటిగుట్టు లంకకుచేటు"
"సీతపుట్టుక లంక చేటుకే"
"లంకలో పుట్టినవారందరూ రాక్షసులే"
"లంకకాల్చినవాడు హనుమంతుడు"
"చూచిరమ్మంటే కాల్చివచ్చేరకం"

"హనుమంతుని ఎదుట కుప్పిగంతులు"

"రాముని వంటి రాజు ఉంటిన

హనుమంతునివంటి బంటు ఉండును"

"ఇష్టారాజ్యం భరతుని పట్టం" వంటి నానుడులేకాక – రామాయణం లోని దుష్టపాత్రలచుట్టు పెక్కు నానుడులు పుట్టాయి

గావుకేకలు రావణాకేకలు, రావణుని వల్లకాడు, రావణాకాష్ఠం, కలియుగ రావణాసురుడు, ఓసినీకై కా—తాటకరా ఇది, చుప్పనాతిరా ఇది, కుంభకర్ణుని నిద్ర, అంగదరాయబారం, కాలనేమిజపం, కబంధ దర్శనం, కిష్కింధాపుర అగ్రహారీకులు ఇల్లు కిష్కింధ చేశారు-మొదలైన జాతీయాలు ప్రయోగించేటప్పుడు వారికి ఆ జాతీయాల వెనక ఉన్న గాథలు విని ఉన్నవే అయి ఉంటాయి. ఎవరయినా తమ శక్తికిమించిన కష్టాలు పడుతుంటే వనవాసం చేస్తున్నాడనడం సామాన్యం అలో లక్ష్మణా, రామరావణయుద్ధం, ఉడతాభక్తి, సుగ్రీవాజ్ఞ, భరద్వాజవిందు, సీతమ్మ శోకం, భరతునిపట్టం – రామదండు – రామకీర్తనపాడించడం, రామరాజ్యం – మొదలయిన పలుకుబడులు అప్రయత్నంగా ఆంధ్రులంతా వాడేవే.

ఇవిగాక రామాయణానికి సంబంధించిన సామెతలు కొన్ని–

రాఘవాస్వస్తిః రావణాస్వస్తిః

రామాయణమంతావిని రాముడికి సీత ఏంకావాలి అన్నట్లుంది

రామాయణంలో పిడకలవేట. (పిటకలు)

రామాయణమంటే సామాన్యంకాదు గాడిదమోతంతుంది

రాముడినాడు లేదు, భరతుడినాడు లేదు, శత్రుఘ్నునినాడు చెవులవాదు లన్నట్లు.

రాముడులేని రాజ్యంలాగ.

రాముని పాదాలు తగిలితే రాళ్లురమణులౌతవి.

రామునివంటి దేవుడు,రావణునివంటి రాక్షసులు.

శ్రీరామరక్ష సర్వజగద్రక్ష.

శ్రీరాముడు మనవాడైతే చీమపురుగులేం చేస్తవి.

శ్రీరామలంకలో బోడి కోతి
చదివేది రామాయణం పడగొట్టేది దేవాలయం.
మొదలులేదు శ్రీరామా అంటే మొలరాదులేని గోచీ అన్నాట్ట.
కన్నులు కంపాలుండ నోరు రామ : రామా, రామా !
రాముడున్నాడు రాజ్యముంది
రామ రామ అని రాజ్యం ఏలుదువులే
రామాయణం రంకు భారతం బొంకు

ఆంధ్రుల పేర్లూ, ఇంటిపేర్లూ, ఊళ్ళపేర్లూ, పశుపక్ష్యాదుల పేర్లూ రంగుల పేర్లు, రామాయణ ప్రభావితాలు రామాయణ సంబంధాలైన అనేక సంఘటనలూ, వ్యక్తులూ ఆంధ్రులకు నిత్య సన్నిధేయాలు.

సీతారాములను దేవుళ్ళుగానే కాక తల్లిదండ్రులుగా భావించి "సీతమ్మ మాయమ్మ, శ్రీరాముడు మాకు తండ్రి" అన్న త్యాగరాజూ–

"ఓరామ నీనామమెంత రుచిరా
పాలూ మీగడలకన్నా
పంచదార చిలకలకన్న – నీనామమెంత రుచిరా"

అన్న రామదాసూ

"అయోధ్యరామయ్య అన్నయ్య మాకు, పాలుగన్నులసీత వదినమ్మ మాకు" అనుకునే జానపదులుగలదేశం ఆంధ్రదేశం.

శ్రీరామనవమి – చైత్రశుద్ధనవమి.

అది రాముని జన్మదినం. ఆనాడు ఉత్తరభారత దేశమంతటా రామలీలా మహోత్సవాలు జరుపుతారు. బాలరాముణ్ణి తొట్టెలో పెట్టి జోలలు పాడి తరిస్తారు. ఒక్క ఆంధ్రదేశంలో మాత్రం ఆనాడు ఊరూరా, వాడవాడలా, వీధివీధినీ సీతారామ కల్యాణం కడువేడుకతో జరిపిస్తారు. ఇది భద్రాచల రామదాసు పెట్టిన ఒరవడి కావచ్చు. రాముణ్ణి పుట్టగానే పెళ్ళికొడుకుని చేస్తున్నాం మనం.

ఆంధ్రదేశంలో రామనవమికి వేసిన పందిళ్ళలో పానకాలు, వడపప్పులు, పనసకర్రలు విరివిగా పంచిపెడతారు రామనవమికి తొమ్మిది రోజులూ ఉత్సవాలు చేస్తారు.

రామనవమికే కాదు రామకోటి వ్రాసిన పుస్తకాలను గుడిలో అర్పించే సందర్భంలో కూడా ఉత్సవాలు జరిపిస్తారు. ఆ ఉత్సవాలకు రామకోటి ఉత్సవాలని పేరు రామకోటి వ్రాయడానికి ప్రత్యేకంగా పుస్తకాలు గడులతో అచ్చువేసి అమ్ముతారు ఏకాగ్రతతో "శ్రీరామ శ్రీరామ" అంటూ రోజుకి కొన్ని వందలో పదులో శ్రీరామ వ్రాస్తారు భక్తులు. అలా వ్రాసి కోటి పూర్తి అయిన పుస్తకాలను రామమందిరాల్లో కట్టడాలు కట్టి వాటిలో వీటిని భద్రపరుస్తారు.

రామనవమి, రామకోటి ఆంధ్రులకు ప్రియమైనవి.

రామమందిరం లేని ఊరు ఆంధ్రదేశంలో ఉండదంటే అతిశయోక్తి కాదు. ఎంత చిన్న పల్లెలో అయినా రామాలయం వెలుస్తుంది. రామాలయం ఆ ఊరి పెద్దలు నలుగురూ చేరే రచ్చకొట్టంగా కూడా ఉంటుంది.

సీతారాములకు నమస్కరించడం ధార్మిక బుద్ధినీ, దాంపత్యరతినీ కలుగజేస్తుందని ఆంధ్రుల నమ్మకం

కనుకనే ఆయవారం చేసుకునే బ్రాహ్మణుడు ఇంటిముందుకు వచ్చి ధర్మం చెయ్యండనో, బియ్యం వెయ్యండనో అడగడు తెలుగునేలమీద. "సీతారామాభ్యాం నమః" అనిమాత్రం అంటాడు. ఆమాట విన్న గృహస్థులతనికి ఆదర గౌరవాలతో బియ్యం వేస్తారు. రామాయణమన్నా, సీతారాములన్నా ఆంధ్రులకుగల అభిమానానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు.

"సీతారామాభ్యామ్ నమః"